పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 126 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శుక్రవారం 07-8-2026 పేజీలు 12 వెల 5/-

# ఔటర్ నిర్వహణ బాలేదు

## కాంట్రాక్టర్ కంపెనీపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం

**అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి**

**భూసేకరణ, రుణాలు, నిర్వహణ దానికిందే..**

**ప్రభుత్వం సేకరించిన భూములకే టీడీఆర్**

**టీడీఆర్ బాండ్లపై ప్రత్యేక కమిటీ వేయాలి**

**ఫ్యూచర్‌సిటీ రోడ్డు డిసెంబరు 9కి పూర్తవ్వాలి**

**రోడ్ల నిర్మాణంపై సమీక్షలో సీఎం ఆదేశాలు**



**హైదరాబాద్, ఆగస్టు 6 మీడియా టుడే**

రాష్ట్ర ప్రగతికి కీలకమైన ఔటర్ రింగ్ రోడ్డు నిర్వహణ ఏ మాత్రం బాగోలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆ రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా ఉన్నారని సీఎం మండిపడ్డారు. ఓఆర్ఆర్ నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. గురువారం ముఖ్యమంత్రి ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య రోడ్ల అభివృద్ధి గురించి హెచ్ఎండీఏ, హెచ్ఎంఆర్‌డీసీఎల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎంఏయూడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జయేశ్ రంజన్, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఔటర్ రింగ్‌రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు, ఈ రెండింటికీ అనుసంధానంగా కొత్తగా నిర్మించే రేడియల్ రోడ్లు... వీటన్నింటినీ ఒకే వ్యవస్థ కిందకు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆదేశించారు. భూసేకరణ, రుణాలు, రోడ్ల నిర్వహణను కూడా ఈ వ్యవస్థ పరిధిలోకి తీసుకురావాలని చెప్పారు. అప్పుడే సమన్వయం తేలికవుతుందని అభిప్రాయపడ్డారు. మరోవైపు టీడీఆర్ బాండ్ల పైన ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వం తన అవసరం మేరకు సేకరించిన భూములకు మాత్రమే టీడీఆర్ బాండ్లు ఇవ్వాలని స్పష్టం చేశారు. అంతేతప్ప ప్రభుత్వానికి అవసరం లేకున్నా ఎవరైనా ముందుకొచ్చి భూములిస్తాం అంటే టీడీఆర్‌లు ఇవ్వొద్దని తేల్చిచెప్పారు. ప్రభుత్వ అవసరార్థం తీసుకునే వాటికే టీడీఆర్‌లు వరిస్తాయని స్పష్టత ఇచ్చారు. టీడీఆర్ ప్రక్రియను మొత్తం ఆన్లైన్ చెయ్యాలని, ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా వ్యవస్థను రూపొందించాలని చెప్పారు.

# జెన్-జీ దేశ వ్యతిరేకులు కాదు

## ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్..



**ముంబై: మీడియా టుడే**

జెన్-జీ యువత దేశ వ్యతిరేకులు కాదని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలు, వారు వ్యక్తం చేస్తున్న ఆందోళనలు సమర్థనీయమైనవేనని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు అనేవి సంభాషణకు, సమస్యల పరిష్కారానికి దోహదపడే మార్గాలని ఆయన స్పష్టం చేశారు. ముంబైలో నిర్వహించిన ఐఐఎమ్‌యూఎన్ సమావేశంలో మోహన్ భాగవత్ పాల్గొన్నారు. అనంతరం జెన్-జీ, జెన్-ఆల్ఫా విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ చీఫ్ మాట్లాడుతూ.. తమ కాలంలో పెద్దల మాటకు ప్రాధాన్యం ఇచ్చేవారమని, అయితే నేటి జెన్-జీ ప్రతి అంశానికి తార్కిక వివరణలు కోరుకుంటోందని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రశ్నించడం, తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం, నిరసనలు తెలియజేయడం ప్రజాస్వామ్య హక్కులేనని మోహన్ భాగవత్ చెప్పుకొచ్చారు. అయితే నిరసనలు చేపట్టేందుకు ప్రజాస్వామ్యంలో కొన్ని పద్ధతులు, నియమాలు ఉంటాయని యువత గుర్తించాలని సూచించారు. యువత ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకుంటూ వారితో నిరంతర సంభాషణ కొనసాగించడం అవసరమని మోహన్ భాగవత్ చెప్పారు. ఈ సమావేశానికి దేశవ్యాప్తంగా వందకు పైగా నగరాల నుంచి దాదాపు 2 వేల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు.

# పంద్రాగస్టున స్మార్ట్ రేషన్ కార్డులు!

**1.05 కోట్ల కుటుంబాలకు పంపిణీ**

**సంగారెడ్డిలో ప్రారంభించనున్న సీఎం రేవంత్**

**అదేరోజు 119 నియోజకవర్గాల్లో అందజేత**

**డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ తరహాలో రూపకల్పన**

**పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేయాలని**

**అధికారులను ఆదేశించిన మంత్రి ఉత్తమ్**



**హైదరాబాద్, ఆగస్టు 6 మీడియా టుడే**

రాష్ట్రవ్యాప్తంగా ఆహార భద్రత కార్డు లబ్ధిదారులకు సర్కారు 'స్మార్ట్ రేషన్ కార్డులు' ఇవ్వనుంది. ఈ మేరకు 1.05 కోట్ల కుటుంబాలకు ఆగస్టు 15న కార్డులు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక రేషన్ లబ్ధిదారులకు ప్రత్యేకంగా కార్డులంటూ ఏమీ ఇవ్వలేదు. గత లబ్ధిదారులు, కొత్తగా ఎంపికైన లబ్ధిదారులు ఆహార భద్రత కార్డులను ఆన్‌లైన్ ద్వారా జిరాక్స్ తీసుకొని, లామినేట్ చేసి దాన్నే కార్డుగా వినియోగిస్తున్నారు. తాజాగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. పాత, కొత్త రేషన్ కార్డుదారులందరికీ కూడా స్మార్ట్ కార్డులు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే పలు నమూనాలను పరిశీలించి.. కార్డుల డిజైన్ పూర్తి చేసింది. డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల ఆర్సీ, డెబిట్, క్రెడిట్ కార్డుల తరహాలోనే స్మార్ట్ రేషన్ కార్డులను తయారు చేయించింది. ఈ కార్యక్రమాన్ని ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారంభిస్తారు. సంప్రదాయం ప్రకారం.. స్వాతంత్ర్య దినోత్సవం రోజున సాయంత్రం లోక్ భవన్‌లో 'ఎట్ హోం' నిర్వహిస్తారు. సాయంత్రం 5:30కు జరిగే ఈ కార్యక్రమంలో సీఎం పాల్గొంటారు. దీంతో సంగారెడ్డిలో సీఎం చేతుల మీదుగా స్మార్ట్ కార్డుల పంపిణీని సంగారెడ్డిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల దాకా నిర్వహించేలా షెడ్యూల్‌ను ఖరారు చేశారు. అదేరోజు రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో ఒకేసారి స్మార్ట్ కార్డుల పంపిణీ ప్రారంభించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు, జిల్లా పరిపాలన, పౌరసరఫరాలశాఖ అధికారులు సమన్వయంతో కార్యక్రమం చేపట్టాలని, కార్డుల పంపిణీకి పక్కా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశాలు జారీచేశారు.

# పరామర్శల పేరుతో జగన్ విధ్వంసం: సీఎం

- గంజాయి బ్యాచ్‌నూ జెన్‌జీగా చెప్పుకోవడం ఆ పార్టీకే చెల్లు
- అసూయతోనే డీఎస్సీపై యాగీ
- ఏడాది తర్వాత ధర్నాలు చేయడమేంటి?
- కోర్టుల్లో 300 పైచిలుకు కేసులు వేసింది
- వాటిని కొట్టేసి చీవాట్లు పెట్టినా తీరు మారదు
- నాడు 'దిశ' పేరుతో ప్రజలను మభ్యపెట్టారు
- ఉత్తుత్తి పోలీసు స్టేషన్లతో హంగామా
- క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో చర్చ



**అమరావతి, ఆగస్టు 6 మీడియా టుడే**

గంజాయి బ్యాచ్‌ను వెంటేసుకుని తిరుగుతూ.. వారిని జెన్‌జీ అని చెప్పుకోవడం గొడ్డలి పార్టీకే చెల్లిందని సీఎం చంద్రబాబు అన్నారు. జగన్ పరామర్శల పేరుతో విధ్వంసం సృష్టిస్తున్నారని, దేవరపల్లి పర్యటనలో అడవి పందులు పొలాల్ని నాశనం చేసినట్లు గొడ్డలి పార్టీ నేతలు చిరువ్యాపారుల దుకాణాలను, పొగాకు రైతుల కష్టాన్ని ధ్వంసం చేశారని విమర్శించారు. రాజకీయ పార్టీ ముసుగులో.. క్రిమినల్స్ తయారీ అడ్డాగా గొడ్డలి పార్టీ మారిందన్నారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం క్యాబినెట్ సమావేశంలో ఎజెండా అంశాలపై చర్చ అనంతరం సీఎం సహచర మంత్రులతో తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఈ సందర్భంగా జగన్ పరామర్శ యాత్రలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పరామర్శ ముసుగు తగిలించుకుని గొడ్డలి పార్టీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందన్నారు. 'దేవరపల్లిలో ఓ మహిళ చిరువ్యాపారం చేసుకుంటూ పొట్టపోసుకుంటుంటే ఆమె దుకాణాన్ని కూడా ధ్వంసం చేశారు. ప్రశాంతంగా ఉండే జిల్లాల్లోనూ శాంతిభద్రతల సమస్య సృష్టిస్తున్నారు. గొడ్డలి పార్టీ మీటింగ్ అంటే మందు తాగించడానికి లైసెన్స్ ఇచ్చినట్లు ఆ పార్టీ నేతలు వ్యవహరిస్తున్నారు.డీఎస్సీపై గొడ్డలి పార్టీ చేస్తున్న యాగీని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. డీఎస్సీపై ఏడాది తర్వాత ధర్నాలు చేయడం ఏమిటన్నారు. పారదర్శకంగా నిర్వహించామనే అసూయతో గొడ్డలి పార్టీ కుట్రలు పన్నుతోందని.. న్యాయస్థానాల్లో 300 పైచిలుకు కేసులు వేసింది. వాటిని కోర్టులు కొట్టేసి చీవాట్లు పెట్టినా ఆ పార్టీ నేతల తీరు మారడం లేదు. వారికి డీఎస్సీ రిజర్వేషన్లపై కనీస అవగాహన లేదు, అందుకే ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారు' అని ధ్వజమెత్తారు. అగ్రిగోల్డ్ బాధితులకు సత్వర న్యాయం చేయాలి. బాధితులకు ఆదుకోవడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అడ్డుకునేందుకు కొందరు న్యాయస్థానాలను ఆశ్రయించాలని చూస్తున్నారు. దీనిపై కఠినంగా ఉంటూ ఎక్కడికక్కడ అగ్రి ఆస్తులను సరైన రీతిలో వేలంపెట్టి బాధితులకు త్వరగా న్యాయం జరిగేలా చూడాలి.

# చేనేత ఉత్పత్తులను కొనండి

**ప్రధాని మోదీ పిలుపు**



**న్యూఢిల్లీ, ఆగస్టు 6: మీడియా టుడే**

జాతీయ చేనేత దినోత్సవం(ఆగస్టు 7) సందర్భంగా చేనేత ఉత్పత్తులను కొనాలని ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన తన ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో సందేశం పోస్టు చేశారు. చేనేత వస్త్రాలు ధరించి భారతీయ చేనేత సంప్రదాయాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు చేనేత కార్మికులకు, చిరు వ్యాపారులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చేలా చిన్న వీడియోలను రూపొందించి సోషల్ మీడియాలో పోస్టు చేయాలని కోరారు. 1905 ఆగస్టు 7న బ్రిటీషర్లకు వ్యతిరేకంగా భారతీయులు స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభించారని ఆయన తన వీడియో సందేశంలో తెలిపారు.

# ఏకపక్షంగా తీర్పుఎలా ఇచ్చారు?

- ఎవరికో నోటీసులు అందితే..
- దాన్ని ఎలా పరిగణనలోకి తీసుకుంటారు?
- గద్వాల ఎమ్మెల్యే ఎన్నిక విషయంలో హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు అసహనం
- మళ్లీ విచారణకు ఆదేశిస్తాం తదుపరి విచారణ 25న





**న్యూఢిల్లీ, ఆగస్టు 6: మీడియా టుడే**

నోటీసులు సరైన వ్యక్తికి అందనప్పుడు ఏకపక్షంగా (ఎక్స్‌పార్టే) తీర్పు ఎలా ఇస్తారని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఎన్నికను రద్దు చేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు ఇవ్వడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. మళ్లీ విచారణ చేపట్టాలని హైకోర్టును ఆదేశిస్తామని వ్యాఖ్యానించింది. 2018లో గద్వాల ఎమ్మెల్యేగా బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బీఆర్ఎస్ తరఫున విజయం సాధించారు. కృష్ణమోహన్ రెడ్డి సమర్పించిన అఫిడవిట్ తప్పుల తడకగా ఉందని, ఆయన ఎన్నికను రద్దు చేసి, తనను ఎమ్మెల్యేగా ప్రకటించాలని కోరుతూ డీకే అరుణ హైకోర్టులో ఎన్నికల పిటిషన్ దాఖలు చేశారు. సుదీర్ఘ వాదనల తర్వాత.. కృష్ణమోహన్ రెడ్డి ఎన్నిక చెల్లదంటూ 2023 ఆగస్టులో హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఎన్నికల్లో ఆయన తర్వాతి స్థానంలో నిలిచిన డీకే అరుణను 2018 డిసెంబరు 12 నుంచీ ఎమ్మెల్యేగా పరిగణించాలని ఆదేశించింది. తప్పుడు ఎన్నికల అఫిడవిట్ సమర్పించిన కృష్ణమోహన్ రెడ్డికి రూ.2,50,000 జరిమానా విధించింది. హైకోర్టు తీర్పును 2023 ఆగస్టు 31న కృష్ణమోహన్‌రెడ్డి సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆ పిటిషన్ గురువారం జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్ ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. కృష్ణమోహన్ రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాదులు ఆదిత్యసోంధి, మోహిత్ రావు వాదిస్తూ.. హైకోర్టు జారీ చేసిన నోటీసులు తమ క్లయింట్‌కు కాకుండా బి.అనంతరెడ్డి అనే వ్యక్తికి అందాయని, అయినప్పటికీ హైకోర్టు ఏకపక్షంగా తీర్పు ఇచ్చిందని తెలిపారు. ఆస్తులను దాచిపెట్టారన్న ఆరోపణలు అర్థరహితమన్నారు. 'ఎన్నికల అఫిడవిట్ దాఖలు చేయడానికి ముందే సంబంధిత భూమిని రిజిస్టర్డ్ సేల్ డీడ్ ద్వారా విక్రయించాం. బ్యాంక్ ఖాతాల్లో కేవలం రూ. 16,000నుంచి రూ.18,000మాత్రమే ఉన్నాయి. ఇతర ప్రతివాదులకు పత్రికల ద్వారా నోటీసులు ఇచ్చిన హైకోర్టు.. కృష్ణమోహన్‌రెడ్డి విషయంలో మాత్రం వివక్ష చూపించింది' అని ఆరోపించారు. డీకే అరుణ తరఫు న్యాయవాది బినా మాధవన్ కలుగజేసుకుంటూ అఫిడవిట్‌లో పేర్కొన్న చిరునామాకే రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా నోటీసులు వెళ్లాయని తెలిపారు. జనరల్ క్లాజెస్ యాక్ట్ ప్రకారం సరైన చిరునామాకు నోటీసులు పంపినప్పుడు, దాన్ని నోటీసులు అందినట్లుగానే పరిగణించాలని నివేదించారు. అయితే, డీకే అరుణ తరఫు న్యాయవాది వాదనతో ధర్మాసనం ఏకీభవించలేదు. 'నోటీసుల అక్నాలెడ్జ్‌మెంట్‌పై ఉన్నది కృష్ణమోహన్‌రెడ్డి సంతకం కానప్పుడు.. అతడికే నోటీసులు అందాయని ఎలా నిర్ధారిస్తారు?అని ప్రశ్నించింది. అక్నాలెడ్జ్‌మెంట్‌పై సంతకం తేడాను గమనించినప్పుడు హైకోర్టు మళ్లీ నో టీసులు ఇచ్చి ఉండాల్సిందని, లేదంటే పత్రికా ముఖంగా ప్రకటన ఇవ్వాల్సిందని అభిప్రాయపడింది. ఈ పరిస్థితుల్లో ఎక్స్‌పార్టే తీర్పును కొట్టివేసి, మళ్లీ విచారణ చేపట్టాలని హైకోర్టును ఆదేశిస్తామని వ్యాఖ్యానించింది.

**ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి**

# సీఎంగా ఉన్నారు

## రేవంత్‌పై హరీశ్ ఫైర్



**సిద్దిపేట, ఆగస్టు 6: మీడియా టుడే**

సిద్దిపేట ప్రాంతంతో ప్రొఫెసర్ జయశంకర్‌కు ఎంతో అనుబంధం ఉండేదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన అనంతరం హరీశ్ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ పోరాటం, జయశంకర్ సారు ఆరాటం వల్లే అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఏ రోజూ కూడా జై తెలంగాణ అనలేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి ఈరోజు తెలంగాణ సీఎంగా ఉన్నారని విమర్శించారు. గోదావరిలో 380 ుీజల నీళ్లు కేసీఆర్ నాయకత్వంలో హక్కుగా సాధించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3 సంవత్సరాల్లో ఒక్క ప్రాజెక్ట్‌కు కూడా అనుమతి తీసుకోలేదని మాజీ మంత్రి విమర్శించారు. GRMBచరిత్రలోనే అనుమతి ఇచ్చిన ప్రాజెక్టులను రద్దు చేయాలని, రివ్యూ చేయాలని మొదటిసారి వచ్చిందని అన్నారు. గతంలో 18 వరకు +=వీదీ సమావేశాలు జరిగాయని.. అజెండాలో తెలంగాణ ప్రాజెక్టులను పునఃసమీక్షించాలని, ప్రాజెక్టులను రద్దు చేయాలని ఎప్పుడూ రాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి GRMB అజెండా మార్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే GRMB మీటింగ్‌ను బహిష్కరించాలని మాజీ మంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోలేకపోతోందని ప్రశ్నించారు. సమ్మక్క-సారక్క ప్రాజెక్ట్‌కు 47 ుీజల హైడ్రాలజీ క్లియరెన్స్ వచ్చాక ప్రభుత్వం ఎందుకు వదులుకుంటుందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో

# ఆగస్టు 10న జరిగే "జైల్ భరో"ను జయప్రదం చేయండి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తుమ్మల గూడెం యాదయ్య



**ఆలేరు ఆర్సీ, మీడియా టుడే, ఆగస్టు06/**
నాటి స్వాతంత్ర్య పోరాటానికి ఊపిరిలూదిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడుకునేందుకు 2026 ఆగస్టు 10వ తేదీన జరిగే జైల్ భరో'ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆత్మకూరు(ఎం) మండల కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య పిలుపునిచ్చారు.గురువారం రోజున ఆత్మకూరు(ఎం) మండల పరిధిలోని కూరెల్ల గ్రామంలో "జైల్ భరో" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందని ఎందరో పోరాట యోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతూ నయా ఉదారవాద సంస్కరణలు అమలు చేస్తుందన్నారు.నాటి స్వాతంత్ర్య కాలంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ఉల్లంఘించి నూతన లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందని దీని ద్వారా కార్మిక హక్కులను హరించి వేస్తుందన్నారు. 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచేందుకు యాజమాన్యాలు కార్మికులను దోపిడీ చేసేందుకు పూర్తి స్వేచ్ఛ నిస్తుందని, మరోవైపు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ నూతన విబిజి రామ్ జీ పథకంగా పేరును మార్చి రాష్ట్ర ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున భారం వేస్తూ తన బాధ్యతను తప్పుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్టలు చేస్తుందన్నారు.అమెరికా, బ్రిటన్ న్యూజిలాండ్ తో కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్య వ్యాపారాలు చేసుకొని భారత వ్యవసాయ రంగంలో 32 దేశాల నుండి దిగుమతులను ప్రోత్సహిస్తుందని వీటికి జీరో సుంకంతో దిగుమతులు రావడంతో దేశీయ వ్యవసాయ ఉత్పత్తుల ధరలు తగ్గిపోయి రైతులు దివాలా తీసే అవకాశాలు న్నాయన్నారు. భారతదేశంలో ఏటా పద్దెనిమిది లక్షల కోట్ల వ్యవసాయ ఉత్పత్తులు మార్కెటుకు వస్తుండగా కనీసం మద్దతు ధరలు అమలు జరుపుకోవడం వల్ల రైతులు ఏటా నాలుగు లక్షల కోట్లు నష్టపోతున్నట్లు ప్రముఖ ఆర్థికవేత్త అశోక్ గులాటి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు.వ్యవసాయ ఉత్పత్తుల వ్యయంపై 50% కలిపి మద్దతు ధరలు నిర్ణయిస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తి ధరలను తగ్గించి నిర్ణయించడం వల్ల రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదని వెంటనే పార్లమెంట్లో కనీస మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రకంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఆగస్టు 10వ తేదీన జిల్లా కలెక్టరేట్ల ముందు జైల్ భరో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో వివిధ రంగాల కార్మికులు, రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వృత్తిదారుల సంఘం మండల కన్వీనర్ వేముల బిక్షం,కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు పొన్నం అందాలు, గడ్డం రవి,రాజకుమార్, అనిల్, లతీఫ్, కమల్, శ్రావణ్, నోబుల్, గోపాల్ సాట్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ కి ప్యాక్స్ నివాళులు



**ఆలేరు ఆర్సీ, మీడియా టుడే, ఆగస్టు 06/**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం గురువారం రోజు తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ యాస లక్ష్మా రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ యాస కిరణ్ రెడ్డి, పాలకమండలి సభ్యులు పోతగాని మల్లేశం, సుగురి హరిబాబు, శ్రీరాముల భావన బుషిపంతుల భూపాల్, గంధమల్ల నర్సయ్య,సిబ్బంది బిక్షపతి, నరేష్, పావని, తదితరులు పాల్గొన్నారు.


## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ఆర్ఐ ప్రదీప్ బిరుకూరి



**ఆలేరు ఆర్సీ, మీడియా టుడే,ఆగస్టు 06:**
నైజీరియాలో ప్రముఖ ఆహార ఉత్పత్తుల సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఎన్ఆర్ఐ ప్రదీప్ బిరుకూరి తన కుటుంబ సభ్యులతో కలిసి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని న్యూఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేశాభివృద్ధిలో ప్రవాస భారతీయుల పాత్ర, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, యువతకు అందుబాటులో ఉన్న అవకాశాలు, సామాజిక సేవ, ప్రజా సంక్షేమం వంటి పలు అంశాలపై మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, విదేశాల్లో నివసిస్తున్న భారతీయులు తమ మాతృభూమితో అనుబంధాన్ని కొనసాగిస్తూ దేశ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని సూచించారు. సమాజ సేవను లక్ష్యంగా పెట్టుకొని యువతకు ఆదర్శంగా నిలవాలని, ప్రజలతో నిరంతరం మమేకమై సేవాభావంతో ముందుకు సాగాలని ప్రదీప్ బిరుకూరికి విలువైన మార్గదర్శకత్వాన్ని అందించారు.మంత్రి ఆప్యాయ ఆతిథ్యం, ఆత్మీయ పలకరింపు, అందించిన మార్గదర్శకత్వం పట్ల ప్రదీప్ బిరుకూరి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం

**ఆలేరు ఆర్సీ,మీడియా టుడే, ఆగస్టు06:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పోలీస్ స్టేషన్ నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్హెచ్ఓ)గా జి. ఉదయ్ కిరణ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఎస్హెచ్ఓగా పనిచేసిన డి. యాలాద్రి బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఉదయ్ కిరణ్ నియమితులయ్యారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం పోలీసు అధికారులు, సిబ్బంది నూతన ఎస్హెచ్ఓకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.నేరాల నియంత్రణతో పాటు ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా పనిచేస్తామని పేర్కొన్నారు. పోలీసు వ్యవస్థకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, గ్రామస్తులు నూతన ఎస్హెచ్ఓను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు.

## 3.50 కోట్ల విలువైన 696 కిలోల గంజాయి దహనం



**భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్టు 6:(మీడియా టుడే):**
ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నాలుగు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న సుమారు రూ.3.50 కోట్ల విలువైన 696.1 కిలోల గంజాయిని గురువారం ప్రభుత్వ అనుమతితో దహనం చేశారు.జిల్లాలోని 32 ఎన్డీపీఎస్ కేసులకు సంబంధించిన గంజాయిని న్యాయపరమైన, ప్రభుత్వ అనుమతుల అనంతరం తల్లాడ మండలం గోపాలపేటలోని ప్రభుత్వం గుర్తింపు పొందిన ఏడబ్ల్యూఎస్ కన్సల్టింగ్ గంజాయి నిర్వీర్య కేంద్రంలో పూర్తిగా దహనం చేశారు.దహనం చేసిన గంజాయిలో కొత్తగూడెం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో స్వాధీనం చేసుకున్న 316.07 కిలోలు, భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 329.51 కిలోలు, పాల్వంచ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 43.62 కిలోలు, మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 6.90 కిలోల గంజాయి ఉన్నాయి.ఖమ్మం డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సీఐలు, ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది సమక్షంలో ఈ నిర్వీర్య కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళులర్పించిన పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు



**నిర్మల్ పట్టణం: మీడియా టుడే ఆగస్టు-6-2026**
పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కె. జయశంకర్ జయంతి సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చౌరస్తా వద్ద గల ఆయన విగ్రహానికి గురువారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విగ్రహానికి నమస్కరించి ఆయన తెలంగాణ కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గంలో సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కోటగిరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ముప్పిడి రాజేష్, కోశాధికారి సుద్దాల సత్యనారాయణ, గాంధారి ప్రభాకర్, కొమ్మోజి నారాయణ, వల్లంపట్ల సత్యనారాయణ, గట్టు గంగాధర్ తో పాటు సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## నిర్మాణంలో ఉన్న దేవాలయాన్ని సందర్శించిన ఈరవత్రి రాజశేఖర్



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 6 :**
ఆర్మూర్ పట్టణంలోని రాం నగర్ పంత విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు నిర్మాణంలో ఉన్న శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయం నిర్మాణంలో ఉంది. ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ సందర్శించారు. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయం నిర్మించడానికి సంఘం సభ్యులు చూపిస్తున్న చొరవ, అంకితభావం అభినందనీయమన్నారు. నిత్యం శ్రమిస్తూ వృత్తిని కాపాడుకుంటూ కష్టాన్ని నమ్ముకునే విశ్వబ్రాహ్మణుల జీవితాలు బాగుండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టు చేనేత చైర్మన్ గంగా మోహన్ చక్రు, ప్రముఖులు విజయ్ అగర్వాల్, ఈ ఆర్ ఫౌండేషన్ సభ్యులు అర్షల్ సురేష్, రామ్ చందర్, సూకల శేఖర్, కేవీ రమణ, నారా గౌడ్, శ్రీరామ్ సత్యనారాయణ, ఈరవత్రి సురేందర్, బ్యాంకు నవీన్, విఠోభా శేఖర్, కర్తన్ నవీన్, స్థానికులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సన్నాలు సాగు చేసే వరి రైతులు

### బోనస్ పొందాలంటే తప్పనిసరిగా ఆన్‌లైన్ చేసుకోవాలి

**ప్రభుత్వం ఎంపిక చేసిన 7 సన్న వరి రకాల సాగుదారులకు వ్యవసాయ శాఖ సూచన**



**ఆలేరు ఆర్సీ,మీడియా టుడే, ఆగస్టు06/**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజు ఏఈఓ రైతులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్న వరి సాగును ప్రోత్సహించేందుకు ఎంపిక చేసిన 7 సన్న వరి రకాల ధాన్యానికి కొనుగోలు సమయంలో క్వింటాలుకు రూ.500 బోనస్ అందజేయనున్న నేపథ్యంలో, సంబంధిత రైతులు తప్పనిసరిగా విత్తనాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. అశోక్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంపిక చేసిన బీపీటీ-5204, ఆర్ఎన్ఆర్-15048 (తెలంగాణ సోనా), హెచ్ఎంటీ-సోనా, సిద్ధి, కేఎన్ఎమ్-1638, కేఎన్ఎమ్-7715, జైశ్రీరాం సన్న వరి రకాల సాగు చేస్తున్న రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన డీలర్ వద్దకు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌తో వెళ్లి వెంటనే ఆన్‌లైన్ నమోదు చేయించుకోవాలని కోరారు.ఒక వేళ డీలర్ వద్ద నుంచి విత్తనాలు కొనుగోలు చేయకుండ సొంత విత్తనంతో సాగు చేస్తున్న రైతులు స్వీయ ధ్రువీకరణ పత్రాన్ని సంబంధిత రైతు వేదికలో సమర్పించి నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం రైతులు తమ సమీప రైతు వేదికను సంప్రదించాలని ఆయన కోరారు.

## మండల స్థాయిలో 'ప్రజావాణి' కార్యక్రమం




**ఆలేరు ఆర్సీ, మీడియా టుడే, ఆగస్టు06/**
ప్రజల సమస్యల పరిష్కార వ్యవస్థను మరింత పారదర్శకంగా, వేగవంతంగా ప్రజలకు చేరువ చేసేందుకు 'ప్రజావాణి' కార్యక్రమాన్ని మండల స్థాయికి విస్తరిస్తూ ఉత్తర్వులు (జి.ఓ.ఎంఎస్ నెం:4, తేదీ: 04.08.2026) జారీ చేసింది. ప్రతి వారం సోమవారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపిడిఓ) కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుంది.నోడల్ అధికారిగా: ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీఓ) నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు.మండల స్థాయి ప్రజావాణిలో పాల్గొనాల్సిన అధికారులు హాజరు: తహసీల్దార్, ఎంపీఓ, మండల వ్యవసాయ అధికారి, ఎంఈఓ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి, పోలీస్ మరియు ఇతర మండల స్థాయి శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించి, వెంటనే చర్యలు చేపడతారు.డిజిటల్ నమోదు (ప్రజావాణి పోర్టల్): మండల స్థాయిలో వచ్చే ప్రతి ఫిర్యాదును ఏకీకృత 'ప్రజావాణి పోర్టల్‌'లో నమోదు చేసి, ఫిర్యాదుదారునికి గ్రీవెన్స్ ఐడీతో కూడిన రసీదును అందిస్తారు. మంచి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు."10" పని దినాలలో సమస్య పరిష్కారం కాకపోతే అధికారుల పైన బిఎన్ఎస్166 సెక్షన్ ప్రకారం దరఖాస్తుదారులచే కేసులు నమోదు చేయబడతాయి. ప్రతి పోలీస్ స్టేషన్లో ప్రత్యేక అధికారిని నియమిస్తాం , అని ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటన ఇవ్వగలిగితే "ప్రజా పాలనకు" సార్ధకత లభిస్తుంది.

## తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి

**కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పిం**

**మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**

**ఆలేరు ఆర్సీ,మీడియా టుడే, ఆగస్టు06/**



ప్రొఫెసర్ తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లోని వారి విగ్రహానికి పూల మాల వేసి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసి నివాళు లర్పించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్షనేత మధుసూదనా చారి,మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,మహమూద్ అలీ,ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, సురభి వాణీదేవి, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గండ్ర వెంకటరమణ, బానోత్ శంకర్ నాయక్, కోరుకంటి చందర్, మెతుకు ఆనంద్, బిగాల గణేష్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ జడ్పీ చైర్పన్ తుల ఉమా, బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మా రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియ వోటర్స్ ప్రక్షాళన కార్యక్రమ ముగింపు సమావేశం

**ఆలేరు ఆర్సీ, మీడియా టుడే, ఆగస్టు 06/**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని అంగన్వాడి కేంద్రంలో గురువారం రోజు బూత్ నెంబర్ 180 ఌ 181 సర్ ప్రక్రియ వోటర్స్ ప్రక్షాళన కార్యక్రమ ముగింపు సమావేశంలో స్థానిక బిఎల్ఓలు,వివిధ పార్టీలకు సంబంధించిన బిఎల్ఏలు హాజరు కావడం జరిగింది.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్,ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుడు తాళ్లపల్లి మహేష్ పాల్గొన్నారు.వీరు బిఎల్ఓ ఈ వార్డులో జరిగిన ఓటర్ సవరణ ప్రక్రియను పరిశీలించారు.

# ఆర్మూర్ మున్సిపల్‌లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 6 :**



ఆర్మూర్ పురపాలక సంఘం కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం పురపాలక సంఘం చైర్పర్సన్ గోనే లహరి రఘు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, పురపాలక కమిషనర్ రాజు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పురపాలక అధికారులు, సిబ్బంది. పాల్గొని జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధనకు చేసిన సేవలను స్మరించుకున్నారు.ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రజాసేవలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

## -ఘనంగా నివాళులర్పించిన ఈరవత్రి రాజశేఖర్



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 6 :**
ఆర్మూర్ పట్టణంలోని రాం నగర్ కాలనీలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఈ ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ సిద్ధాంతాలను అనుసరిద్దాం అన్నారు. అధిక శాతం ఉన్న బీసీలందరూ ఆయన స్పూర్తితో జాగృతం కావాలన్నారు. కార్మికులు, శ్రామికులు, రైతులు, విద్యార్థులు, యువత, ప్రజలందరూ చైతన్యవంతులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టు చేనేత చైర్మన్ గంగా మోహన్ చక్రు, ఈ ఆర్ ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్, రామ్ చందర్, నూకల శేఖర్, కె.వి రమణ, నారా గౌడ్, ఈరవత్రి సురేందర్, విఠోబా శేఖర్, బ్యాంకు నవీన్, సత్యన్న, కర్తన్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఇన్‌ఛార్జి కలెక్టర్ గా భవేష్ మిశ్రా బాధ్యతలు

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 6 :**



నిజామాబాద్ జిల్లా ఇన్?ఛార్జి కలెక్టర్?గా భవేష్ మిశ్రా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఉదయం 10.45 గంటల సమయంలో కలెక్టరేట్?కు చేరుకున్న ఆయనకు అధికారులు స్వాగతం పలికారు. శాఖల పనితీరుపై సమీక్ష కలెక్టరేట్?కు చేరుకున్న భవేష్? మిశ్రా నేరుగా తన ఛాంబర్?కు వెళ్లి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన అధికారులతో సమావేశమై వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. వివరాలు తెలుసుకున్నారు. మొదటిసారిగా జిల్లాకు వచ్చిన భవేష్? మిశ్రాకు అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్?వో గీత తదితరులు సాదరంగా స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందజేశారు. జిల్లా కలెక్టర్? ఇలా త్రిపాఠి మూడు నెలల పాటు ప్రసూతి సెలవులో ఉన్నారు. ఇటీవలే ఆమె ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ఇన్?ఛార్జి కలెక్టర్? భవేశ్? మిశ్రా ఇలా త్రిపాఠికి భర్త కావడం విశేషం. ఆయన ప్రస్తుతం నిర్మల్? జిల్లాకు కలెక్టర్?గా విధులు నిర్వహిస్తున్నారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సేవలు చిరస్మరణీయం: కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్టు 6:(మీడియా టుడే):**



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం అంకితభావంతో కృషి చేశారని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ఆయన చూపిన దారి, ఆయన ఆలోచనలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతి, ప్రజా సంక్షేమం కోసం ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, ప్రజాసేవలో ఉన్న అధికారులు, ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘనంగా నివాళులర్పించారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**త్రిపురారం ఆగస్టు 6మీడియా టుడే (నల్లగొండ జిల్లా బ్యూరో )**




మలిదశ ఉద్యమకారుడు, “తెలంగాణ సిద్ధాంతకర్త”, ప్రముఖ ఆర్థికవేత్త ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా త్రిపురారం మండల కేంద్రంలోని లిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రాసూ) లో త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేసి, ఆచార్య జయశంకర్ సార్ ఆశయాలను స్మరించుకున్నారు. ఆయన తెలంగాణ సాధన కోసం చేసిన కృషిని కొనియాడుతూ, విద్యార్థులు ఆయన ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, త్రిపురారం గ్రామ 1వ, 2వ, 10వ వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో

# ఆచార్య జయశంకర్ జయంతి ఉత్సవాలు




**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు 6;**
మన తెలంగాణ కోసం అహర్నిశలు స్వప్నించి తన అంతిమ శ్వాస వరకు తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆహరహం కృషి చేసినటువంటి మహాత్ముడు విద్యావేత్త తెలంగాణ దర్శనికుడు అయినటువంటి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి ఉత్సవాలు తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో పోచంపల్లి రమణారావు సారథ్యంలో నల్గొండ పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక వేదిక పక్షాన రమణారావు మాట్లాడుతూ జయశంకర్ సార్ చేసిన త్యాగం మరువలేనిదని వారి చరిత్ర తెలంగాణలో ఉన్న ప్రతి యువత కచ్చితంగా తెలుసుకోవాలని వారి మార్గంలో నడవడం మనందరికి కర్తవ్యం అని ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ ఉద్యమం నుండి మొదలు ముల్కీ ఉద్యమాలు మొదలు పెడితే మలి దశ తెలంగాణ పోరాటం వరకు కూడా నిస్వార్ధంగా మన స్వరాష్ట్ర ఆకాంక్ష కోసం పనిచేసినటువంటి త్యాగజీవి ప్రొఫెసర్ జయశంకర్ ని కొనయాడారు,వారి ఆశయ సాధన అయినటువంటి తెలంగాణ నీళ్లు నిధులు నియామకాలు మన రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు అయినా కూడా ఇంకా మనకి పూర్తిగా దక్కకపోవడం బాధాకరం మరి ముఖ్యంగా ఈ మధ్యలో మళ్లీ సీమాంధ్ర ఎల్ పెత్తందారులు వారి రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం ప్రభుత్వ పదవులు తీసుకుని తెలంగాణ ఆస్తిత్వాన్ని నాశనం చేసే పరిస్థితిలో ఏర్పడుతున్నాయి దీనిపట్ల తెలంగాణ సమాజం మొత్తం నిరంతరం మేల్కొని ఉండాలి అని తెలంగాణకి సంబంధం చినటువంటి భూమి పుత్రులకే తెలంగాణ రాష్ట్ర ఫలాలు దక్కాలి అని పోచంపల్లి రమణ రావు నొక్కి వక్కాణించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుడు దేవులపల్లి రంగారావు,దేవులపల్లి అశోక్ కుమార్,కాకరపట్ల రామారావు, పసునూరి సురేష్ కుమార్,గుండమ్మ రాజు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# శిశువు జననం తర్వాత తప్పనిసరిగా కంటి పరీక్షలు నిర్వహించాలి

## కలెక్టర్ అంకిత్ - శిశువుల కంటి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి.. ఆరోగ్య సిబ్బందికి శిక్షణ

**భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్టు 6:(మీడియా టుడే):**
నవజాత శిశువుల్లో పుట్టుకతో వచ్చే కంటి లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో చికిత్స అందించేందుకు జననం అనంతరం ప్రతి శిశువుకు తప్పనిసరిగా కంటి పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ చీ-దీూజుూూ కింద నిర్వహించిన యూనివర్సల్ న్యూ బోర్న్ బేబీస్ ఐ స్క్రీనింగ్ -- ఆర్క్ లైట్ ఎగ్జామినేషన్ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పుట్టుకతో వచ్చే కంటి సమస్యలను ముందుగానే గుర్తిస్తే భవిష్యత్తులో అంధత్వాన్ని నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు. శిక్షణ పొందిన ప్రతి ఆరోగ్య కార్యకర్త క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా సేవలందించి ప్రతి నవజాత శిశువుకు నాణ్యమైన కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ నవజాత శిశువుల ఆరోగ్య పరిరక్షణలో ఆరోగ్య సిబ్బంది కీలక పాత్ర పోషించాలని అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య సంస్థల్లో జన్మించే ప్రతి నవజాత శిశువుకు ఆర్క్ లైట్ పరికరం ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి, అనుమానిత కేసులను వెంటనే ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేయాలని ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలకు సూచించారు. శిక్షణలో ఆర్క్ లైట్ వినియోగం, రెడ్ రిఫ్లెక్స్ పరీక్ష, పుట్టుకతో వచ్చే కంటి లోపాల గుర్తింపు, రిఫరల్ విధానంపై ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ నిపుణులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, డాక్టర్ రాందాస్, డాక్టర్ దినేష్, ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




# అమీన్‌పూర్--బంధంకొమ్ము రోడ్డుకు మోక్షం ఎప్పుడూ?


## మంజూరైన పనులు మొదలు కాక ప్రజల ఆగ్రహం.. గుంతల రహదారిపై నిత్యం ప్రమాదాల భయం



**అమీన్‌పూర్, ఆగస్టు 6 (మీడియా టుడే):**
వేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్‌పూర్ ప్రాంతంలో కనీస మౌలిక వసతుల కొరత స్థానికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఐటీ, సాఫ్ట్‌వేర్ రంగాల్లో పనిచేసే వేలాది మంది ఉద్యోగులు నివసిస్తున్నప్పటికీ, ప్రధాన రహదారుల పరిస్థితి మాత్రం రోజురోజుకూ దయనీయంగా మారుతోంది.అమీన్‌పూర్--బంధంకొమ్ము ప్రధాన రహదారి ప్రస్తుతం భారీ గుంతలతో నిండిపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి మరింత దెబ్బతిని, ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. అత్యవసర సేవల వాహనాల రాకపోకలకూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ రహదారి అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ, ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి కారణమైంది. అధికారులు, కాంట్రాక్టర్ల మధ్య సమన్వయ లోపమా? లేక పరిపాలనా నిర్లక్ష్యమా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. రహదారిపై తగిన వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. చీకటిలో గుంతలు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, మహిళలు, విద్యార్థులు భయాందోళనల మధ్య ప్రయాణించాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు.ఈ రహదారిపై ప్రతిరోజూ అమీన్‌పూర్, బంధంకొమ్ము, బీరంగూడ, కిష్టారెడ్డిపేట ,పటేల్ గూడా, సుల్తాన్పూర్ ప్రాంతాలకు చెందిన వేలాది మంది ఉద్యోగులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. అయినప్పటికీ రహదారి అభివృద్ధి పనులు ప్రారంభం కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు విమర్శిస్తున్నారు .వర్షాకాలం పూర్తయ్యేలోపు మంజూరైన రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని, తాత్కాలికంగా గుంతలను పూడ్చి, తగిన వీధి దీపాలు ఏర్పాటు చేసి సురక్షితమైన రాకపోకలు కల్పించాలని ప్రజలు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. అలాగే పనుల ప్రారంభానికి స్పష్టమైన గడువు ప్రకటించి, నాణ్యతతో కూడిన రహదారిని అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి కార్యక్రమం

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 07:రామన్నపేట,ప్రతినిధి**
రామన్నపేట మండలం లో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి కార్యక్రమం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇన్చార్జ్ ప్రిన్సిపల్ ఆచార్య ఆర్. రత్నమంజుల మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్రం సాకారం కావడానికి ఎంతో కృషి చేశారని,తెలంగాణ సిద్ధాంతకర్తగా ఆయన చేసిన కృషి గణనీయమైనదని అన్నారు.అకడమిక్ కోఆర్డినేటర్,చరిత్ర విభాగాధిపతి డాక్టర్ డి. కిషన్ మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గా,వైస్ ఛాన్సలర్ గా ఒకవైపు తన కర్తవ్యాన్ని నిర్వహిస్తూనే మరొకవైపు తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని తన రచనల ద్వారా ఉపన్యాసాల ద్వారా ప్రజలకు అవగాహన కలిగించారని అన్నారు. విశాలాంధ్ర ఏర్పాటులోనే కుట్ర దాగి ఉందని, ఆ కుట్రను సవివరంగా తెలియజేయడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే ఇక్కడి నీళ్లు, నిధులు,ఉద్యోగాలు ఇక్కడి ప్రజలకు అందుతాయని చెప్పారని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి జీవితాంతం కృషి చేసి తెలంగాణ రాకముందే ఈ లోకాన్ని వదిలి వెళ్లిపోవడం చాలా బాధాకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.లక్ష్మీ నీలిమ, ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి. వెంకటేశ్వరరావుతో పాటు అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# అధికారులు స్పందించి సాగునీటి కాలువలలో గుర్రపు డెక్క ఆకులను తొలగించాలని బిజెపి మండల శాఖ డిమాండ్



**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 06**
భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో వలిగొండ చెరువు నుండి కాలువల ద్వారా వెల్వర్తి తదితర గ్రామాలకు వెళ్లే సాగునీటి కాలువలు సందర్శించడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ సాగునీటి కాలువల్లో గుర్రపు డెక్కహాకు పేర్కొపోయి నీటి ప్రవాహాన్ని అడ్డుకోవడం ద్వారా రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అధికారులు స్పందించి కాలువల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్కాకులను తీసివేయించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతులతో కలిసి కాలువల వద్దనే భారతీయ జనతా పార్టీ ధర్నా కార్యక్రమాన్ని చేపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మైసోళ్ళ రామ నర్సు, జిల్లా నాయకులు మైసోళ్ళ మత్స్యగిరి, బచ్చు శ్రీనివాస్, ఆనంద్, మండల పదాధికారులు నాగరాజు, దయాకర్, వెంకటేశం నాయకులు పెద్ద కిట్టు, నరేష్, మురళి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి వేడుక



**హాలియా టౌన్ నల్గొండ జిల్లా మీడియా టుడే రిపోర్టర్ 06-08-26**
తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి కార్యక్రమాన్ని హాలియా మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరం నందు గురువారం ఉదయం 10:30 నిమిషాలకు ఆయన చిత్రపటానికి పూల మాలల వేసి జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.అనంతరం వారు తెలంగాణ సాధనకు చేసిన విశిష్ట సేవలను,తెలంగాణ ఉద్యమానికి అందించిన మారదర్శకత్వాన్ని స్మరించుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజారమేష్ యాదవ్,4 వ వార్డు కౌన్సిలర్ సలహాదారు కడమంచి శ్రీను,5 వ వార్డు కౌన్సిలర్ సలహాదారు చిట్టిపోలు కరుణాసాగర్,8 వ వార్డ్ కౌన్సిలర్ సలహాదారు ఎండి మజార్ మోహినిద్దీన్,9 వ వార్డు కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు,11 వ వార్డు కౌన్సిలర్ దీపావత్ ప్రసాద్,12 వ వార్డు కౌన్సిలర్ సలహాదారు ఎడవల్లి రంజిత్, కోఆప్షన్ సభ్యులు చెన్ను రాజేశ్వరి, వర్కాల శేఖర్ రెడ్డి,ఎండి రషీద్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అభయహస్తం పథకంను వెంటనే అమలుచేయాలి

## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరెళ్ళ రమేష్ మాదిగ



**ఆలేరు ఆర్సీ, మీడియా టుడే, ఆగస్టు06/**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని రహదారి బంగ్లాలో ఆగస్టు 11న ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సు జయప్రదం చేయాలని ఆలేరు మండల అధ్యక్షుడు ముద్దేపాక కృష్ణ ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరెళ్ళ రమేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ 30 ఏళ్ల పోరాట ఫలితంగా ఏబీసీడి వర్గీకరణ సాధించడం జరిగింది అయినా మాదిగలు యావత్తు నిరాశతో ఉన్నారు.గత ప్రభుత్వం మోసాలను తిప్పుకోట్టి మార్పు కోసం కాంగ్రెస్ వైపు నిలిచిన మాదిగలకు కాంగ్రెస్ పార్టీ కూడా నీరాసే మిగిలించింది. ఆనాడు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్లో ఇచ్చిన హామీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పథకం వెంటనే ప్రకటించి విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఏబిసిడి వర్గీకరణ కోసం పోరాటం చేసి జైలు పాలైన ఉద్యమకారులకు పెన్షన్ విధానం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆలేరు రెవిన్యూ డివిజన్గా ప్రకటించాలి అలాగే దళిత క్రిస్టియన్లు మతం మారిన ఎస్సీ హోదా ఉండేటట్లు ప్రభుత్వం చూడాలని అన్నారు.ఈ డిమాండ్ల సాధనపై ఆగస్టు 11న వైఎస్ఎన్ ఫంక్షన్ హాల్లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బైరపాక నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి సంఘీ స్వామి మాదిగ,జిల్లా కన్వీనర్ బోట్ల శ్రీనివాస్ మాదిగ,కో కన్వీనర్ గుర్రం మహేందర్, జిల్లా నాయకులు భైరపాక సురేష్, ముద్దపాక రత్నాకర్, ముదుపాక శీను, కలకుంట్ల రమేష్, వంగపల్లి చిరంజీవి, ముద్దబాక వేణు, బైరపాక యాదయ్య, బోడ విజయ్, బాకీ యోహాన్, కంచి తిరుమలేష్, జంగిడి పీటర్ బాబు,గ్యార లాజర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు ఘనంగా నివాళులర్పించిన

# శాఖ గ్రంథాలయ అధ్యక్షులు ఆదిమూలం సోమేశ్ మేరు

**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 06**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల శాఖ గ్రంథాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా వలిగొండ మండల శాఖ గ్రంధాలయ అధ్యక్షులు ఆదిమూలం సోమేశ్ మేరు ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం అధ్యక్షులు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడడమే జీవిత ఆశయంగా ఆ కల నెరవేరుటకు చివరి శ్వాస వరకు పోరాడిన యోధులు జయశంకర్ సార్ తెలంగాణ యొక్క గొప్పదనాన్ని అస్తత్వాన్ని ఆత్మ గౌరవాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన సిద్ధాంతకర్త ఆయన యొక్క పోరాట పటిమ పట్ల ఉన్న అంకితభావాన్ని అందరికీ ఎప్పటికీ స్ఫూర్తిదాయకం అన్నారు. తెలంగాణ బంగారు భవిష్యత్తు నిర్మాణంలో అందరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకి రాములు, వార్డు మెంబర్ కౌడే కృష్ణ మౌనిక, మండల బిసి సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి, నాయకులు బత్తిని లింగయ్య, చిలుగూరి సత్తిరెడ్డి, పబ్బు సురేందర్ గౌడ్, అయిటిపాముల రవి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్, కొండూరు సాయి , బత్తిని అరుణ్ కుమార్, రాగీరు సత్యనారాయణ, పిట్టల ఆంజనేయులు, మండల ప్రజా పరిషత్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు అలకుంట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఆగస్టు 10న జరుగు జైల్ భరో జయప్రదం కోరుతూ బైక్ ర్యాలీ



**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 06**
కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10న కేంద్ర కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు చేపట్టిన "జైల్ భరో" ను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం రోజున వలిగొండ మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిర్పంగి స్వామి, సిఐటి జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందాడి సత్తిరెడ్డి లు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలపై అనేక పోరాటాలు నిర్వహించిన ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఆగస్టు 10వ తేదీన "జైల్ భరో" కలెక్టర్ కార్యాలయాల ముందు మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాసే చర్యలు మరింత తీవ్రతరం చేస్తుందని స్వాతంత్రానికి పూర్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూ కొత్త లేబర్ కోడులను అమలు చేస్తుందని రైతులకు గిట్టు బాటు ధరలను కల్పించడంలో స్వామి నాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేసి కనీస మద్దతు ధర అమలు జరపడం లేదన్నారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ నూతనంగా ఏర్పాటు చేసిన వి బి జి గ్రామ్ జీ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలకు చెందిన నాయకులు మరియు మూడు రంగాల బాధ్యులు ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొండె కిష్టయ్య,జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి, మండల ఉపాధ్యక్షులు కల్యూరి ముత్యాలు, భీమనబోయిన జంగయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రాదారపు మల్లేశం, కొండె నరసింహ, రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు మంగ బాలయ్య, కందకట్ల సాయిరెడ్డి, హమాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు జన్ని జంగయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి మొగిలిపాక ఎల్ల స్వామి,గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం మండల కార్యదర్శి ఉక్కుర్తి రాములు, కేవీపీస్ మండల అధ్యక్షులు వేముల అమరేందర్, వివిధ సంఘాల మండల నాయకులు చేగూరి నగేష్, కొండూరు సత్తయ్య, పోలేపాక శంకర్, మల్గ బీరప్ప, మద్దెల శంకరయ్య, కొమ్మిడి సత్తిరెడ్డి, బొడ్డు రాములు, గంగపురం వెంకటేశం, మల్గ కుమార్, పోలేపల్లి స్వామి, రాములు, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ ఆశయసాధనకు ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి

**ఐటీడీఏ పీవో బి. రాహుల్.**

**- గిరిజనులకు ప్రభుత్వ పథకాలు చేరవేయడమే నిజమైన నివాళి**



**భద్రాచలం,ఆగస్టు6(మీడియా టుడే):**
తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఆచరణలో పెట్టాలని, ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా చేరవేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.గురువారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన ఆచార్య జయశంకర్ 92వ జయంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ పోషించిన పాత్ర చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం ఆయన జీవితాంతం ఉద్యమించి, యువతలో చైతన్యం నింపారని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు సేవాభావంతో పనిచేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలను చేరవేయాలని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే గిరిజనులకు స్వయం ఉపాధి, విద్య, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి వారి అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ప్రతి ఉద్యోగి గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరింత మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్, ఎస్డీసీ ఆనంద్ కుమార్, ఏసీఎంవో రమేష్, ఏపీవో పవర్ వేణు, ఎల్టీఆర్ డీటీ మనిధర్, ఏడీఎంహెచ్వో సైదులు, ఏవో సున్నం రాంబాబు, మేనేజర్ ఆదినారాయణ, జీసీడీవో అలివేలు మంగతాయారుతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి రమేష్ రెడ్డి ఆగస్టు 6**
జిల్లాలోని ప్రతి గర్భిణికి సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించి, రక్తహీనత (అనీమియా) సమస్య ఉన్న వారిని గుర్తించి ప్రత్యేక శ్రద్ధతో చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం గోపాలపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. లేబర్ రూమ్లో ఉన్న సౌకర్యాలను తనిఖీ చేసి, గర్భిణులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు అనంతరం ఈడీడీ రిజిస్టర్ను పరిశీలించి, రాబోయే తొమ్మిది నెలల్లో ప్రసవించనున్న గర్భిణుల వివరాలు, వారికి నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, ప్రసవాల వివరాలు, రక్తహీనత సమస్యతో బాధపడుతున్న గర్భిణుల వివరాలను అడిగి తెలుసుకున్నారు రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులను వెంటనే గుర్తించి వారికి పోషకాహారం, అవసరమైన మందులు అందించి ఆరోగ్యంగా ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మాతా శిశు ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను ఎంసీహెచ్ పోర్టల్లో ఎప్పటికప్పుడు ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు ఈ సందర్భంగా ఆసుపత్రికి పరీక్షల కోసం వచ్చిన ఓ గర్భిణితో కలెక్టర్ మాట్లాడి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, పరీక్షలు, మందుల పంపిణీపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రిలో రోజువారీ ఓపీ వివరాలను పరిశీలించి, చికిత్స కోసం వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అదేవిధంగా ఆస్పత్రికి అత్యవసరంగా వచ్చే రోగులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారుజిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో లేబర్ రూమ్లకు (డెలివరీ రూమ్) అవసరమైన మౌలిక వసతులు, పరికరాలు లేదా ఇతర అవసరాలపై ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, ఇతర వైద్యాధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

# పెండింగ్ SIR ఫార్మ్‌లను త్వరితగతిన పూర్తి చేయాలని MROకు కాంగ్రెస్ నేతల విజ్ఞప్తి



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 06 న్యూస్**
మహేశ్వరం నియోజకవర్గంలోని డాక్టర్స్ కాలనీ డివిజన్లో ఇంకా పెండింగ్లో ఉన్న SIR ఫార్మ్లను త్వరితగతిన పూర్తి చేయాలని డాక్టర్స్ కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు సరూర్నగర్ MRO అధికారి శ్రీ వేణుగోపాల్ గారిని కలిసి విజ్ఞప్తి చేశారు.కాలనీలు, బస్తీలలో మిగిలిన ఓటర్లను మరోసారి సందర్శించి, పెండింగ్లో ఉన్న SIR ఫార్మ్లను పూర్తి చేయాలని కోరారు. ఈ ప్రక్రియలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించే సమయంలో తాము కూడా వెంట ఉండి పూర్తి సహకారం అందిస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కాలనీ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్, డివిజన్ సీనియర్ నాయకులు జిల్లెల కృష్ణ, షఫీ భాయ్, నహీం భాయ్, ఇమ్రాన్ అలీ, కొయడ జనార్దన్ గౌడ్, కండటి జంగారెడ్డి, మొగిళ్ల మల్లేష్, కడియల గోపాల్, కుర్మతి లక్ష్మయ్య, మాదాసు వెంకటేష్, మహబూబ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట సిఐని కలిసి శుభాకాంక్షలు తెలిపిన గడ్డం యాదగిరి



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 07: రామన్నపేట,ప్రతినిధి**
గురువారం రోజు రామన్నపేట సిఐగా బదిలీపై వచ్చిన రవి ములుగురిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టి పి సి సి ఎస్సి సెల్ డిపార్ట్మెంట్ స్టేట్ సెక్రటరీ గడ్డం యాదగిరి, ఇస్కిళ్ల ఉప సర్పంచ్ బందెల నగేష్,వల్లమల్ల యాదయ్య,నరసింహ, గడ్డం మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖిమ్యా నాయక్ ఆదేశించారు



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి.సి రమేష్ రెడ్డి ఆగస్టు 6**
గురువారం మదనాపూర్ మండలంలోని నర్సిగాపూర్ గ్రామాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్, ఫార్మ్ పాండ్ ఏర్పాటుకు గుర్తించిన స్థలాన్ని పరిశీలించి మార్కింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు అనంతరం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై సమీక్ష నిర్వహించారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను రూపొందించి, ప్రజలకు ఉపయోగపడే విధంగా సమర్థవంతంగా అమలు చేయాలని మండల స్థాయి అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రతి పనిలో నాణ్యతతో పాటు పారదర్శకతను పాటించాలని, ప్రభుత్వ లక్ష్యాల సాధనకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ యాదయ్య, డీపీఓ రఘునాథ్, ఎంపీడీఓ, గ్రామ సర్పంచ్, సెర్ప్ ఏపీఎం, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# అర్ధరాత్రి బీభత్సం.. బీరంగూడలో అదుపుతప్పిన బెలెనో కారు

**మూడు స్కూటీలు, ఓ బైక్, ఇన్నోవాను ఢీకొట్టిన వాహనం**

**స్వల్ప గాయాలతో బయటపడిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్.. తప్పిన పెను ప్రమాదం**



**అమీన్పూర్, ఆగస్టు 6 (మీడియా టుడే)**
పటాన్‌చెరు నియోజక వర్గంలోని బీరంగూడలో గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం స్థానికులను కలవరపరిచింది. నిద్రమత్తులో బెలెనో కారు నడుపుతున్న ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అదుపు కోల్పోవడంతో రోడ్డుపై పార్క్ చేసి ఉన్న మూడు స్కూటీలు, ఒక బైక్, ఓ ఇన్నోవా కారును వరుసగా ఢీకొట్టాడు.ప్రమాదం జరిగిన సమయంలో రోడ్డుపై ప్రజల రాకపోకలు లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే కారు నడుపుతున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కు స్వల్ప గాయాలు కాగా, ప్రమాదంలో ఐదు వాహనాలు దెబ్బతిన్నాయి.సమాచారం అందుకున్న అమీన్‌పూర్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి కారణమైన బెలెనో కారును స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: -కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , ఆగస్టు 06 :**
పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి , అదనపు డీసీపీ వెంకటరమణతో కలిసి వివిధ శాఖల అధికారులతో పంద్రాగస్టు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. వేడుక సజావుగా సాగేలా చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రోటోకాల్ సమస్య తలెత్తకుండా నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేదిక వద్ద సీటింగ్, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. దేశభక్తి పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షం కురిసినా ప్రోగ్రాం కు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని.. ప్రోటోకాల్ నిబంధనలు పాటిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. స్టాల్స్, శకటాల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలి:వివిధ శాఖల పనితీరు తెలిసేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ, గృహ నిర్మాణ శాఖ, ఆర్టీసీ, వైద్యశాఖ, పంచాయతీరాజ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖల పనితీరు తెలిసేలా ప్రత్యేక స్టాల్స్ , శకటాలు ఏర్పాటు చేయించాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందించే రుణాలతో కూడిన స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలన్నారు. సెర్ప్, మెప్మా ఆధ్వర్యంలో తయారుచేస్తున్న ఉత్పత్తులను ప్రదర్శించా లన్నారు. ఇందిరమ్మ ఇళ్ల శకటం, డ్రగ్స్ నియంత్రణకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలతో శకటం ఏర్పాటు చేయాలన్నారు.ఎల్ నినో వర్షాభావ పరిస్థితులను తట్టుకునేలా తీసుకుంటున్న చర్యలతో స్టాల్ ఏర్పాటు చేయాలని ఉద్యాన, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, ఫిషరీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు.వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు.ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్, ఫైరింజన్ అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం, పార్కింగ్ లో ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రశంసా పత్రాలు అందించేందుకు ఉత్తమ పనితీరు కనబరిచే ఉద్యోగులను ఎంపిక చేయాలని సూచించారు.వేడుకలకు హాజరయ్యే అతిథులు, మీడియా కు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అవసరమైన తాగునీరు, టెంట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం తదితర ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలి అని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి రమేష్ రెడ్డి ఆగస్టు 6**
ప్రత్యేక తెలంగాణ సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కొనియాడారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ తో కలిసి కలెక్టర్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఆయన జీవితాంతం చేసిన కృషి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంధం నాగరాజు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి బైపాస్ పనులు జోరుగా

## చెట్ల తొలగింపు విద్యుత్ స్తంభాల మార్పిడి, 33 కేవీ లైన్ షిఫ్టింగ్ వేగవంతం

## పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకుడు కూన సంతోష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, ఆగస్టు 6.**
పట్టణంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు వేగం పుంజుకున్నాయి. ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు కోసం అవసరమైన ప్రాథమిక పనులను అధికారులు యుద్ధప్రాతిపదికన చేపట్టారు. ప్రస్తుతం రోడ్డు నిర్మాణానికి అడ్డుగా ఉన్న చెట్ల తొలగింపు, విద్యుత్ స్తంభాల మార్పిడి, 33 కేవీ విద్యుత్ లైన్ షిఫ్టింగ్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.బైపాస్ నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకుడు కూన సంతోష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏడీ లక్ష్మణ్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల మధ్య సమన్వయంతో పనులు చేపట్టాలని ఆదేశించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణ అభివృద్ధిలో బైపాస్ రోడ్డు కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ప్రస్తుతం పట్టణం గుండా జాతీయ, రాష్ట్ర రహదారులపై భారీ వాహనాల రాకపోకలతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారిందని, బైపాస్ పూర్తయితే భారీ వాహనాలు పట్టణంలోకి ప్రవేశించాల్సిన అవసరం తగ్గి ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని తెలిపారు .అలాగే ప్రయాణికులకు సురక్షితమైన, వేగవంతమైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రావడంతో పాటు ఇంధన ఆదా, కాలుష్య నియంత్రణకు కూడా ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని పేర్కొన్నారు. రహదారి నిర్మాణంతో పట్టణ పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి మరింత వేగం పుంజుకుంటుందని, వాణిజ్య కార్యకలాపాలు కూడా విస్తరించే అవకాశం ఉందన్నారు.ప్రస్తుతం జరుగుతున్న చెట్ల తొలగింపు, విద్యుత్ స్తంభాల మార్పిడి, 33 కేవీ విద్యుత్ లైన్ షిఫ్టింగ్ పనులు పూర్తయిన వెంటనే ప్రధాన రహదారి నిర్మాణ పనులు మరింత వేగంగా కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు. పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరేలా బైపాస్ రహదారిని నిర్మించనున్నట్లు వెల్లడించారు.పట్టణ ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న బైపాస్ రోడ్డు త్వరగా అందుబాటులోకి రావాలని ఆకాంక్ష వ్యక్తం చేస్తుండగా, పనుల వేగం పెరగడంతో ప్రాజెక్టు త్వరితగతిన పూర్తవుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

# కరీంనగర్‌లో చేనేత చైతన్య మహాసభ విజయవంతం!

## -తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ అధ్యక్షులు రాపోలు వీర మోహన్

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , ఆగస్టు 06 :**
తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ అధ్యక్షులు రాపోలు వీర మోహన్ మాట్లాడుతూ కరీంనగర్ లో చేనేత చైతన్య మహాసభ విజయవంతం అయ్యిందని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన చేనేత చైతన్య మహాసభను విజయవంతం చేసిన తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సభ్యులకు, ఆహ్వాన కమిటీ సభ్యులకు, మహిళా కమిటీ సభ్యులకు, యువజన విభాగం సభ్యులకు, ప్రజాప్రతినిధులకు, చేనేత కార్మిక సంఘం నాయకులకు, పద్మశాలి కుల బంధువులకు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ అధ్యక్షులు రాపోలు వీర మోహన్.. మీ అందరి సహకారం, ఐక్యత, అంకితభావంతో ఈ మహాసభ చరిత్రాత్మక విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ విజయం చేనేత సమాజంలో నూతన చైతన్యాన్ని నింపి, భవిష్యత్తు పోరాటాలకు మరింత ఉత్సాహాన్ని అందించింది. చేనేత కార్మికుల హక్కుల సాధన, సంక్షేమం, అభివృద్ధి కోసం మీ అందరి ఆశీర్వాదం, సహకారం ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. కలిసి నడిస్తేనే చేనేతకు ఉజ్వల భవిష్యత్తు నిర్మించగలమనే విశ్వాసంతో ముందుకు సాగుదాం.మరోసారి ప్రతి ఒక్కరికీ తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ అధ్యక్షులు రాపోలు వీర మోహన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# ఘనంగా ప్రజా యుద్ధ నౌక గద్దర్ మూడవ వర్ధంతి

**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 6):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ 3వ వర్ధంతి ని గురువారం నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిర్వాహకులు దుమోల్ల ఎల్లస్వామి మాట్లాడుతూ గద్దర్ తన జీవితాంతం ప్రజల కోసం జీవించి మరణించడం జరిగిందని అన్నారు. ఈ నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ కుల వ్యవస్థ భారత దేశంలో అసమానతలు ,అంతరాలు లేని సమాజం కోసం నిరంతరం



పోరాడి, తెలంగాణ రాష్ట్రం కోసం, తన గళాన్ని ,కలాన్ని విప్పి రాష్ట్ర సాధనలో మొదటగా నిలిచారని తెలిపారు. అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ పేరు మీద గద్దర్ ఫిలిం అవార్డు అందించడం జరిగిందని. గుంటూరు జిల్లా చుందూరు గ్రామంలో 1991 ఆగస్టు 6న దళితులపై మారణకాండం జరిగిందనితెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి రహీం, మన్ననూర్ సర్పంచ్ మంజుల రాజారాం ,జిల్లా కుల నిర్మాణ కోట సమితి జిల్లా నాయకులు ముదురు లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంబలి బుచ్చయ్య, మాజీ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, దళిత కళామండలి నాయకులు అవుట రామకోటి, అంబేద్కర్ సంఘం తాలూకా నాయకులు బొంత వెంకటయ్య, ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర నాయకులు జూలూరు సత్యనారాయణ, అంబేద్కర్ సంఘం నాయకులు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల నాయకులు బొంత కర్ణయ, దళిత నాయకులు మంచాల పర్వతాలు, డీలర్ బాలస్వామి, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు మంగలి కృష్ణయ్య తో తదితరులు పాల్గొన్నారు.

# వెల్లటూరు గ్రామపంచాయతీ అంగన్వాడీ 1&2 కేంద్రాలలో తల్లిపాల వారోత్సవం

**మీడియా టుడే న్యూస్ ఆగస్టు 6**



చిన్నంబావి మండల కేంద్రంలోని వెల్లటూరు గ్రామంలో అంగన్వాడి సెంటర్లలో ఏర్పాటుచేసిన తల్లిపాల వారోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాల్గొని సర్పంచ్ సుజాతమ్మ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ తల్లిపాలు నవజాత శిశువులకు ఎంతో మేలు చేస్తాయని పిల్లలకు తల్లిపాల నుంచి ఎన్నో పోషకాలు అందుతాయని పిల్లలు ఎదుగుదలకు తోడ్పడతాయని తెలియజేశారు. తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలని బిడ్డ పుట్టినమూడు సంవత్సరాల నిండే వరకు తల్లిపాలు పట్టించడంవల్ల బిడ్డ ఎదుగుదల సక్రమంగా ఉంటుందన్నారు. అభివృద్ధికి అవసరమైన పోషకాలు అన్ని తల్లిపాలలోనే లభిస్తాయని బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రిపాలు పట్టించేలా సహకరించడం ఉత్తమని అన్నారు. ఎందుకంటే తల్లి మొదటిగా ఇచ్చే ముర్రిపాలు బిడ్డను అనేక వ్యాధుల నుంచి కాపాడుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా స్కూల్ పిల్లలకు యూనిఫామ్ పంపిణీ చేశారు.

**"అమ్మ పాలు అమృతంతో సమానం "**
అనే సందేశం తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుజాతమ్మ ప్రతాపరెడ్డి. డా" రమేష్ అంగన్వాడీ టీచర్స్ సుజాత. హేమలత ఆశ వర్కర్లు విజయలక్ష్మి. అక్కమ్మ. గోకారమ్మ. స్కూల్ టీచర్స్. గర్భిణీలు. బాలింతలు. పిల్లల తల్లిదండ్రులు.ఆయాలు తదితరులు పాల్గొన్నారు

# అరూర్ గ్రామంలో నూతన యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

**మీడియా టుడే వలిగొండ ఆగస్టు : 06**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూర్ గ్రామంలో గురువారం రోజు యూత్ కాంగ్రెస్ నూతన కమిటీని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగినది. యూత్ అధ్యక్షుడిగా ఎర్ర సాయి గౌడ్, ఉపాధ్యక్షులు పాక మహేష్ యాదవ్, జినకల మత్స్యగిరి యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర మణిరాజ్ గౌడ్, జనరల్ సెక్రటరీ కొప్పుల మధు గౌడ్, జాయింట్ సెక్రటరీ బుర్ర శివ యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర శ్రీకర్ యాదవ్, కోశాధికారి చాడ రవి, వెంపటి శరత్, కార్యవర్గం సభ్యులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, ఉపాధ్యక్షులు బందారి మహిపాల్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ గొడ్డేటి సత్యం యాదవ్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఆవుల స్వామి, మత్స్యగిరి గుట్ట ధర్మకర్త దామెర అనంత చారి, వార్డు మెంబర్లు రేఖ మచ్చగిరి, ?వేముల అనిల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ పురోగతికి అసలైన ఆలోచనలే పునాది

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన

## కేంద్రీయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ రామాచారి



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్టు 6 :**
శాస్త్రీయ పురోగతులకు అసలైన ఆలోచనలే పునాది అని, శాస్త్రీయ సాహిత్యాన్ని విస్తృతంగా చదివే అలవాటును పెంపొందించుకుని, జిజ్ఞాస, పట్టుదలతో పరిశోధన చేయాలని హైదరాబాద్ విశ్వవిద్యాలయం, ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ అసిస్టెంట్ డైరెక్టర్, రసాయన శాస్త్ర సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ దేవలపల్లి బి. రామాచారి అన్నారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'సుస్థిర భవిష్యత్తు కోసం కొత్త ఉత్ప్రేరక 'క్లిక్' చర్యల ఆవిష్కరణ' అనే అంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రామాచారి, ఆధునిక ఉత్ప్రేరక శాస్త్ర పరిణామక్రమాన్ని సదస్యులకు పరిచయం చేశారు. ఆర్గానోక్యాటలిసిస్ అనేది చిన్న సేంద్రీయ అణువులను ఉత్ప్రేరకాలుగా ఉపయోగించి రసాయన చర్యలను వేగవంతం చేస్తుందని, సాంప్రదాయ ఉత్ప్రేరక ప్రక్రియలకు పర్యావరణ అనుకూలమైన, సుస్థిరమైన ప్రత్యామ్నాయాలను అందిస్తుందన్నారు. ఈ ఉపన్యాసంలో ప్రొఫెసర్ రామాచారి అనేక మార్గదర్శక పరిశోధనల గురించి వివరించారు. ఔషధ రసాయన శాస్త్రంతో ఈ అణువుల ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. హెచ్ఐవీ ప్రోటీజ్ ఇన్హిబిటర్లు, క్యాన్సర్, క్షయ వ్యాధి నిరోధక మందులు, శిలీంధ్ర, బాక్టీరియా నిరోధక ఏజెంట్లు, హిస్టోన్ డీఎసిటైలేజ్ ఇన్హిబిటర్లు, బయోఆర్థోగోనల్ ప్రోబ్ లలో వీటి అనువర్తనాలను ఆయన ప్రస్తావించారు. తన పరిశోధనా ప్రస్థానం నుంచి పొందిన అంతర్దృష్టులను పంచుకుంటూ, కేవలం పరిశోధనా పత్రాలను ప్రచురించడం కంటే వినూత్న భావనలు మరింత విలువైనవని ప్రొఫెసర్ రామాచారి స్పష్టీకరించారు. పీహెచ్.డీ. ఆవిష్కరణలకు, ప్రభావవంతమైన పరిశోధనలకు గొప్ప అవకాశాలను కల్పిస్తుందంటూ, పోస్టు గ్రాడ్యుయేట్ చదువుల తరువాత కూడా తమ విద్యా ప్రయాణాన్ని కొనసాగించాలని ఆయన వర్ధమాన శాస్త్రవేత్తలను ప్రేరేపించారు. సదస్సులతో జరిగిన ఒక ఆసక్తికరమైన సంభాషణలో, ఇప్పటికే ఉన్న భావనలను మెరుగుపరచడంలో భారతీయ పరిశోధకులు అసాధారణ నైపుణ్యం కలిగి ఉన్నప్పటికీ, మౌలిక ఆవిష్కరణలపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆలోచనలను రేకెత్తించే కొత్త విషయాలను పంచుకుంటూ, సహనం తనను ఒక పరిశోధకుడిగా, ఉపాధ్యాయుడిగా తీర్చిదిద్దిందని, రసాయన శాస్త్రంపై లోతైన అవగాహన శాస్త్రీయ ఆవిష్కరణలలో గొప్ప ప్రశంసను, ఆనందాన్ని కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఆతిథ్య ఉపన్యాసం, ప్రశ్నోత్తరాల కార్యక్రమంతో ముగిసింది. ఇందులో ప్రొఫెసర్ రామాచారి, ఉత్ప్రేరణ, పరిశోధన పద్ధతులు, రసాయన శాస్త్రంలో నూతన ఆవిష్కరణలపై విద్యార్థులు, అధ్యాపక బృందం అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానమిచ్చారు. గీతంలోని మౌలిక సదుపాయాలు, పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో దాని నిబద్ధతకు ముగ్ధుడైన డాక్టర్ రామాచారి, శాస్త్రీయ పరిశోధన, ఆవిష్కరణలలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన కాలిఫోర్నియా లోని స్క్రిప్స్ రీసెర్చ్ లాగా గీతం కూడా ఎదిగే సామర్థ్యం కలిగి ఉందని అభిప్రాయపడ్డారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గొసియా బేగం, పలువురు రసాయన శాస్త్ర అధ్యాపకులతో కలిసి, విశిష్ట వక్తను సత్కరించి, ఆయన స్ఫూర్తిదాయకమైన రసాయనిక కృతజ్ఞతలు తెలియజేశారు. అతిథితో కలిసి గ్రూపు ఫోటో దిగడంతో ఈ కార్యక్రమం ముగిసింది.

# అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యతలేని గుడ్ల సరఫరాపై ఫిర్యాదు

**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 6):**



అచ్చంపేట మండల పరిధిలోని పులిజాల, బొమ్మనపల్లి గ్రామాలలో గల అంగన్వాడి కేంద్రాల్లో చిన్న పరిమాణంతో ఉన్న గుడ్లను పంపిణీ చేస్తున్నారని గ్రామస్తుల ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 50 గ్రాముల గుడ్డు ఇవ్వాల్సి ఉండగా, 30 గ్రాముల బరువు ఉన్న గుడ్లు సరఫరా చేస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. అధికారులు స్పందించి నాణ్యమైన గుడ్లు అంగన్వాడి కేంద్రాలకు అందే విధంగా చూడాలని కోరారు.

# బాలాపూర్ డివిజన్‌లో వైభవంగా బోనాల ఉత్సవాలు

### - పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్) ఆగష్టు 06 న్యూస్** :మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్ డివిజన్‌లో ఆషాఢ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పోచమ్మ అమ్మవారి ఆలయంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు. అమ్మవారి కృపాకటాక్షాలతో మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, ముఖ్య నాయకులు ఎర్ర జైహింద్, బాలింగని జంగయ్య, డివిజన్ అధ్యక్షుడు నిరుడు శ్రీరాములు, టేకుల శశిధర్ రెడ్డి, తుళ్ళ నరహరి గౌడ్, గిరికటి కృష్ణంరాజు గౌడ్, పగడాల ఉమేష్, మహిపాల్ రెడ్డి, స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీశైలం వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న హాజీపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి

**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 6):**



అచ్చంపేట మండల పరిధిలో గల హాజీపూర్ చౌరస్తా వద్ద శ్రీశైలం-హైదరాబాద్ అచ్చంపేట కు వచ్చే ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సిగ్నల్స్ లైట్లు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. హైదరాబాద్ శ్రీశైలం-ప్రధాన రహదారిపై రద్దీ ఎక్కువ కావడంతో వాహనాలను నియంత్రణ కష్టంగా మారిందని, ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడంతో ప్రమాద ముప్పు పెరుగుతోందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ట్రాఫిక్ సిగ్నల్ లైట్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా జయశంకర్ జయంతి వేడుక

### తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా జయశంకర్ జయంతి వేడుక

**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 6):**



తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు గురువారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో తాసిల్దార్ సైదులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1934 ఆగస్టు 6న జన్మించారని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుని జయంతిని జరుపుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టాభి, మండల గిర్ధవర్ శివకుమార్, మరియు జూనియర్ అసిస్టెంట్లు రికార్డ్ అసిస్టెంట్లు గ్రామ పాలన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాదర్‌గుల్, బడంగ్‌పేట్ డివిజన్లలో కాంగ్రెస్ ఇన్‌చార్జి కేఎల్ఆర్ పర్యటన

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 06 న్యూస్**



మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) నాదర్‌గుల్, బడంగ్‌పేట్ డివిజన్లలో పర్యటించి కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. సమస్యలు లేని కాలనీలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.కాంగ్రెస్ నాయకులు మర్రి శశాంక్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన స్ట్రీట్ లైట్ల ఏర్పాటు, కాలనీల్లో గుంతల పూడ్చివేత పనులను కేఎల్ఆర్ పరిశీలించారు. ప్రజల కోసం స్వచ్ఛందంగా వీధి దీపాల ఏర్పాటు, రోడ్ల మరమ్మతులు చేపట్టడం అభినందనీయమని అన్నారు."సేవకుడే నాయకుడు" అనే సిద్ధాంతాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం సప్తగిరి, వైకుంఠపురం కాలనీలకు చెందిన ప్రజలు పలు సమస్యలపై వినతిపత్రాలను కేఎల్ఆర్‌కు అందజేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్.)

# రాష్ట్ర 9వ మహాసభలను జయప్రదం చేయండి

### రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి




**ఆలేరు ఆర్సీ, మీడియా టుడే, ఆగస్టు 06/** మంచిర్యాల జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 8, 9 న జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర 9వ మహాసభలను జయప్రదం చేయాలని ఏ. ఐ.కె.ఎం.ఎస్. రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్.) జిల్లా కార్యవర్గ సమావేశం ఆలేరులో నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన మామిడాల భిక్షపతి మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని అన్నారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, ఈ సంవత్సరం వర్షాలు పడక ప్రకృతి కూడా రైతుపై పగ పట్టిందని అన్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, డీజిల్, విద్యుత్ తదితర సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిపోయినా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కడం లేదన్నారు. కౌలు రైతులకు గుర్తింపు లేకపోవడం, రుణభారం పెరగడం, రైతుల ఆత్మహత్యలు కొనసాగుతుండడం ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలకు నిదర్శనమని అన్నారు. వ్యవసాయ కూలీల పరిస్థితి కూడా అత్యంత దయనీయంగా మారిందని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోవడం, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం, కనీస వేతనాలు అమలు కాకపోవడం వల్ల వ్యవసాయ కూలీలు జీవనోపాధి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. భూమిలేని పేదలకు భూమి పంపిణీ చేయాలని, వ్యవసాయ కూలీలకు ఏడాది పొడవునా ఉపాధి కల్పించాలని, కనీస వేతనాలను కచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అమెరికాతో సహా ఇతర దేశాలతో కేంద్ర ప్రభుత్వం కుదుర్చుకుంటున్న విదేశీ వాణిజ్య ఒప్పందాలు భారత వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం కలిగించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఒప్పందాల కారణంగా విదేశాల నుంచి వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులు పెరిగి దేశీయ రైతులు పండించిన పంటలకు మార్కెట్ దెబ్బతింటుందని, గిట్టుబాటు ధరలు మరింత తగ్గే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే ఇటువంటి వాణిజ్య విధానాలు రైతాంగ ప్రయోజనాలకు పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. రైతుల జీవనోపాధిని దెబ్బతీసే అమెరికాతో సహా ఇతర దేశాలతో కుదుర్చుకున్న వ్యవసాయ సంబంధిత విదేశీ వాణిజ్య ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని, దేశీయ వ్యవసాయాన్ని రక్షించే విధానాలను కేంద్ర ప్రభుత్వం అవలంబించాలని డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో మంచిర్యాలలో జరగనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్.) రాష్ట్ర 9వ మహాసభలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించి, రైతు ఉద్యమాలను మరింత బలోపేతం చేసే కార్యాచరణను రూపొందిస్తామని చెప్పారు. మహాసభల్లో రైతులకు గిట్టుబాటు ధరల సాధన, రైతుల రుణమాఫీ, కౌలు రైతుల హక్కులు, భూమిలేని పేదలకు భూమి పంపిణీ, వ్యవసాయ కూలీల సమస్యలు, ఉపాధి హామీ చట్టం పటిష్ట అమలు, సాగునీటి సమస్యలు, ప్రభుత్వాల రైతు-కూలీ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా చేపట్టాల్సిన ఉద్యమాలు, భవిష్యత్ రైతు-కూలీ పోరాటాల కార్యాచరణపై విస్తృతంగా చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్, ఉపాధ్యక్షులు చిరబోయిన రాజయ్య, ఇక్కిరి సహదేవ్, మామిడాల బాలమల్లేశ్, మందడి అమరేందర్ రెడ్డి, చిరబోయిన కొమురయ్య, రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి మానవత్వం చాటుకున్న ఘటన, చంటిపాపకు అండగా జగ్గారెడ్డి

### ఫిట్స్‌తో అపస్మారక స్థితికి చేరిన నాలుగు నెలల చిన్నారిని స్వయంగా ఎంసీహెచ్‌కు తరలింపు

### తల్లి ఆవేదన గుర్తించి కారులో తీసుకెళ్లిన కాంగ్రెస్ నేత.. డాక్టర్లతో మాట్లాడి వెంటనే చికిత్స ప్రారంభింపజేత

**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో,ఆగస్టు 6.** అర్ధరాత్రి వేళ నాలుగు నెలల చంటిబిడ్డ ప్రాణాల కోసం ఆందోళన చెందుతున్న ఓ తల్లికి కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి అండగా నిలిచిన ఘటన సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో చోటుచేసుకుంది. ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీకి వచ్చిన ఆయన, తీవ్ర ఆందోళనతో నిల్చున్న మహిళను గమనించి ఆమె సమస్య తెలుసుకుని వెంటనే స్పందించారు. తన కారులోనే తల్లీబిడ్డను ఎంసీహెచ్ (మదర్ అండ్ చైల్డ్ హెల్త్) ఆస్పత్రికి తీసుకెళ్లి, వైద్యులతో మాట్లాడి చికిత్స ప్రారంభించేలా చర్యలు తీసుకోవడంతో తల్లికి ఊరట లభించింది.

**చంటిపాపకు ఒక్కసారిగా ఫిట్స్**

సంగారెడ్డి పట్టణానికి చెందిన ప్రవళిక నాలుగు నెలల పాపతో ఇంట్లో ఉండగా చిన్నారికి ఒక్కసారిగా ఫిట్స్ రావడంతో పాటు శరీరంలో చలనం తగ్గింది. అప్పటి వరకు సాధారణంగానే ఉన్న పాప ఒక్కసారిగా స్పందించకపోవడంతో తల్లి తీవ్ర భయాందోళనకు గురైంది. ఇంట్లో ఉన్న వృద్ధులైన అత్తామామలు అనారోగ్యంతో మంచానికే పరిమితమవగా, డ్రైవర్‌గా పనిచేస్తున్న భర్తకు ఫోన్ చేసినా స్పందన రాలేదు. దీంతో రాత్రి ఒంటి గంట సమయంలో రాపిడో ద్వారా ఆటో బుక్ చేసుకుని ఒంటరిగా చంటిబిడ్డను తీసుకుని సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుంది.ఏ వార్డుకు వెళ్లాలో తెలియక ఆవేదన లో ఆస్పత్రికి చేరుకున్న తర్వాత ఏ విభాగానికి వెళ్లాలో తెలియక మహిళల వార్డు సమీపంలో చంటిపాపను ఎత్తుకుని ప్రవళిక నిల్చుంది. అదే సమయంలో ప్రభుత్వ ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్న జగ్గారెడ్డి మహిళల వార్డు వద్దకు చేరుకున్నారు. అక్కడ చిన్నారిని ఎత్తుకుని ఆందోళనతో నిల్చున్న ప్రవళికను గమనించి పలకరించారు. పాపకు ఫిట్స్ వచ్చాయని, ఎవరూ తోడు లేక తానే ఒంటరిగా ఆస్పత్రికి వచ్చానని ఆమె కన్నీటి పర్యంతమవుతూ వివరించింది.

**కారులోనే ఎంసీహెచ్‌కు తరలింపు**

పరిస్థితి తీవ్రతను గుర్తించిన జగ్గారెడ్డి ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా తల్లీబిడ్డను తన కారులో ఎక్కించుకుని మదర్ అండ్ చైల్డ్ హెల్త్ (ఎంసీహెచ్) ఆస్పత్రికి తీసుకెళ్లారు. రెండో అంతస్తులోని శిశువుల వార్డు వరకు స్వయంగా వెళ్లి విధుల్లో ఉన్న వైద్యులకు చిన్నారి పరిస్థితిని వివరించారు. వెంటనే పరీక్షలు నిర్వహించి చికిత్స ప్రారంభించాలని సూచించారు.వైద్యులు చిన్నారిని పరీక్షించిన అనంతరం ఇటీవల ఇచ్చిన వ్యాక్సిన్ ప్రభావంతో ఫిట్స్ వచ్చిన అవకాశం ఉన్నట్లు గుర్తించారు. అవసరమైన అత్యవసర వైద్య సేవలు అందించి చిన్నారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించారు. సకాలంలో చికిత్స అందడంతో తల్లి ఆందోళన కొంత తగ్గింది.



**భర్తతోనూ మాట్లాడిన జగ్గారెడ్డి**

చికిత్స కొనసాగుతున్న సమయంలో డ్రైవింగ్ విధుల్లో ఉన్న ప్రవళిక భర్తతో జగ్గారెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. చిన్నారికి చికిత్స ప్రారంభమైందని, వెంటనే ఆస్పత్రికి చేరుకోవాలని సూచించారు. తల్లి ఒంటరిగా ఇబ్బంది పడకుండా అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు. అర్ధరాత్రి వేళ తనిఖీలకు వచ్చిన సమయంలో బాధలో ఉన్న ఓ తల్లిని చూసి స్పందించి, స్వయంగా ఆస్పత్రికి తరలించి చికిత్స అందేలా చూడడం జగ్గారెడ్డి మానవ త్వానికి నిదర్శనంగా నిలిచిందని అక్కడున్న వారు అభిప్రాయపడ్డారు. అధికారిక తనిఖీల మధ్యలోనే ఒక చిన్నారి ప్రాణాలకు ప్రాధాన్యం ఇచ్చి వెంటనే స్పందించడం ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు.

# బడంగ్‌పేట్‌లో ప్రజాయుద్ధనౌక గద్దర్ వర్ధంతి ఘనంగా నిర్వహణ



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 06 న్యూస్** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్‌లో ప్రజాయుద్ధనౌక గద్దర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన నాయకులు, అనంతరం గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గద్దర్ తాడిత, పీడిత ప్రజల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన ప్రజానాయకుడని కొనియాడారు. కోట్లాది ప్రజల గొంతుకలను ఏకం చేసి తెలంగాణ సాంస్కృతిక ఉద్యమ రథాన్ని ముందుకు నడిపించిన మహనీయుడిగా ఆయనను అభివర్ణించారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర వెలకట్టలేనిదని, శాంతియాత్ర పేరుతో రాష్ట్రంలోని గ్రామాలను చైతన్యపరిచి ఉద్యమానికి ఊపిరి పోసిన మహోన్నత వ్యక్తిగా గుర్తు చేశారు.అలాగే భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో పర్యటిస్తూ ప్రజల్లో చైతన్యం నింపి ఉద్యమ స్ఫూర్తిని పెంపొందించిన ఘనత గద్దర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. తన పాట, ఆట, మాటల ద్వారా అన్ని వర్గాల ప్రజలను ఉద్యమబాట పట్టించిన ఉద్యమ వీరుడిగా గద్దర్ చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. ఆయన కలలుగన్న సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ చొరవ తీసుకొని కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు గట్టు బాలకృష్ణ, బిరుదు చందర్, గట్టు మైపాల్, సూర్ణగంటి విజయ్, సుంకిశాల వెంకటేష్, బి. రాకేష్, డేవిడ్, ఎం. పాండు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం

**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 6**



తెలంగాణసిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తిప్రదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని కొప్పునూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ సార్ చేసిన విశేష కృషి, నిరంతర పోరాటం, అంకితభావాన్ని వివరించారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.పాఠశాలప్రధానోపాధ్యాయులు అనుకలి శివరాముడు, ఉపాధ్యాయులు మధు మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి జయశంకర్ అందించిన మేధోపరమైన సహకారం, ఆయన చేసిన నిరంతర కృషి గురించి విద్యార్థులకు వివరించారు. నీళ్లు--నిధులు--నియామకాలు తెలంగాణ ఉద్యమంలో కీలక అంశాలని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను సాధించడంలో జయశంకర్ పాత్ర చిరస్మరణీయమని తెలిపారు. ఆయన ఆశయాలను విద్యార్థులు తెలుసుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ఖాజాభాను, వాలంటీర్ శ్రీవిద్య, ఆయా సునీత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని జయశంకర్ సార్‌కు ఘన నివాళులర్పించారు.

# ఘనంగా స్త్రీనిధి డైరెక్టర్ సన్మాన కార్యక్రమం



జిల్లా సమైక్య ఆధ్వర్యంలో వేడుక సంగారెడ్డి:స్త్రీనిధి ప్రతిష్టాత్మక డైరెక్టర్ పదవికి సంగారెడ్డి జిల్లా నుండి ఎంపికై, విజయం సాధించిన ప్రతినిధిని జిల్లా సమైక్య సభ్యులు ఈరోజు ఘనంగా సన్మానించారు. ఈరోజు జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా సమైక్య సర్వసభ్య సమావేశంలో ఈ ప్రత్యేక కార్యక్రమం చోటుచేసుకుంది.జిల్లా సమైక్య సభ్యులందరూ కలిసి నూతన డైరెక్టర్ కు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికను అందజేసి తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. సంగారెడ్డి జిల్లాకు ఈ పదవి దక్కడం పట్ల జిల్లాలోని మహిళా సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా సమైక్య అధ్యక్షురాలు/ముఖ్య ప్రతినిధులు మాట్లాడుతూ... మన జిల్లాకు చెందిన మహిళా నాయకురాలు స్త్రీనిధి డైరెక్టర్ గా గెలవడం గర్వకారణమన్నారు. రాబోయే రోజుల్లో మహిళా సంఘాల బలోపేతానికి, స్త్రీనిధి రుణాల ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి నూతన డైరెక్టర్ మరింత కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.సన్మానం అందుకున్న నూతన స్త్రీనిధి డైరెక్టర్ మాట్లాడుతూ... తన గెలుపునకు సహకరించిన జిల్లా సమైక్య సభ్యులకు, మహిళా సంఘాల సోదరీమణులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ+) మహిళల సంక్షేమమే ధ్యేయంగా, స్త్రీనిధి సంస్థ ద్వారా అందే సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా క్షేత్రస్థాయికి తీసుకెళ్తానని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమైక్య కార్యవర్గ సభ్యులు, జిల్లాలోని అన్ని మండలాల సమైక్య అధ్యక్షులు ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**12వ తేదీలోపు అన్ని పనులు పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా ఆగష్టు06(మీడియా టుడే)**
ములుగు జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని,12వ తేదీ లోపు అన్ని పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు జిల్లా అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటించనున్న సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు ముఖ్య మంత్రి పర్యటన లో అధికారులు అప్రమత్తంగా ఉండి అన్ని పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు.ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పటిష్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు. పైలాన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తిచేయాలని సూచించారు. నూతన కలెక్టరేట్ కార్యాలయంలో ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్, సమావేశ మందిరం, మంత్రివర్గ గది, అదనపు కలెక్టర్ల చాంబర్ల లో అవసరమైన అన్ని సదుపాయాలతో సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆగస్టు 12వ తేదీలోపు అన్ని పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.మేడారం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నటువంటి హెలిప్యాడ్ ల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మరమ్మతులు, భద్రతా ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. వీఐపీల బస కోసం ప్రత్యేక అతిథి గృహాలను సిద్ధం చేయడంతో పాటు, ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.ముఖ్యమంత్రి మేడారం శ్రీ సమ్మక్క--సారలమ్మ వనదేవతలను దర్శించుకునే సందర్భంగా పూజా కార్యక్రమాలు, శేష వస్త్రాల సమర్పణ, ఆశీర్వచనాల ఏర్పాట్లు, ఆలయ పరిసరాల పరిశుభ్రత, అవసరమైన సౌకర్యాలను ముందుగానే పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం సందర్భంగా రెప్పపాటు కూడా విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, పార్కింగ్ తదితర సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు.వైద్య శాఖ అన్ని అత్యవసర సదుపాయాలతో సిద్ధంగా ఉండాలని, అవసరమైన మందులు, వైద్య బృందాలు, అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని సూచించారు. హెలిప్యాడ్ ప్రాంతంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది, వాహనాలు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, శాఖల మధ్య సమన్వయం లోపించకుండా చూడాలని సూచించారు. అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వర్తించి, ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సమీక్షించి, ఆగస్టు 12వ తేదీలోపు పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు సంపత్ రావు,ఆర్డీవో కృష్ణవేణి, డిఆర్ఓ రవికుమార్, ఎస్డిసి ప్రతాప్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కుషీల్ వంశీ, ఆర్డీవో కృష్ణవేణి, డి ఎస్ పి రవీందర్, జిల్లా అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పుస్తకాల పంపిణీ: ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు ( ఆగస్టు 06**
గద్వాల ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో-ఎడ్యుకేషన్) గద్వాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించిన పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, షూస్, యునిఫామ్స్ అందిస్తోంది. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని పిలుపునిచ్చారు.ప్రతిభావంతులకు సన్మానం -- దివంగత విద్యార్థికి నివాళి2025-26 విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారుఇటీవల అకాల మరణం చెందిన కళాశాల విద్యార్థి 'తరుణ్' జ్ఞాపకార్థం సభలో ఒక నిమిషం పాటు మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తరుణ్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులకు తన తరఫున ?25,000 నగదు బహుమతిగా అందిస్తానని సభముఖంగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వీరన్న సభకు అధ్యక్షత వహించగా ఇంటర్మీడియట్ విద్యాధికారి యం హృదయ రాజు ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రిన్సిపాల్, అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## హమాలీ సంఘం నూతన అధ్యక్షునికి సన్మానం



**మంథని, ఆగస్టు 06 (మీడియా టుడే):**
మంథని హమాలీ సంఘానికి జరిగిన ఎన్నికల్లో ఖానాపూర్ గ్రామానికి చెందిన నర్రా ఓదెలు అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఖానాపూర్ మాజీ సర్పంచ్ దొరగొర్ల శ్రీనివాస్ యాదవ్, అధ్యక్షుడు , ఉపాధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్నికైన సభ్యులకు శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జంజర నరేష్, శ్రావణ్, మంథని సమ్మయ్య, తదితరులు ఉన్నారు.

# జయశంకర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి

**ప్రజాస్వామ్యం, సమానత్వం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు**

**అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి - సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఆచార్య జయశంకర్‌కు ఘన నివాళులు**




**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే,ఆగస్టు 6.**
తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1934 ఆగస్టు 6న జన్మించిన ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితమంతా తెలంగాణ ప్రజల హక్కులు, స్వాభిమానం, సమాన అభివృద్ధి కోసం అంకితం చేశారని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా ఆయన అందించిన మేధోసేవ చిరస్మరణీయమని పేర్కొన్నారు.జయశంకర్ కేవలం విద్యావేత్త మాత్రమే కాకుండా గొప్ప ఆలోచనా పరుడు, సమాజ సంస్కర్త, ఉద్యమకారుడిగా చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాలను చారిత్రక, ఆర్థిక, సామాజిక కోణాల్లో విశ్లేషించి ఆధారాలతో ప్రజల ముందుంచారని చెప్పారు. ఆయన ఉద్యమం ద్వేషానికి కాదని, ప్రజాస్వామ్యం, న్యాయం, సమానత్వం సాధనకేనని వివరించారు. అందుకే తెలంగాణ ప్రజలు ఆయనను ఉద్యమ సిద్ధాంతకర్తగా గౌరవిస్తున్నారని అన్నారు.యువత జయశంకర్ బోధించిన విద్య, క్రమశిక్షణ, నైతిక విలువలు, సమాజ సేవ వంటి ఆదర్శాలను జీవితంలో ఆచరించాలని అదనపు ఎస్పీ పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.పోలీసు శాఖ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు రాజ్యాంగ విలువలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజల భాగస్వామ్యంతో శాంతియుత, సురక్షిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి పద్మావతి, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఆర్ఐ రాజశేఖర్ రెడ్డి, ఆర్ఐ డానియెల్, జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొని ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు

## అధికారుల నిర్లక్ష్యం,ప్రజల ప్రాణాన్ని,ఆరోగ్యాన్ని

# హరిస్తున్న మిల్లు పై తక్షణ చర్యలు తీసుకోవాలి

**ఎంపీడీవో కు వినతి పత్రం- ఎమ్మార్పీఎస్, జై భీమ్ అధ్యక్షులు కొత్తపల్లి రవి డిమాండ్**

**మీడియా టుడే గరిడేపల్లి ఆగస్టు 6:**
సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్లో ఉండే సునంద రైస్ ఇండస్ట్రీ అతి భారీ మిల్లు దాన్నుంచి వస్తున్న పొల్యూషన్, సౌండ్,డస్ట్, పురుగులు, వాసన ద్వారా ప్రజల ప్రాణాలకు హాని జరుగుతుందని, ప్రజల ప్రాణానికి ఆరోగ్యానికి హాని కలిగిస్తున్న మిల్లు పై తక్షణ చర్యలు తీసుకోవాలని, గరిడేపల్లి మండల ఎంఆర్పిఎస్, జై భీమ్ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ కి ప్రజావాణిలో వందమంది గ్రామ ప్రజల అభిప్రాయం మరియు సంతకాలతో, 08-06-2026 నాడు కంప్లైంట్ చేస్తే, కలెక్టర్ డిస్టిక్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డువారికి అట్టి మిల్లు పై తగు చర్యల నిమిత్తం ఎంక్వయిరీ చేసి సమస్యను పరిష్కరించాలని కోరగా, మరియు డిస్టిక్ సివిల్ సప్లై వారు 18-06-2026 న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారికి పంపించిన ఇంతవరకు సూర్యాపేట పీసీబీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ఎంక్వయిరీకి కూడా రాలేదని, ఇదే విధంగా ప్రభుత్వ అధికారులు ప్రజలపై నిర్లక్ష్యం వహిస్తే ప్రజా ఉద్యమం చేస్తామని, ప్రజల ఆరోగ్య, ప్రాణ నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని,ఈరోజు గరిడేపల్లి మండల ఎంపీడీవో గారిని మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలిసి, మిల్లు కు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలి అని, సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేయడం జరిగిందని గరిడేపల్లి మండల అధ్యక్షులు రవి పత్రికా ప్రకటనలో తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గరిడేపల్లి మండల ఎంఆర్పిఎస్ కోఆర్డినేటర్ కుర్రి



వెంకన్న, గ్రామ అధ్యక్షులు పిట్ట వెంకటేష్, నకిరేకంటి రవి, ఆలంపల్లి శేఖర్, కొత్తపల్లి పవన్, బచ్చలకూరి నాగార్జున, పిట్ట నాగరాజు, మచ్చ ఆదాం మరియు మొదలైన వారు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త

**జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు**



**ములుగు జిల్లా కలెక్టరేట్ ఆగష్టు06(మీడియా టుడే)**
ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త అని జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు అన్నారు.గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపట్టానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని, ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, డి ఆర్ ఓ రవికుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కుషిల్ వంశీ, డి పి ఆర్ ఓ రఫిక్, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, సూపరిండెంట్లు మహేష్ బాబు మంజుల, శివకుమార్, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనేఉచితసన్నబియ్యంఅందిస్తున్న ఏకైక రాష్ట్రంతెలంగాణ

**ఉచిత రేషన్బియ్యంపంపిణీని ప్రారంభించిన శ్రీనివాస రెడ్డి**

**నేలకొండపల్లి ఆగస్టు 6 మీడియా టుడే ప్రతినిధి**
నేలకొండపల్లి /కూసుమంచి : రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదలఆహార భద్రతకు పెద్దపీట వేస్తూ నాణ్యమైన సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు.ప్రతి లబ్ధిదారుడికి ప్రతినెలా 6 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యంఅందిస్తున్నామని చెప్పారు.గురువారం కూసుమంచి మండలం ఈశ్వర మాదారం గ్రామంలోని చౌకధర లదుకాణంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.తో కలిసిలబ్ధిదారులకు మూడు నెలల ఉచిత సన్న బియ్యాన్ని మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటిమాట్లాడుతూ.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యాన్ని అందిస్తున్న ఏకైక రాష్ట్రం దేశంలో తెలంగాణ మాత్రమేనని స్పష్టం చేశారు. గతంలో పంపిణీ చేసిన దొడ్డు బియ్యాన్నిప్రజలు వినియోగించకుండాలవిక్రయిం చడంలేదారీ సైక్లింగ్ అక్రమాలకు గురికావడంతో ప్రభుత్వ ధనం తీవ్రంగా వృథా అయ్యేదని గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం ఎంతో నాణ్యంగా ఉండటంతో లబ్ధిదారులే స్వయంగా వండుకుని తింటున్నారు.రేషన్ దుకాణాల్లో ఒక్క గింజ తక్కువ వచ్చినా డీలర్లను ప్రశ్నించే స్థాయికి ప్రజల్లో చైతన్యం రావడం శుభపరిణామమని మంత్రివ్యాఖ్యాని ంచారు. మారినపరిస్థితి సంతోషకరం :లబ్ధిదారులు గతంలో ఇచ్చే బియ్యాన్ని తినలేకబయట విక్రయించేవాళ్లమని, ఇప్పుడు ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యం నాణ్యత ఎంతో బాగుండటంతో ఇంట్లోనే వినియోగిస్తున్నామని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తమ కుటుంబాలకు ఎంతో లబ్ధి



చేకూరుస్తోందనిహర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రేషన్ డీలర్ వై. సైదిరెడ్డి, స్థానిక గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన న్యూ లైఫ్ పాస్టర్స్ ఫెలోషిప్ సహవాస కూడిక



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
నేలకొండపల్లి న్యూ లైఫ్ పాస్టర్స్ ఫెలోషిప్ సహవాస కూడిక పాస్టర్ జేమ్స్ దగ్గర పాస్టర్ ప్రశాంత్ అధ్యక్షత వహించి ఘనంగా జరిగించారు. ఈ ఫెలోషిప్ సహవాసంలో పాస్టర్ జేమ్స్ కుమారుడు ప్రశాంత్ బర్త్ డే ఘనంగా జరిగింది. ఈ కూడికలో అనేకమంది దైవ సేవకులు సేవకురాండ్రు పాల్గొన్నారు. దేశం కొరకు, రాష్ట్రాల కొరకు, నశించిపోతున్న ఆత్మల కొరకు దైవ సేవకులు, సేవకురాండ్రు విజ్ఞాపన ప్రార్థన చేశారు. పాస్టర్ ఆదాం క్రీస్తు బోధనలు ప్రకటించారు. దేవుడు ఏర్పాటు చేసుకున్న సేవకులు అందరూ కూడా నీతిగా , యదార్థముగా , దైవభక్తి కలిగి, దైవావేషము కలిగి క్రీస్తులో నిలబడుతూ... అనేకమంది ప్రజలను క్రీస్తు వైపు నడిపించాలని, పరలోక రాజ్యానికి వారసులుగా చేయాలని బోధించారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ ఎలియాజర్, సెక్రటరీ పాస్టర్,బిషప్ సంతోష్ రెడ్డి, ట్రెజరర్ ఎజి రత్నం , గౌరవ అధ్యక్షులు పాస్టర్ యోహాన్, తదితర సేవకులు సేవకురాండ్రు పాల్గొన్నారు.

మీడియా టుడే
శుక్రవారం, ఆగస్టు 7, 2026

# తల్లిపాలు బిడ్డకు తొలి టీకా

**ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు తొలి అడుగు**

**చెప్తా గ్రామంలో అంతర్జాతీయ తల్లిపాల దినోత్సవం ఘనంగా నిర్వహణ**

**నారాయణఖేడ్, ఆగస్టు 6:**




తల్లిపాలు శిశువుకు అత్యంత శ్రేయస్కరమైనవని, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అందించడం ద్వారా చిన్నారులు ఆరోగ్యంగా ఎదుగుతారని చెప్తా గ్రామ ఉపసర్పంచ్ పారిశెట్టి బసవరాజు అన్నారు. మండల పరిధిలోని చెప్తా గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం అంతర్జాతీయ తల్లిపాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు. తల్లిపాల ప్రాముఖ్యత, శిశువుల ఆరోగ్యంపై వాటి ప్రభావం, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. తల్లిపాలలో శిశువు ఎదుగుదలకు అవసరమైన పోషకాలు, రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు సమృద్ధిగా ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో చిన్నారులతో అవగాహన కార్యక్రమాలు, ఆటలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. అలాగే తల్లులకు పోషకాహారం, పరిశుభ్రత, శిశు సంరక్షణపై సూచనలు అందించారు. అనంతరం తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేయించి, “తల్లిపాలు -- బిడ్డకు తొలి టీకా.. ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు తొలి అడుగు” అనే సందేశంతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగయ్య స్వామి, పాఠశాల ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

**ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు.**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 06)**

తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసి, తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిలు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే శ్వాసగా, ఆశయంగా భావించి తన జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన గొప్ప యోధుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. జయశంకర్ ఉద్యమ నాయకుడిగానే కాక తెలంగాణ ఆత్మగౌరవాన్ని పరిరక్షిస్తూ రాష్ట్ర భవిష్యత్ దిశను సైద్ధాంతికంగా నిర్దేశించిన మహా మేధావి అని ప్రశంసించారు. ప్రొఫెసర్ జయశంకర్ రచనలు, ఉపన్యాసాలు, పరిశోధనలు తెలంగాణ ఉద్యమానికి మేధస్సుతో పాటు మార్గదర్శకత్వాన్ని కూడా అందించాయన్నారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాణం వెనుక ఉన్న జయశంకర్ విద్యారంగంలో చేసిన కృషి, సమానత్వం, ప్రాంతీయ న్యాయం వంటి అంశాలపై ఆయన చేసిన అధ్యయనాలు ఈ తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. కొత్తపల్లి జయశంకర్ జీవితాంతం తెలంగాణ హక్కుల కోసం పోరాడిన మహానేతలలో ప్రముఖులుగా నిలిచిపోతారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డివో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏవో మంజుల, పలువురు జిల్లా అధికారులు, నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల సాగుతో ఎల్‌నీనో సెగ నుంచి ఉపశమనం

**జిల్లా ఉద్యానపట్టు పరిశ్రమల అధికారి తీగల నాగయ్య**

**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 06**



వర్షాభావ పరిస్థితులు, ఎల్ నీనో ప్రభావంతో మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా, ఎక్కువ నీటి అవసరం ఉన్న సాంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా తక్కువ కాలపరిమితి కలిగిన కూరగాయల సాగును చేపట్టాలని ఉద్యానవన శాఖ రైతులకు సూచిస్తోంది. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల అధికారి తీగల నాగయ్య మాట్లాడుతూ.. మారుతున్న కాలగుణానికి అనుగుణంగా నీటి యాజమాన్య పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కూరగాయల సాగు చేపడితే తక్కువ నీటితోనే అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ఉద్యాన శాఖ ద్వారా లభించే సబ్సిడీలు మరియు ప్రభుత్వ ప్రోత్సాహకాలురైతులపై ఆర్థిక భారం తగ్గించడానికి మరియు కూరగాయల సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం క్రింది సబ్సిడీలను అందిస్తోంది:

**కూరగాయల విస్తరణ పథకం :-**

హైబ్రిడ్ కూరగాయల సాగును విస్తరించేందుకు ఎం.ఐ.డి.హెచ్ పథకం కింద ఎకరానికి ?9,600 చొప్పున (50% సబ్సిడీ) అందజేస్తారు. ప్లాస్టిక్ మల్చింగ్ ( ఎం ఐ డి హెచ్ ):నేలలో తేమ ఆవిరి కాకుండా కాపాడేందుకు మరియు కలుపు నివారణకు మల్చింగ్ షీట్ల కొనుగోలుపై ఎకరానికి ?8,000 చొప్పున (50% సబ్సిడీ) లభిస్తుంది. తీగ జాతి కూరగాయలకు శాశ్వత పందిళ్లు (ఆర్ కే వి వై ):సొర, కాకర, బీర వంటి తీగ జాతి కూరగాయల సాగులో నాణ్యమైన దిగుబడి పొందేందుకు వేసే శాశ్వత పందిళ్ల నిర్మాణానికి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్ కే వి వై ) కింద ఎకరానికి ?1.00 లక్ష సబ్సిడీ (50% సబ్సిడీ) అందించబడుతుంది. ఉపాధి హామీ అనుసంధానం : నూతనంగా అమల్లోకి వచ్చిన వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ ( వి.బి.జి-రామ్-జి) పథకం ద్వారా కూడా పందిళ్ల నిర్మాణం, తోటల పెంపకం మరియు ఫీల్డ్ పనులకు కూలీల వేతనం రూపంలో సబ్సిడీ / ఆర్థిక సహాయం లభిస్తుంది. టి.జి.ఎమ్.ఐ.పి ద్వారా బిందు సేద్యం పరికరాలు తెలంగాణ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్

# కరుడుగట్టిన కమ్యూనిస్టు అబ్దుల్ రహిమాన్

**-కేంద్ర ప్రభుత్వ విధా నాలను ఎండగట్టండి - ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి**

**-డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపు**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

వైరా మండల పరిధిలో గల పాలడుగు గ్రామ సిపిఎం సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్ రహిమాన్ గారి సంస్మరణ సభ సిపిఎం సీనియర్ నాయకులు వనమా చిన్న సత్యనారాయణ అధ్యక్షుడుగా జరిగింది. ముందుగా ఇటీవల అనారోగ్యంతో మరణించిన సిపిఎం సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్ రెహమాన్ గారి చిత్రపటానికి సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భూక్య వీరభద్రం మాట్లాడుతూ పాలడుగు గ్రామంలో మరియు మండలంలో పార్టీ నిర్మాణంలో అనేక ఒడు దుడుకులను అధిగమించి పార్టీని బలోపేతం చేయడంలో విశేషమైన కృషి చేసిన గరుడుగట్టిన కమ్యూనిస్టు యోధుడు రహీం గారిని ఆయన కొని యాడారు. సిపిఎం పార్టీ ఆవిర్భావం నుండి జీవితాంతం వరకు పార్టీలోనే కొనసాగిన ఉత్తమ కమ్యూనిస్టు అని ఆయన అన్నారు. పేదల, వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరిగిన అనేక పోరాటాలలో ఉద్యమాల్లో పాల్గొని సమస్యల సాధనలో ప్రజలను సమీకరించి ఉద్యమాలు నడిపారని ఆయన అన్నారు. పేద ప్రజల హక్కుల, సమస్యల సాధనకై వారు చూపిన ఆశ బాటలోనే పనిచేయడమే అబ్దుల్ రహిమాన్ గారికి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు పదిన జరిగే జైలు బరో కార్యక్రమానికి రైతులు , వ్యవసాయ కార్మికులు, సంఘటిత అసంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సంస్మరణ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ పాలడుగు గ్రామంలో సిపిఎం పార్టీని ఉన్నతంగా నిలపడంలో దివంగత షేక్ అబ్దుల్ రెహమాన్ గారి పాత్ర మరువలేనిది, ముఖ్యమైందని అన్నారు. ప్రజా సమస్యల సాధన పోరాట ఉద్యమాలలో భూస్వాములకు పేదలకు మధ్య ఘర్షణలు పేదల పక్షాలు నిలబడి పోరాటాలు చేసిన మహా నాయకుడు అని వారు అన్నారు. అబ్దుల్ రహ్మాన్ గారు అనారోగ్యతో ఆకస్మికంగా మరణించడం సిపిఎం పార్టీకి తీరని లోటు అని వారన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి ఆశయాలను ముందుకు తీసుకోవడమే సిపిఎం పార్టీ శ్రేణుల కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు దేవేంద్ర, పారుపల్లి ఝాన్సీ డివిజన్ నాయకులు తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, బాజోజు రమణ, బాణాల వెంకట్రావమ్మ, ఐద్వా నాయకురాలు తాళ్లపల్లి విజయ, శాఖ కార్యదర్శి షేక్ మజీద్ బి, షేక్ రెహనా, షేక్ సైనాబి ,కుటుంబ సభ్యులు షేక్ సుభాని, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కార్మిక రైతు కూలీ వ్యతిరేక విధానాలకుచెంపపెట్టు

## ఆగస్టు 10 జైల్ భరో



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (ఆగస్టు 06)**

బీజేపీ అనుసరిస్తున్న కార్మిక రైతాంగ, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించే పోరాటమే ఆగస్టు 10 జైల్ భరో అని, కార్మిక, రైతు సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక తెలంగాణ జన సమితి కార్యాలయంలో నిర్వహించిన, కార్మిక రైతు సంఘాల సంయుక్త సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో వ్యవసాయ రంగాన్ని కార్పొరేటికరణ చేసి, భూములను బడా పెట్టుబడిదారులకు అప్పగించే విధంగా కఠిన చట్టాలను రూపొందించిందని విమర్శించారు. రైతాంగ తీవ్ర ప్రతిఘటన పోరాటాల ద్వారా మూడు నల్ల చట్టాలను యూనియన్ ప్రభుత్వం వెనక్కు తీసుకుందని, కానీ ఇప్పుడు మళ్లీ వాటిని దొడ్డి దారిన తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. నూతన విత్తన సవరణ బిల్లు ద్వారా రైతాంగం తీవ్ర నష్టపోతున్నదని, పండించే పంటకు భరోసా ఉండదని తెలిపారు. విదేశాలతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పంద పేరుతో స్వదేశీ వ్యవసాయాన్ని పూర్తిగా నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు పార్లమెంట్ లో రైతాంగ సమస్యల గురించి చర్చించకుండా పెండింగ్ లో ఉన్న బిల్లులను ఆమోదింపజేసుకునే సమావేశంగా మార్చారని విమర్శించారు. ప్రజలకు ఉపాధిని దూరం చేసే విధంగా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్చారని, తద్వారా ఉద్దేశపూర్వకంగా దేశాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేశారని విమర్శించారు. కార్మిక వర్గ పోరాటాలకు అడ్డుకట్ట వేసేందుకు కార్మికులపై నిరంకుశత్వాన్ని కొనసాగించేందుకు తీసుకువచ్చిన కార్మిక చట్టాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించే ఈ జైల్ భరో కార్యక్రమంలో కార్మికులు,రైతులు వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ వెంకటయ్య కార్యదర్శి గోపాల్ యాదవ్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి, తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ ఆలూరు ప్రకాష్ గౌడ్, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉప్పేర్ నరసింహ వీవీ నరసింహ, తెలంగాణ ప్రజా ఫ్రంట్ శంకర ప్రభాకర్, సీనియర్ సిటిజన్ ఫోరం మోహన్ రావు, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి, జమ్మిచేడు కార్తీక్, పివైఎల్ బీరెల్లి దానయ్య, రైతాంగ సమితి జిల్లా కార్యదర్శి సత్యా రెడ్డి,నాయకులు నాగన్న, తదితరులు పాల్గొన్నారు టిఆర్ఎస్వి రాష్ట్ర కన్వీనర్ కురువపల్లయ్య మద్దతు తెలిపారు.

# మల్లాపురం కార్యదర్శి ఉపేష్ కి వినతి పత్రం

**- గొర్రెల కాపరుల సంఘం**



**ఆలేరు ఆర్సీ, మీడియా టుడే, ఆగస్టు06/**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో గొర్రెల కాపరుల సంఘం ఆధ్వర్యంలో గొర్రెల కాపరులందరూ మల్లాపురం కార్యదర్శి ఉపేష్ కి గొర్రెల గడ్డి మేపడానికి పడుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గొర్రెల కాపరులు మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో మరియు వెంచర్లలో గొర్రెల కాపరులకు గడ్డి మేపడానికి అనుమతించాలని గొర్రెల మేకల పెంపకదారులను ప్రభుత్వం గుర్తించి గుర్తింపు కార్డు ఇవ్వాలని మాకు జీవనోపాధి గొర్రెలు మేకలను పెంచడం ద్వారా వచ్చే ఆదాయంతో మా జీవనం కొనసాగిస్తామని మా జీవితాలు గొర్రెల పైనే ఆధారపడి ఉన్నాయని గత ప్రభుత్వంలో గొర్రెల కాపరులకు 5 ఎకరాల భూమి కేటాయించింది దానిలో ఉపాధి హామీ పథకం ద్వారా నర్సరీలో తుమ్మ చెట్లు పెట్టి పెంచాలని జంతు సంరక్షణ శాఖ గ్రామపంచాయతీ కమిటీ నూతనంగా ఏర్పాటు చేశారు. వారికి మా సమస్యలను వివరించి పరిష్కారం చూపాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొర్రెల కాపరులు కర్రె రాములు, మోటె అంజయ్య, గుళ్ళేని మల్లయ్య, కర్రె బీరప్ప, జెట్ట వెంకటయ్య, కర్రె పుల్లల సిద్దులు, మంగ ఐలయ్య, వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్, కురుమ సంఘం అధ్యక్షులు మోటే శేఖర్, బీసీ సంఘం నాయకులు కర్రె మధు పండు, గుళ్ళేని సిద్దులు, సుబ్బు, కర్రె రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాలఆకాంక్షలేపరమావధిగా తెలంగాణలో పాలన

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**నేలకొండపల్లి ఆగస్టు 6 మీడియా టుడే ప్రతినిధి**

నేలకొండపల్లి/కూసుమంచి మండలంలో రూ.6.74 కోట్లతోఅభివృద్ధిపనులకుశంకుస్థాపనకూసుమంచిప్రజలఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి కూసుమంచిమండలంలో ఆయనవిస్తృతంగాపర్యటించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల పురోగతే లక్ష్యంగా రూ.6.74 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధిపనులకుభూమిపూజ చేసిశంకుస్థాపనలుచేశారు. రాజుపేట బజార్ గ్రామం వద్ద ఈశ్వరమాదారం నుంచి భద్రుతండా వరకు రూ.1.76 కోట్లతో, తాళ్లగడ్డ తండా వరకు రూ.50 లక్షలతో బీటీ రోడ్ల నిర్మాణానికి మంత్రి శ్రీకారం చుట్టారు. అనంతరం చౌటుపల్లి గ్రామంలో రూ.3.20 కోట్లతో నిర్మించనున్న హైలెవెల్ వంతెనకు, లింగారం తండాలో రూ.1.28 కోట్లతో చేపట్టనున్న ఆర్అండ్‌బీ బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గతంలో తాను ఎంపీగా ఉనసమయంలో చౌటుపల్లి గ్రామాన్నిదత్తతతీసుకుని అనేకఅభివృద్ధి పనులు చేశానని, ఇప్పుడు మంత్రిగా గ్రామంలోని మిగిలిన అన్ని పనులనూ పూర్తి చేసే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లింగారం తండాలోనే రూ.5.45 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని, తండాలోవీధిదీపాల ఏర్పాటును తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా తెలంగాణలోని ప్రతీ రేషన్ కార్డుదారునికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని మంత్రి తెలిపారు. గృహ నిర్మాణ రంగానికి ప్రాధాన్యమిస్తూ తొలి విడతలో4.5లక్షలు మలివిడతలో 2.5లక్షలు హైదరాబాద్‌కు మరో లక్ష కలిపి మొత్తం 8 లక్షల ఇందిరమ్మఇ ండ్లనుమంజూరు చేశామని వెల్లడించారు. కొద్ది రోజుల్లోనే రెండో విడత ఇండ్లల బ్ధిదారుల ఎంపికప్రక్రియనుపారదర్శకంగా ప్రారంభి స్తామన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతు భరోసా నిధులను ఇప్పటికే జమ చేశామని, వరి కొనుగోళ్లలో సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నామని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో భూ రీ-సర్వే ప్రక్రియ వేగంగా జరుగు తోందని, త్వరలోనే నకిలీ పాస్‌పుస్తకాలను రద్దు చేసి, అర్హులైన ప్రతీ నిజమైన రైతుకూ న్యాయబద్ధమైన పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందడుగు వేస్తుందని పేర్కొన్నారు. రైతులతో మమేకమైన మంత్రిఅభివృద్ధి పనుల పరిశీలన అనంతరం లింగారం తండాలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్వయంగా పొలంలోకి దిగి ఎద్దుల అరక పట్టి దుక్కి దున్నారు. స్థానిక రైతులతో కలిసి ముచ్చటించి, వ్యవసాయ పరిస్థితులు, పంటల పురోగతిపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అదనపుకలెక్టర్ .పి.శ్రీనివాసరెడ్డి పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్‌రెడ్డి, డీవైఎస్‌వో సునీల్‌రెడ్డి, ఆర్అండ్‌బీ అధికారులు, ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కిట్స్ కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు అవగాహనా సదస్సు

**సాంకేతిక విద్యతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు**

**ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించే కళాశాల**

**కిట్స్ ఇంజనీరింగ్ మహిళా కళాశాల**

**విద్యార్థినిలు కళాశాల యాజమాన్యం కల్పించే సదుపాయాలు**

**సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలి**

**ఘనంగా బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం**




**కోదాడ, ఆగస్టు 06 (మీడియా టుడే)–:**
ఉన్నత విద్యా ప్రమాణాలతో కూడుకున్న సాంకేతికను విద్యను అందించే ఉమ్మడి జిల్లాలోని ఏకైక ఇంజనీరింగ్ మహిళా కళాశాల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల అని చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బీటెక్ కోర్సుతో త్వరగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందవచ్చు అన్నారు.కళాశాల నుండి బీటెక్ పూర్తి చేసిన అనేకమంది విద్యార్థులు నేడు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారన్నారు.విద్యార్థినిలు కళాశాల యాజమాన్యం కల్పించే అన్ని సదుపాయాలు సద్వినియోగం చేసుకొని, బీటెక్ మొదటి సంవత్సరం నుండే కష్ట పడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళ పల్లి గాంధీ, మాట్లాడుతూ మహిళా సాధికారత కు ప్రతీకగా కిట్స్ కళాశాల నిలుస్తుందన్నారు.విద్యార్థులు ఇష్ట పడిచదవాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాదిపతులు రమేష్, నరేశ్ రెడ్డి, స్రవంతి, శివాజీ, లక్ష్మణ్, అధ్యాపకులు విద్యార్థినులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.

# బంగారు భవిష్యత్తుకు తొలి బహుమతి తల్లిపాలు

**సూర్యాపేట జిల్లా సర్పంచుల పురం అధ్యక్షులు గుండు రామంజిగౌడ్**




**మీడియా టుడే గరిడేపల్లి ఆగస్టు6:**
మండల పరిధిలోని రాయని గూడెం గ్రామంలో అంగన్వాడి కేంద్రాలు ఒకటి మరియు రెండు కేంద్రాలలో తల్లిపాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని సర్పంచ్ గుండు రామంజిగౌడ్ చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రామాంజిగౌడ్ తల్లిపాలే బిడ్డలకు సంపూర్ణ ఆహారం అనే నినాదంతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు సర్పంచ్ రామంజిగౌడ్ మాట్లాడుతూ పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలు ఇవ్వాలి మొదటి ఆరు నెలల పాటు బిడ్డకు తల్లిపాలే సరిపోతాయి అనిమీరు ఇతర ఆహారం అవసరం లేదు అని తల్లిపాల్లో ఉండే రోగనిరోధక శక్తి బిడ్డను అనేక వ్యాధుల నుండి కాపాడుతుంది అని అన్నారు, తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యంతో పాటు అమ్మకు బిడ్డకు మధ్య అనుబంధాన్ని పెంచుతాయని ఇది ప్రకృతి ఇచ్చిన అతి పెద్ద వరమని ఆయన అన్నారు, చిన్నారులకు గుడ్లు మరియు ఇతర ఆట వస్తువులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సునీత, అంగన్వాడి టీచర్లు చంద్రకళ నాగమణి అంగన్వాడి ఆయా ఆశా వర్కర్లు పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పానుగోడు విద్యుత్ విషాదం

**చికిత్స పొందుతూ కార్మికుడు మృతి**

**లైన్ క్లియర్ లేకుండానే పనులు? అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆరోపణలు**

**మీడియా టుడే గరిడేపల్లి, ఆగస్టు 6:**



గరిడేపల్లి మండలంలోని పానుగోడు గ్రామంలో ఇటీవల విద్యుత్ మరమ్మతుల పనుల సందర్భంగా కరెంట్ షాక్‌కు గురై విద్యుత్ స్తంభం పై నుంచి కిందపడిన దిసించర్ల గ్రామానికి చెందిన ప్రైవేటు కార్మికుడు హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు సమాచారం.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితుడికి వైద్యులు ప్రాణాలు కాపాడేందుకు ఒక కాలు, ఒక చేయి తొలగించి చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోయింది. చివరకు చికిత్స పొందుతూనే ఆయన మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బాధిత కుటుంబ సభ్యుల ఆరోపణల ప్రకారం, విద్యుత్ లైన్‌కు సంబంధించిన భద్రతా నిబంధనలు పూర్తిగా పాటించకుండా పనులు చేపట్టడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, సంబంధిత లైన్‌మెన్ కారింగుల అంజయ్య నిర్లక్ష్యం కారణమని ఆరోపించారు. ఘటన జరిగినప్పటి నుంచి విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు సంబంధిత సిబ్బందిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నదని వారు పేర్కొన్నారు.ప్రైవేటు వ్యక్తులతో విద్యుత్ పనులు చేయించడం నిబంధనలకు విరుద్ధమని తెలిసినా, ఈ ఘటనపై విద్యుత్ శాఖ స్పందించకపోవడం బాధాకరమని స్థానికులు అంటున్నారు. ఒక నిండు ప్రాణం బలైపోయిన తర్వాత కూడా బాధ్యులపై చర్యలు లేకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# వ్యసనాలకు బానిసలు కాకుండా అప్రమత్తంగా ఉండాలి

**డ్రగ్స్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున అవగాహన అవసరం**

**సామాజిక సేవలో బ్రహ్మకుమారీల పాత్ర ప్రశంసనీయం -జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 06)**
మనుషుల జీవితాలను అంధకారంలోకి నెట్టేసే ఎలాంటి వ్యసనాలకు బానిసలు కాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.నషా ముక్త భారత్, మిషన్ స్పందన ఆధ్వర్యంలో గురువారం గద్వాలలోని బ్రహ్మకుమారిస్ పీస్ పార్క్ వద్ద ఉన్న అమృత్ కుంజ్ భవనంలో 10 కోట్ల వ్యసన విముక్తి ప్రతిజ్ఞల మహా ఉద్యమం ప్రారంభోత్సవ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. పిల్లలు, యువత, ఎవరైనా సరే డ్రగ్స్ మహమ్మారి భారీన పడకుండా ఇప్పటికే పోలీసు శాఖ, సంక్షేమ, తదితర శాఖల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వారికి తమ వంతుగా బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు సహకారం అందించడం ప్రశంసనీయ మన్నారు. వివిధ వ్యసనాలకు గురైన వ్యక్తులు భావోద్వేగాలను నియంత్రించుకోలేకపోతారని, ఇలాంటి వారిని తిరిగి మామూలు స్థితికి తీసుకొచ్చేందుకు ధ్యానం తోడ్పడుతుందని, అవసరమైన చికిత్స అందజేయాలన్నారు. జిల్లాలో డ్రగ్స్ ను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలోనూ పలు సందర్భాల్లో జిల్లాలోని విద్యాసంస్థలలోని విద్యార్థులకు వివిధ మంచి విషయాలపై కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయమన్నారు. యువతలో నెగిటివిటీని పోగొట్టేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదప డతాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలపై అనేక అంశాలు ఒత్తిడిని కలిగిస్తున్నాయని, సున్నిత మనస్సులపై ఇది తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉన్నందున తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉంటూ తమ పిల్లలు మంచి పౌరులుగా ఎదిగి, ఉన్నత స్థాయికి చేరుకునేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. "వికసిత భారత్ దిశగా ఒక ముందు అడుగు" నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నషా ముక్త భారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ హృదయ రాజ్, డిడబ్ల్యూఓ సునంద, డా. మోహన్ రావు, డా. లక్ష్మీకాంతమ్మ, డా.మహేందర్, బ్రహ్మకుమారిస్ గద్వాల ప్రతినిధి మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ కు రాకుండా తప్పించుకుంటున్న

# ప్రధాని మోడీ, హోమ్ మంత్రి అమిత్ షా

**ఢిల్లీ విద్యార్థులపై జరిగిన లాఠీచార్జికి ప్రధాని హోం మంత్రి బాధ్యత వహించాలి**

**యువతపై కర్కశంగా పోలీసులను ఉసిగొలిపి యువతను క్షమిస్తునని చెప్పడం సిగ్గు చేటు.**

**ఆగస్టు 10న జైల్ భరో కు కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు సన్నద్ధం కావాలి.**

**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య**




**ఆలేరు ఆర్సీ, మీడియా టుడే, ఆగస్టు 06/**
ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ 23 రోజులు శాంతియుత దీక్ష చేస్తున్న విద్యార్థులపై నిరుద్యోగులపై కేంద్ర ప్రభుత్వం పోలీసుల ముసుగులో కిరాయి గుండాలను ఉసిగొలిపి విచక్షణ రహితంగా విద్యార్థులపై లాఠీ చార్జ్ చేసింది.దీనికి హోం మంత్రి భాధ్యత వహించాలని విద్యార్థులు నిరుద్యోగులు నిరసన వ్యక్తం చేయగా ప్రధాని మోడీ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంటుకు రాకుండా తప్పించుకుంటున్నారని మీరు యువతకు విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. గురువారం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీకేజీకి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని నిరసన వ్యక్తం చేస్తున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నీట్ పేపర్ లీకేజ్ కి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్న తరుణంలో చలో పార్లమెంటు నిర్వహిస్తున్న విద్యార్థులపై విచక్షణ రహితంగా లాఠీ చార్జీలు చేశారని అమ్మాయిలు అని చూడకుండా పోలీసుల ప్రవర్తన మరింత నిరంకుశంగా ఉందని వారన్నారు. విద్యార్థులు నిరుద్యోగుల మీద పోలీసుల దాడికి ఆదేశాలు ఇచ్చి దాడికి ఆదేశాలు ఇచ్చిన వారు ఎవరు అని దేశం మొత్తం ప్రశ్నిస్తుంటే ప్రశ్నకు జవాబు ఇవ్వకుండా ముఖం చాటేస్తున్నారని వారన్నారు. అదే కాకుండా జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనను విద్యార్థులు యువత అధిక సంఖ్యలో పాల్గొనడాన్ని ప్రధాని కించపరుస్తూ యువత పోరాటాన్ని క్షమిస్తున్నానని వీడియో విడుదల చేయడం యువతను అవమానించడం తప్ప మరొకటి కాదని వారన్నారు. వెంటనే ప్రధాని హోం మంత్రి దేశ యువతకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను మరింత వేగంగా అమలు చేస్తున్నది. ఎందరో పోరాట యోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెట్టాలని చూస్తుందని ఉన్నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్ర కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులకు మతోన్మాదుల వ్యతిరేకంగా క్విట్ ఇండియా స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడుకోవాలి అని దేశవ్యాప్తంగా ఆగస్టు 10న నిర్వహిస్తున్నామని కార్మికులు వ్యవసాయ కూలీలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మద్దతు ఇస్తున్నదని తెలిపారు. అదేవిధంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కార్మికులు, వ్యవసాయ కూలీలు రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై జిల్లా వ్యాప్త కార్యక్రమాలు నిర్వహించిన ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని జిల్లా జయప్రదం కోసం కార్మికులు, వ్యవసాయ కూలీలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలి అని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు కల్లూరి మల్లేశం దాసరి పాండు జెల్లెల పెంటయ్య బూరుగు కృష్ణారెడ్డి జెల్లల పెంటయ్య గుంటోజు శ్రీనివాసాచారి జిల్లా కమిటి సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి సిర్పంగి స్వామి దయ్యాల నరసింహ మాయ కృష్ణ బొల్లు యాదగిరి ఎండి పాషా గంగాదేవి సైదులు బొడ్డుపల్లి వెంకటేష్ దోడ యాదిరెడ్డి గుండు వెంకటనర్సు గడ్డం వెంకటేష్ వనం ఉపేందర్ మద్దెపురం రాజు రాగీరు కిష్టయ్య గోషిక కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 6**
మెదక్ నియోజకవర్గం హవేలీ ఘనపూర్ మండలం రాజీపేట్ గ్రామానికి చెందిన గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు దామరంచ నారగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మెదక్ నియోజకవర్గం ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. గ్రామాభివృద్ధికి, గౌడ సంఘ బలోపేతానికి దివంగత నారగౌడ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం బాధిత కుటుంబానికి తన వంతు ఆర్థిక సహాయం అందజేసి, భవిష్యత్తులో కూడా అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కష్టకాలంలో ప్రజలతో కలిసి నిలబడటం బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతమని, బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.అదేవిధంగా, గత 15 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన తిగుళ్ల నర్సవ్వ కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి మాణిక్యరెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, మాజీ సర్పంచులు యామిరెడ్డి, చెన్నగౌడ్, లంబాడి రాములు, మాజీ ఎంపీటీసీ దుర్గారావు, నాయకులు నారాయణరెడ్డి, గోపాలరావు, రామారావు, బుజంగారావు, శ్రీహరి, గంజి నవీన్, కిరణ్ గౌడ్, సంతోష్ గౌడ్, ఆంజనేయులు, కిషన్ గౌడ్, విఠ్ఠల్, బాబాగౌడ్, కుమ్మరి విఠ్ఠల్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ జయశంకర్

# సేవలు చిరస్మరణీయం

**ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి -పటాన్ చెరులో ఘనంగా జయంతి వేడుకలు**

**విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 6 :**
తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం పటాన్చెరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నంతా అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తొలి, మలి విడత ప్రత్యేక తెలంగాణ ఉద్యమాల్లో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందిస్తూ, ప్రజల్లో చైతన్యం నింపిన మహోన్నత వ్యక్తిగా జయశంకర్ సార్ చిరస్మరణీయులని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలన్న ఆకాంక్షతో ఆయన చేసిన కృషి, త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుల్లో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రగణ్యులని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని పటాన్ చెరు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, సీనియర్ నాయకులు యాదగిరి యాదవ్, విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, అశోక్, వెంకటేష్, షకీల్, ధనరాజ్ గౌడ్, రామ్మోహన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మీడియా టుడే

శుక్రవారం, ఆగస్టు 7, 2026

## బాలాపూర్‌లో బోనాల వేడుకల్లో పాల్గొన్న KLR

### పోచమ్మతల్లిని వేడుకున్న కాంగ్రెస్ నాయకులు



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగస్టు 6 న్యూస్**

రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (KLR) ఆకాంక్షించారు. గురువారం బాలాపూర్, మల్లాపూర్ గ్రామాల్లో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ఖూ=తో పాటు దేప భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని పోచమ్మతల్లి, మహాంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖూ= మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే గ్రామదేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు. ఈ వానాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు మంచి దిగుబడులు సాధించాలని, వ్యాధులు ప్రబలకుండా ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. నాదర్‌గుల్, బడంగ్‌పేట్ డివిజన్ల పర్యటన అనంతరం బాలాపూర్ డివిజన్‌లో పర్యటించిన ఖూ= స్థానిక ప్రజలను కలిసి బోనాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ సారు జయంతి వేడుకలు



**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్ట్ 06.**

ఫ్రొఫెసర్ జయశంకర్ సర్ జయంతి వేడుకలు సూర్యాపేట లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో మాజీ మంత్రివర్యులు, స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పూలమాలలు వేసి నివాళు లర్పించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సూర్యపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పీఏ బసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్ ఉప్పల ఆనంద్, మాజీ ఎంపీపీ నేమ్మాది బిక్షం, మాజీ జడ్పీటీసీ జీడీ బిక్షం, మండల పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, నాయకులు తూడి నర్సింహారావు, అంగిరేకుల నాగార్జున, ఆకుల లవకుశ, తాహెర్ పాషా, అనిల్, జ్యోతి లింగా నాయక్, ముదిరెడ్డి అనీల్ రెడ్డి, ఆనంతుల విజయ్, మోత్కూరి సందీప్, రఫీ, శంకర్ నాయక్, అశోక్ నాయక్, సేవా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్‌కు ఘన నివాళులర్పించిన కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 6:**

తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందించి, రాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడిగా ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నారాయణ, ఎంపీడీవో క్రాంతికుమార్, ఆర్ఐ నాగరాజు, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ సార్‌కి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ఆలేరు ఆర్సీ, మీడియా టుడే, ఆగస్టు 06/**



ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ ఆశయాలను సాధించాలని, ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ప్రధాతగా కొనియాడారు. జీవితాంతం స్వరాష్ట్ట సాధన కోసం తప్పించిన తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ కి ఘనంగా నివాళులర్పించారు.

## రోడ్డు నిర్మాణం అనుమతికై సబ్ కలెక్టర్‌కు వినతి

**నారాయణఖేడ్:**

స్మశాన వాటికకు, తమ పొలాలకు రాకపోకలు సాగించేందుకు గాను అబ్బెంద-- పీర్ల తండా ప్రధాన రోడ్డు నుంచి తమ భూముల్లోంచి మట్టి రోడ్డును వేసుకునేందుకు అనుమతించాలని కోరుతూ ఖేడ్ మండలం పీర్లతండా, కింది తండాలకు చెందిన భూముల పట్టేదారులు గురువారం ఖేడ్ సబ్ కలెక్టరు ఉమాహారతి, తహసీల్దారు చంద్రశేఖర్‌లకు వినతి పత్రాలను సమర్పించారు. రోడ్డు లేకపోవడంతో తమ పొలాలకు రాకపోకలు సాగించడంతో పాటు స్మశాన వాటికకు వెళ్లడానికి అనాదిగా తీవ్ర బ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. పట్టేదారులం అందరం కలిసి మాట్లాడుకుని తమ భూముల్లోంచి మట్టి రోడ్డును వేసుకోవాలని నిర్ణయించుకున్నందున అనుమంతించాలని విజ్ఞప్తి చేశారు. రహదారి సౌకర్యం ఉంటే తమ పంట ఉత్పత్తులు రవాణా చేసుకునేందకు కూడా అనువుగా ఉంటుందని, గిరిజనుల సంక్షేమం దృష్ట్యా రోడ్డు నిర్మాణానికి అనుమతించాలని కోరారు.

# జయశంకర్ సార్ ఆశయాలు కొనసాగిద్దాం

### ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా

### ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

### బాసు హనుమంతు నాయుడు



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 06)**

గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన సిద్ధాంతకర్త, స్వయంపాలన స్వాప్నికుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్' జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి,బాసు హనుమంతు నాయుడు పూలమాలవేసి ,కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సిద్ధాంత బలం,మార్గదర్శకత్వం, త్యాగం చిరస్మరణీయమన్నారు. ఆయన చూపిన బాటలోనే తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ ముందుకు నడిపించారని, అచంచల సంకల్పం,మొక్కవోని దీక్ష,సాహసోపేత పోరాటంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. తెలంగాణ గౌరవాన్ని, సామాజిక-- రాజకీయ అస్తిత్వాన్ని, స్వాభిమానాన్ని పరిరక్షిం చుకోవడమే ప్రొఫెసర్ జయ శంకర్‌కు మనం అందించే నిజమైన ఘన నివాళి అని పునరుద్ఘాటించారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా కేసీఆర్ నాయకత్వంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిందని పేర్కొన్నారు. వ్యవసాయం, సాగునీరు, విద్యుత్, తాగునీరు, సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అన్ని రంగాల్లో విశిష్టమైన పురోగతి సాధిస్తూ, సబ్బండ వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని సకల జనుల అభ్యున్నతికి కృషి చేయడం ద్వారా ప్రొఫెసర్ జయశంకర్ కలల తెలంగాణను సాకారం చేసే దిశగా కేసీఆర్ ప్రభుత్వం పనిచేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్ చంటన్న,చీ= జగదీష్,గువ్వల గోపాల్, నరసింహులు, మోహన్ యాదవ్, చిత్తరి మంజుల రాణి కిరణ్,కమ్మరి సునీత రాము,లతా రామకృష్ణ, జి.రాఘవేంద్ర రెడ్డి కోటేష్,అల్లపాడు ప్రతాప్,కురవ పల్లయ్య చక్రీధర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు,గంజిపేట రాజు, బీచుపల్లి,మోనేష్, శ్రీరాములు,భరత్ సింహారెడ్డి,ముని రెడ్డి,డ్యామ్ శ్రీను, భాస్కర్ యాదవ్,వీరేష్ గౌడ్ రాముడు,పూడూరు రఘు నాయుడు,ఇంజన్న, మాలిక్,గాజుల కృష్ణారెడ్డి,ముని మౌర్య,వినయ్,గోవర్ధన్, నరసింహులు,గోవిందు, అంజి, వీరేష్,అల్తాఫ్, మహేందర్,ఆంజనేయులు, రవి, పరశు రాముడు, ఆసిఫ్,రంగస్వామి శ్రీనివాసులు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# బిడ్డకు.తల్లిపాలను మించిన దివ్య ఔషధం.. మరొకటి లేదు

### పోకల వెంకమ్మ అంగన్వాడీ టీచర్



**మీడియా టుడే గరిదేపల్లి ఆగస్టు6:**

తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలని పుట్టిన గంటలోపు ముర్రు ప్రాలు త్రాగించడం వలన బిడ్డలో రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడీ టీచర్ పోకల వెంకమ్మ అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఈరోజు గరిడేపల్లి మండలంలోని గానుగబండ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డకు ఆరు నెలలు వయస్సు పూర్తయ్యేంతవరకు కూడా కేవలం తల్లిపాలను మాత్రమే త్రాగించాలని దాని వలన బిడ్డకు మరియు తల్లికి ఆరోగ్యపరంగా కలిగే లాభాలను ఆమె గర్భిణీ బాలింతలకు వివరించారు. బిడ్డ కడుపులో ఉండగా తల్లి ఆకుకూరలు కూరగాయలు ఎక్కువగా తింటే, తల్లి ఆరోగ్యంగా ఉండటంతో పాటు కడుపులోని బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటారని ఆమె అన్నారు.ప్రతి తల్లి కూడా తన బిడ్డకు ఆరు నెలల వయసు వచ్చేంతవరకు కేవలం తల్లి పాలను మాత్రమే త్రాగించాలని, ఆ విధంగా బిడ్డకు తల్లిపాలను త్రాగిస్తే, బిడ్డ ఆరోగ్యంగా ఉండటం తో పాటు,తల్లీ బిడ్డల మధ్య కూడా ఆప్యాయత అనురాగాలు, మమతానుబంధాలు పెరుగుతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ పోకల వెంకమ్మ, అమరారపు సత్యవతి, తాళ్ళ అనిత,ఆయాలు గోవిందమ్మ,నాగమణి, మరియు గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

# పునరావాస గ్రామాల్లో పూర్తిస్థాయిలో వసతులు

### నిర్వాసితులందరికీ ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి కృషి -సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే.

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 06)**



ర్యాలంపాడు, చిన్నోనిపల్లి, నాగర్ దొడ్డి పునరావాస గ్రామాల్లోని ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను పూర్తిస్థాయిలో కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఆర్ అండ్ ఆర్ కేంద్రాల్లో సదుపాయాలపై కలెక్టర్, ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పునరావాస గ్రామాల్లో నిర్వాసితులందరూ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు సహకారం అందిస్తామన్నారు. ర్యాలంపాడు ఆర్ అండ్ ఆర్ గ్రామంలో ఇండ్ల నిర్మాణానికి ఇంకా 5 ఎకరాల భూమిని సేకరించడం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్లాట్లను మంజూరు చేస్తామన్నారు. ఆయా పునరావాస గ్రామాల్లో అంతర్గత రహదారులు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు తాగునీరు, విద్యుత్, తదితర మౌలిక సదుపాయాలన్నీ కల్పించడం జరుగుతుందన్నారు. పాఠశాలల భవన నిర్మాణాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఆలయాల నిర్మాణం, ఇతర పనులన్నింటినీ వేగవంతం చేసి నిర్వాసిత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున వరద నీరు వస్తుండడంతో జూరాల కుడి కాలువ పరిధిలో ఆయకట్టు రైతులు వరి సాగు చేస్తే పంట చేతికొచ్చే వరకు నీటి విడుదల విషయంలో, చివరి డిస్ట్రిబ్యూటరీతో పాటు ఆర్డీఎస్ లింక్ కాలువలకు నీళ్లు అందించే విషయంపై నీటి పారుదల శాఖ అధికారులు స్పష్టత ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు సూచించడం జరిగిందని కలెక్టర్ తెలియజేశారు. నీటిపారుదల శాఖ ఎస్ఈ కేశవరావు స్పందిస్తూ రైతులు వరి సాగు చేయడం, పంటలు చేతికొచ్చే వరకు నీటి లభ్యత ఆధారంగా కాలువలకు నీటిని విడుదల చేసే అంశాన్ని రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే ప్రకటన విడుదల చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్డిఓ శ్రీనివాసరావు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, సర్వే ఏడి నూకరాజు, ఇతర ఇరిగేషన్ అధికారులు, సంబంధిత మండలాల తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను భావితరాలకు చాటాలి

### డీఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 6**



తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను భావితరాలకు చాటాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) అంబదాస్ రాజేశ్వర్ అన్నారు. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డీఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఆర్డీఓ పీడీ శ్రీనివాసరావు, ఇతర జిల్లా అధికారులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలు, భావజాలం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు, అధికారులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి ఉపేందర్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని కలిసిన రాజరాజేశ్వరి కాలనీవాసులు



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 6:**

రాజరాజేశ్వరి కాలనీలో రోడ్లు , కో లివింగ్స్ హాస్టల్ , సూట్ రూమ్స్ మొదలగు వాటిపై కంప్లైంట్ చేయడానికి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ని కలవడం జరిగింది.

ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కాలనీ సమస్యల మీద అనుకూలంగా స్పందించి జిహెచ్ఎంసి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమస్యలను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజరాజేశ్వరి కాలనీ ప్రెసిడెంట్ విజయ్ కృష్ణ , జనరల్ సెక్రెటరీ కొల్లూరు మధు ముదిరాజ్, సెక్రటరీ శ్రీకాంత్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ లు రమణ , సంతోష్, అసోసియేషన్ మెంబర్స్ నరసింహ , వివి రావు , వెంకటేష్, నీలం విక్రమ్ ముదిరాజ్, మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్లో ప్రొఫెసర్ జయశంకర్‌కి ఘన నివాళులు



**సైబరాబాద్ మీడియా టుడే న్యూస్ ఆగస్టు 6:**
ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా నేడు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ ఐపీఎస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం చేసిన కృషి, ఆయన సిద్ధాంతాలు, ప్రజల పట్ల ఉన్న అంకితభావం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

# ఎస్సీ కాలనీలో చెత్త తొలగింపు

## సర్పంచ్ సుష్మారెడ్డి చొరవ



**భైంసా ఆగస్టు 06 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
భైంసా మండలం దేగాం గ్రామంలోని ఎస్సీ కాలనీలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని గ్రామ సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లతో గురువారం శుభ్రం చేయించారు. కాలనీలో రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి మాట్లాడుతూ, రోడ్ల పక్కన ఎవరూ చెత్త వేయవద్దని గ్రామస్థులకు సూచించారు. చెత్త వేయడం వల్ల పందులు సంచరించి అపరిశుభ్ర వాతావరణం ఏర్పడుతుందని, వర్షాకాలంలో దోమలు పెరిగి సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ఇంటి వద్దకు వచ్చినప్పుడు అందులోనే వేయాలని సూచించారు. గ్రామ పరిశుభ్రతకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పరిశుభ్రమైన గ్రామం ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, మల్టీ పర్పస్ వర్కర్లు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ఎస్సీ హాస్టళ్లపై సుడిగాలి పర్యటన చేపట్టాలి: యూఎస్ఎఫ్ఐ


**వెల్మకన్నె ఎస్సీ హాస్టల్‌కు శాశ్వత వార్డెన్‌ను నియమించాలి: తాటికొండ రవి**



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 6**
మెదక్ జిల్లాలోని ఎస్సీ హాస్టళ్లలో విద్యార్థులు తీవ్ర సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి ఆరోపించారు. ఈ సందర్భంగా యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జగన్ ఆధ్వర్యంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిణి సింధుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాటికొండ రవి, జగన్ మాట్లాడుతూ జిల్లాలోని పలువురు ఎస్సీ హాస్టళ్లలో వార్డెన్లు సమయపాలన పాటించడం లేదని విమర్శించారు. హాస్టళ్లలో పరిశుభ్రమైన వాష్‌రూమ్‌లు లేకపోవడం, తాగునీటి సౌకర్యం సరిగా లేకపోవడం, కిటికీలకు దోమతెరలు లేకపోవడంతో విద్యార్థులు దోమల బెడదతో పాటు విషజ్వరాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. అలాగే బాత్రూమ్‌లకు తలుపులు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని, కొందరు హాస్టల్‌ను వదిలి ఇంటికి వెళ్లాలనే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. సమస్యలపై పలుమార్లు వార్డెన్ల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. కౌడిపల్లి మండలం వెల్మకన్నె ఎస్సీ హాస్టల్‌కు శాశ్వత వార్డెన్‌ను వెంటనే నియమించాలని, ప్రస్తుతం ఇన్‌చార్జిగా ఉన్న జయరాజ్పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాలోని అన్ని ఎస్సీ హాస్టళ్లపై ఉన్నతాధికారులు సుడిగాలి పర్యటన చేపట్టి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించని వార్డెన్లపై కఠిన చర్యలు తీసుకొని అవసరమైతే సస్పెండ్ చేయాలని యూఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు అజయ్ పాల్గొన్నారు.

# తెలంగాణ కు ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు శాశ్వత స్ఫూర్తి దాయకంగా తీసుకోవాలి!

**భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే ఆగస్టు 06:**
భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాల వేసిఘనంగానివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ సిద్ధాంతకర్తగా, తెలంగాణ ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడిగా చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆయన ఆశయాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణరాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సేవలను గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం భూపాలపల్లి జిల్లాను "జయశంకర్ భూపాలపల్లి జిల్లా"గా నామకరణం చేసిందని, అలాగే ప్రతి సంవత్సరం ఆగస్టు 6న రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా ఆయన జయంతి వేడుకలను నిర్వహించడం ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు. జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా అడిషనల్ కలెక్టర్లు అశోక్, విజయలక్ష్మి, జిల్లా అధికారులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, మున్సిపల్ ఛైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, మున్సిపల్ కమిషనర్ ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**పారదర్శక రెవెన్యూ పాలనకు అధికారులు కట్టుబడి పనిచేయాలి**

**విద్యార్థినుల సంక్షేమం, కేజీబీవీల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి**

**పెద్ద శంకరంపేట మండలంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ విస్తృత పర్యటన**



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 6**
మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలంలో గురువారం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ విస్తృతంగా పర్యటించి భూభారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, పారదర్శక రెవెన్యూ పాలన, కేజీబీవీలలో విద్యార్థినుల సంక్షేమం, పరిశుభ్రత తదితర అంశాలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. మొదట తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి, రెవెన్యూ సదస్సులు, మీ సేవ ద్వారా వచ్చిన పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూభారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. తదుపరి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) సందర్శించిన కలెక్టర్ పాఠశాలలోని వంటశాల, తాగునీటి సౌకర్యాలు, తరగతి గదులు, మరుగుదొడ్లు, పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలపై అధికారులను ప్రశ్నించారు. విద్యార్థినులతో ఆత్మీయంగా ముచ్చటించిన కలెక్టర్, వారికి అందుతున్న విద్య, వసతి, ఆహారం, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు అధికా రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పాఠశాలల్లో పరిశుభ్రత, ఆహార నాణ్యత, విద్యార్థినుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. తరగతి గదుల్లో విద్యార్థినుల ప్రతిభను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, నిర్దేశిత మెనూ ప్రకారం పోషకాహారాన్ని సకాలంలో అందించాలని సూచించారు. అనంతరం బుజ్రాన్‌పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటి, నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి వద్ద ఏర్పాటు చేస్తున్న ఇంకుడు గుంతకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేసి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసి లబ్ధిదారుల సొంతింటి కలను త్వరగా సాకారం చేయాలని సూచించిన కలెక్టర్, ఇంకుడు గుంతల నిర్మాణం ద్వారా భూగర్భ జలాల మట్టం పెరుగుతుందని, వాటి ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నారాయణ, ఎంపీడీవో క్రాంతికుమార్, కస్తూర్బా గాంధీ విద్యాలయం ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**విద్యార్థుల హాజరు, బోధన, మౌలిక వసతులు, పాఠశాల నిర్వహణపై కలెక్టర్ ఆరా**

**విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని సూచన.**



**మీడియా టుడే లింగాల (ఆగస్టు 6):**
నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని లింగాల మండలం అప్పాయిపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్య, వసతులు, బోధన నాణ్యత, హాజరు శాతం, పరిశుభ్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తనిఖీలో భాగంగా ముందుగా పాఠశాల హాజరు నమోదును పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల హాజరు శాతం, ఉపాధ్యాయుల హాజరు వివరాలను తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని, విద్యార్థుల హాజరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ పూర్తి అంకితభావంతో బోధన నిర్వహించాలని, విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని పెంపొందించేలా బోధనా విధానాలను అమలు చేయాలని సూచించారు. అనంతరం తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యాభ్యాసం, పాఠాల అవగాహన, పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం పెంపొందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పాఠశాలలోని మౌలిక వసతులు, తరగతి గదుల పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, వసతి గృహం, భోజనశాల నిర్వహణ, పరిసరాల పారిశుద్ధ్యం వంటి అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతి సౌకర్యం నాణ్యతతో అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాఠశాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలని స్పష్టం చేశారు. గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఆ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా విద్యా ప్రమాణాల పెంపు, మెరుగైన ఫలితాల సాధన, సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట గ్రామ సర్పంచ్ విజయకృష్ణ, పంచాయతీ కార్యదర్శి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# సాంకేతికతే సమర్థ పోలీసింగ్‌కు బలమైన ఆయుధం

**ప్రతి పోలీసు అధికారి అందిపుచ్చుకోవాలి: డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్.,**

**వార్షిక తనిఖీల్లో భాగంగా శాంతినగర్ సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌లో సమగ్ర తనిఖీ**

**రికార్డులు, దర్యాప్తు ప్రమాణాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక సమీక్ష.. సిబ్బందితో ముఖాముఖి సమావేశం**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (ఆగస్టు 06)**
ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నాణ్యమైన పోలీసు సేవలు అందించడంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తోందని జోగులాంబ జోన్ డీఐజీ శ్రీ ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్., అన్నారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమ నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకుంటూ ప్రజా సేవలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా డీఐజీ శాంతినగర్ సర్కిల్ కార్యాలయం మరియు శాంతినగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సమగ్ర తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు సమక్షంలో గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. ముందుగా శాంతినగర్ పోలీస్ స్టేషన్‌లో ఆవరణ పరిశుభ్రత, స్టేషన్ రికార్డులు, సిబ్బంది బ్యారక్స్, కిట్ ఆర్టికల్స్, స్వాధీనం చేసుకున్న వాహనాలు, కేసు ఆస్తుల నిర్వహణ, రిసెప్షన్ విధానం, బీట్ వ్యవస్థ, రౌడీ, హిస్టరీ షీటర్ల పర్యవేక్షణను పరిశీలి ంచారు. ప్రతి ఫిర్యాదును వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు, ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆస్తి సంబంధిత నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి పగలు, రాత్రి బీట్‌లను మరింత సమర్థంగా నిర్వహించాలని, పోర్టబుల్ ఫింగర్‌ప్రింట్ పరికరాలు, సీసీ కెమెరాల వినియోగాన్ని విస్తృతం చేసి నేరాల నియంత్రణను బలోపేతం చేయాలని ఆదేశించారు. గ్రామ పోలీసు అధికారులు తమ పరిధిలోని గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని సూచించారు. సీసీటీఎన్ఎస్-2.0, ఈ-సాక్ష్య, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్ సీఈఐఆర్, సైబర్ క్రైమ్ పోర్టల్, టెక్‌డాటం, దర్పణ్, సీడీఆర్, బాడీ వోర్న్ కెమెరాలు, డ్రోన్ టెక్నాలజీ వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలపై ప్రతి పోలీసు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని పేర్కొన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక వనరులను సమర్థంగా వినియోగిస్తే నేరాల నియంత్రణ, దర్యాప్తు, ప్రజా సేవలు మరింత వేగవంతం అవుతాయని చెప్పారు. స్టేషన్ రికార్డుల్లో పెండింగ్ లేకుండా నిర్వహించాలని, వర్టికల్ వారీగా బాధ్యతలు అప్పగించాలని, విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేస్తూ వాహనాల తనిఖీలు, డయల్-112 కాల్స్‌కు తక్షణ స్పందన, బ్లూ కోల్ట్స్ పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రోడ్డు భద్రత, సైబర్ నేరాల నివారణపై పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించిన డీఐజీ వారి విధ్యుక్తతలు, విధి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందరూ ఒక కుటుంబ సభ్యుల్లా ఐకమత్యంతో పనిచేయాలని, ప్రజల్లో పోలీస్ శాఖపై మరింత విశ్వాసం పెరిగేలా ప్రవర్తించాలని సూచించారు. వ్యక్తిగత జీవితం, విధి నిర్వహణ మధ్య సమతుల్యత పాటిస్తూ పోలీస్ యూనిఫామ్‌కు ఉన్న గౌరవాన్ని నిలబెట్టేలా ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. శాంతినగర్ సర్కిల్ కార్యాలయంలో కేసుల పర్యవేక్షణ విధానం, పరిపాలనా వ్యవస్థ, కార్యాలయ రికార్డులు, పెండింగ్ అంశాలు, నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. దర్యాప్తు నాణ్యతను మరింత మెరుగుపరిచేలా రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ, ప్రతి కేసు పురోగతిని నిరంతరం సమీక్షించాలని అధికారులకు సూచించార ు. శాంతినగర్ సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ, పరిపాలనా వ్యవస్థ, సాంకేతిక వనరుల వినియోగం, సిబ్బంది పనితీరుపై డీఐజీ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తనిఖీల్లో జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు శాంతినగర్ సి.ఐ. శంకర్, ఎస్.ఐ. నాగశేఖర్ రెడ్డి, శాంతినగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ గ్రౌండ్ కింద పదవీ విరమణ చేసినా కుమారుడికి ఉద్యోగం ఇవ్వలేదు

**ఆర్టీసీ మాజీ ఉద్యోగి ఆవేదన -ఏడాది గడిచినా నియామకం జరగలేదని విన్నపం**

**- మంత్రి పొన్నం ప్రభాకర్, అధికారులకు వినతి**



**నారాయణఖేడ్:** మెడికల్ గ్రౌండ్ కింద స్వచ్ఛంద పదవీ విరమణ పొందినప్పటికీ తన కుమారుడికి ఇప్పటి వరకు ఉద్యోగం కల్పించలేదని నారాయణఖేడ్ ఆర్టీసీ డిపోలో స్టేషన్ మేనేజర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన దండు పాండు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో మెడికల్ గ్రౌండ్ కింద కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలంటే ఉద్యోగికి కనీసం ఐదేళ్ల సర్వీస్ మిగిలి ఉండాలనే నిబంధన ఉండేదని, అనంతరం అప్పటి ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆ నిబంధనను మూడు సంవత్సరాలకు తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. దీంతో తనకు మూడేళ్ల సర్వీస్ మిగిలి ఉండగానే గత ఏడాది మెడికల్ గ్రౌండ్ కింద స్వచ్ఛంద పదవీ విరమణ పొందినట్లు చెప్పారు. అయితే పదవీ విరమణ చేసి ఏడాది గడిచినా తన కుమారుడికి ఇప్పటికీ ఉద్యోగం రాలేదని, దీంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పలుమార్లు సంబంధిత ఆర్టీసీ అధికారులతో పాటు ఎంపీ సురేష్‌కుమార్ షెట్కార్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రాలు అందజేసినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు మానవతా దృక్పథంతో స్పందించి, నిబంధనల ప్రకారం తన కుమారుడికి ఉద్యోగం కల్పించి తమ కుటుంబానికి న్యాయం చేయాలని దండు పాండు విజ్ఞప్తి చేశారు.

మీడియా టుడే

శుక్రవారం, ఆగస్టు 7, 2026

# నష్టాలు తగ్గించుకోవాలంటే ఆరుతడి పంటలే మేలు

## మండల వ్యవసాయ అధికారి



**మర్కూక్ ఆగష్టు 06మీడియా టూ డే**

సిద్దిపేట జిల్లా మార్కూక్ మండలం చేబర్తి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి రాము వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు రైతులతో కలిసి కంది పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుత ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు అధిక నీటి అవసరమయ్యే వరి పంటకు బదులుగా కంది, పెసర, మినుము, జొన్న, సజ్జ, మొక్కజొన్న వంటి ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని సూచించారు. అలాగే కంది పంటలో ప్రారంభ దశలో కలుపు నివారణ సమతుల్య ఎరువుల వినియోగం పురుగు తెగుళ్లను ఎప్పటికప్పుడు గమనించి వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు వివరించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా రైతులు మెరుగైన దిగుబడులు, స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సేవలు చిరస్మరణీయం

## మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్



**మంథని ఆగస్టు 06:(మీడియా టుడే):**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం అంకితభావంతో కృషి చేశారని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ఆయన చూపిన దారి, ఆయన ఆలోచనలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతి, ప్రజా సంక్షేమం కోసం ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, ప్రజాసేవలో ఉన్న అధికారులు, ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్ , నాయకులు ఆకుల కిరణ్, లైశెట్టి రాజు, కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులు, ఉపసర్పంచ్ లు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘనంగా నివాళులర్పించారు.

# పాపన్నపేట మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా పోతే దారి మహిపాల్ ను ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా సుంకరి కృష్ణ, కోశాధికారిగా టప్ప రాములు,

**మెదక్ జిల్లామీడియా టుడే ఆగస్టు 6**





ఉపాధ్యక్షులుగా ఆకుల రంగంపేట శ్రీనివాస్, సుంకరి హరీష్, కార్యవర్గ సభ్యులుగా ఆకుల శ్రీనివాస్, సుధాకర్, పోతేదారి మల్లన్న, దుర్గాప్రసాద్, దోసని పెద్ద సంగన్న, సుంకరి కిష్టయ్యలను ఎన్నుకున్నారు. దీంతోపాటు యువజన సంఘాన్ని సైతం ఏకగ్రీవంగా ఎన్నుకోగా.. అధ్యక్షులుగా నాయికోటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఆకుల అభిరామ్, ఉపాధ్యక్షులుగా సుంకరి సతీష్, అజయ్, కార్యవర్గ సభ్యులుగా ఆంజనేయులు, అనిల్ కుమార్, నితిన్, టప్ప కృష్ణ, రమేష్, దుర్గాప్రసాద్, ఆకాష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం





**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ ఆగస్టు 6**

తెలంగాణసిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని చిన్నంబావి మండల కేంద్రంలోని మండల పరిషత్‌కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎంపీడీఓ ఆదర్శ గౌడ్ పూలమాల వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా జీవితకాలం కృషి చేశారని తెలిపారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు, మేధావులను ఒక్కతాటిపైకి తీసుకురావడంలో జయశంకర్ కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ రామస్వామి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, వెంకటస్వామి, కంప్యూటర్ ఆపరేటర్ సంపంగి, ఈశ్వర్, నరేష్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్--2027

## ఉచిత లాంగ్ టర్మ్ కోచింగ్ దరఖాస్తుకు చివరి తేదీ 07 ఆగస్టు

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 6**

మెదక్ జిల్లాకు చెందిన డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు బీసీ స్టడీ సర్కిల్, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించే యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్-కమ్-మెయిన్స్)--2027 ఉచిత లాంగ్ టర్మ్ కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కె. ఉపేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ 07-08-2026 అని పేర్కొన్నారు. ఈ కోచింగ్‌కు మొత్తం 150 మంది అభ్యర్థులకు ప్రవేశం కల్పించనున్నారు. వీరిలో 100 మందిని ఆన్‌లైన్ స్క్రీనింగ్ పరీక్ష ద్వారా ఎంపిక చేయగా, గతంలో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ ఉత్తీర్ణులైన 50 మంది అర్హులైన అభ్యర్థులకు స్క్రీనింగ్ పరీక్ష లేకుండానే నేరుగా ప్రవేశం కల్పించబడుతుంది.

**ఎంపికైన అభ్యర్థులకు కల్పించే సౌకర్యాలు**

- నెలకు రూ.5,000 స్టైపెండ్ (హాజరు నిబంధనలకు లోబడి)- ఒకసారి రూ.5,000 పుస్తక నిధి- గ్రంథాలయ సౌకర్యం- విషయ నిపుణులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన- సబ్జెక్ట్ వారీగా పరీక్షలు, మూల్యాంకనం మరియు మెరుగుదల సూచనలు

**అర్హతలు**

- గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.- ఉద్యోగంలో ఉండకూడదు.- ఇతర విద్యా కోర్సులు అభ్యసిస్తూ ఉండకూడదు.- ఇతర ప్రభుత్వ సంక్షేమ శాఖల ద్వారా ఇలాంటి ఉచిత కోచింగ్ పొందకూడదు.- యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్--2027 నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగి ఉండాలి.- కుటుంబ వార్షిక ఆదాయం:
  - గ్రామీణ ప్రాంతం: రూ.1.50 లక్షలలోపు - పట్టణ ప్రాంతం: రూ.2.00 లక్షలలోపు

**ముఖ్యమైన తేదీలు**

- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 07-08-2026- హాల్ టికెట్ల డౌన్‌లోడ్: 13-08-2026 నుంచి- స్క్రీనింగ్ పరీక్ష: 16-08-2026- ఫలితాల ప్రకటన: 19-08-2026- ధ్రువపత్రాల పరిశీలన: 21-08-2026 నుంచి- తరగతుల ప్రారంభం: 24-08-2026అర్హులైన మెదక్ జిల్లా అభ్యర్థులు 07-08-2026 లోపు www.tgbcstudy circle.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సూచించారు. మరిన్ని వివరాలకు 08455-277015, 9494390803 ఫోన్ నంబర్లను లేదా బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయం, వెలుగు ఆఫీస్ క్యాంపస్, బైపాస్ రోడ్, సంగారెడ్డిను కార్యాలయ వేళల్లో సంప్రదించవచ్చని తెలిపారు.

## పట్టాలు,పాస్ బుక్కులు ఉన్న పాత అగ్రిమెంట్లను పట్టుకొని

# వ్యవసాయ భూమి మాదింటున్న వైనం

### చిన్న యూట్యూబ్ మీడియా ఛానల్ పట్టుకొని అసత్య ప్రచారాలు,ఆరోపణలు

### పట్టాదారులను పరువు నష్టానికి గురి చేయడం మానసిక,ఆర్థిక ఇబ్బందులు పెట్టడం



**మునగాల :- ఆగస్టు 6 (మీడియా టుడే )**

మునగాల మండల పరిధిలోని నరసింహపురం గ్రామ ఆకుపాముల రెవెన్యూలో ఎన్ హెచ్ 65 రోడ్ కు దగ్గర్లో ఉన్నటువంటి 137,591 సర్వే నెంబర్లు గల భూమి తమ పూర్వీకులు అయినా కారంగుల కాశయ్య నుండి వారి వారసులైనటువంటి కారంగుల రామయ్య, వీరయ్య వెంకటనారాయణ లక్ష్మయ్య లకు వారసత్వంగా సంక్రమించింది అట్టి భూమిని భగత్ కాలేజ్ చైర్మన్ అండ్ కరస్పాండెంట్ పందిరి నాగిరెడ్డికి వాళ్లు 2010-11లో మంచి ధరకు విక్రయించారు భూమిని అమ్ముకుని ఎన్నో చేతులు మారి ప్రస్తుత పట్టా రైతులకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పాస్ పుస్తకాలు ఉండి వారు ఆ వ్యవసాయ భూమిపై రుణాలు తీసుకుని వ్యవసాయ యంత్రాలు కొనుగోలు చేసి బ్యాంకులకు, ఫైనాన్స్ కంపెనీలకు అసలు, వడ్డీలు చెల్లిస్తున్నారు. ఎప్పటివో 1955 లోని ఉన్నటువంటి అగ్రిమెంట్ కాగితాలు ఇప్పుడు వెలికి తీసుకొని ఆ కాగితాలను చూపిస్తూ కారంగుల బిక్షమయ్య, కారంగుల వెంకమ్మ ఆ భూమి మా సొంతం అది మా భూమి అని ప్రతి ఒక్క దగ్గరకు తిరుగుతూ ఉన్నారు చూసినటువంటి అధికారులైనా ఆర్డీవో, ఎంఆర్ఓ, ఆర్ ఐ, సర్వేయర్లు సైతం ఆ భూమిపై మీకు ఎటువంటి హక్కు లేదు అది రికార్డులలో మీ పేరులో లేదు అని తెలియపరిచిన వారి మాటలను లెక్కచేయకుండా పోలీస్ స్టేషన్లకు, ఎమ్మార్వో ఆఫీస్ లకు, కలెక్టరేట్లకు తిరుగుతూ కేసులు పెడుతూ కోర్టు చుట్టూ తిప్పిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు కోర్టు సైతం తీర్పు ఇచ్చిన ఆ తీర్పు లెక్క చేయకుండా ఆ వ్యవసాయ భూమిలో ఏ పనులు చేసుకున్న అడ్డగిస్తున్నారు ఎటువంటి పాస్ పుస్తకం కానీ ఈసీ, పానిసహకల్ గాని లేకుండా ఉండి భూమి మాత్రం మాదే అని రాజ్యమాడుతూ అధికంగా భూమిపై ఉన్నటువంటి హక్కుదారున్ని అతనికి ఉన్నటువంటి పేరు ప్రతిష్టలను మరియు రాజకీయ ఎదుగుదలను బదలం చేయాలని ఉద్దేశంతో కొందరి రాజకీయవేత్తల సపోర్ట్ తీసుకుని చిన్న యూట్యూబ్ మీడియా ఛానల్ల సపోర్టుతో అసభ్యకర పదజాలంతో దూషిస్తూ ఈ వివాదానికి సంబంధించి ఎటువంటి సంబంధం లేనటువంటి స్థానిక ఎమ్మెల్యేను ఈ సమస్యలోకి ఇన్వాల్వ్ చేస్తూ సదరు రైతులను ఇబ్బందులు పెడుతూ మానసికంగా ఆర్థికంగా వేధింపులకు గురి చేస్తున్నారు భూమి మాదింటూ కేసు పెడుతున్న వారు వేసిన ప్రతి కేసులోనూ ఓటమిపాలవుతున్నారు ప్రతి కోర్టు తీర్పు పట్టాదారులకే అనుకూలంగా వచ్చినా కూడా ఆ భూమిపై ఆశతో వేసిన పంటలను బోర్లను నాశనం చేస్తూ అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ సదర్ యాజమాని వాపోతున్నారు

# తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి

### ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు కొనసాగిద్దాం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్



**భూపాలపల్లి/ మీడియా టుడే ఆగస్టు 06**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ సిద్ధాంతకర్త, మహామేధావి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బట్టు కరుణాకర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంతపరమైన దిశానిర్దేశం చేసి ఉద్యమానికి మేధోబలాన్ని అందించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వాభిమానం, సామాజిక న్యాయం కోసం ఆయన జీవితాంతం చేసిన కృషి, త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. జయశంకర్ కలలు కన్న ప్రజల తెలంగాణను నిర్మించడమే ఆయనకు అందించే గొప్ప నివాళి అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను, జయశంకర్ సార్ ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. యువత ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొంది సమాజాభివృద్ధి, ప్రజాసేవ కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు చల్లూరి మధు, వెంకీ యాదవ్, దాట్ల శ్రీను, బుచ్చయ్య, విజయ్, బౌత్ రమేష్, రాజేష్, పట్టణ కాంగ్రెస్ నాయకులు మాకోటి శ్వేత, ప్రభాకర్, కురిమిళ్ల శ్రీను, బొడ్డు రేణుక, పద్మ, అశోక్, సహదేవ్, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్, అనుబంధ విభాగాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు

# అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించి ముం దస్తు ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేడుకల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా ప్రతి అంశాన్ని క్రమబద్ధంగా అమలు చేయాలని సూచించారు. వేడుకలలో ప్రతి కార్యక్రమం 'మినిట్ టు మినిట్' ప్రణాళిక ప్రకారం ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలనుప్రతిబింబించేలా శాఖల వారీగా స్టాళ్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలునిర్వహించాలని డీఈఓ, ఎస్సి,ఎస్టీ,బిసి, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు,అధికారులు, విద్యార్థులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా షామియానాలు,నిరంతర విద్యుత్ సరఫరా,మంచినీరు, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రాంగణంలో అత్యవసర వైద్య సేవల కోసం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. అగ్నిమాపక వాహనాలనుసిద్ధంగాఉంచాలని సూచించారువివిధ శాఖల ద్వారా లబ్ధిదారులకు అందించే సంక్షేమ ఫలాల పంపిణీకి సంబంధించిన జాబితాను సిద్ధం చేయాలని అన్నారు. వేడుకలకు ఆహ్వాన పత్రికలను సకాలంలో పంపిణీ చేయాలని సూచించారు. వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను ప్రారంభం నుంచి ముగింపు వరకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తయ్యేలా చూడాలని ఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్ఓ వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, సింగరేణి జిఎం రాజేశ్వర రెడ్డి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ లక్ష్యం

### సామిడి గోపాల్ రెడ్డి



**బాలాపూర్ (మీడియాటుడే న్యూస్ ) ఆగస్టు 06 న్యూస్**

ప్రశాంతి హిల్స్ డివిజన్-58 పరిధిలోని 28వ వార్డు శివసాయి నగర్ కాలనీలో అధ్యక్షుడు పప్పు శ్యామ్ మరియు కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమంలో టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యుడు సామిడి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తాము ఎదుర్కొంటున్న పలు స్థానిక సమస్యలను సామిడి గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను శ్రద్ధగా విన్న ఆయన, సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని, శివసాయి నగర్‌ను సమస్యలు లేని కాలనీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుమ్మల రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చరణ్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షుడు అకిటి దీక్షిత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధరావత్ స్వామి నాయక్, నక్క బాలకృష్ణ, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ వరికుప్పల శివ, గడివేముల కృష్ణ, మట్ట సత్యనారాయణ, సార్ల రవి, గుడేటి నర్సింహా, దేరింగుల వంశీతో పాటు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## ముధోల్ నియోజకవర్గ వ్యాప్తంగా విఠల్ రెడ్డి జన్మదిన సంబరాలు



**భైంసా ఆగస్టు 06 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

ముధోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. భైంసా, బాసర, ముధోల్, తానూర్, లోకేశ్వరం, కుంటాల, కుబీర్ మండలాల్లో కేక్ కట్ చేసి విఠల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు మరింత సేవ చేసేలా ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో చిరకాలం ఉండాలని ఆకాంక్షించారు. బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ నాయకుడు ఆరోగ్యంగా, దీర్ఘాయుష్షుతో ప్రజాసేవను కొనసాగించాలని అమ్మవారిని ప్రార్థించారు. తానూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భైంసాలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనంద్ రావు పటేల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి విఠల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిఠాయిలు పంచుకుని వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు విఠల్ రెడ్డి ప్రజాసేవను కొనియాడుతూ, ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీమంత వేడుకలు

### తల్లిపాల వారోత్సవాలు పురస్కరించుకొని అన్నప్రాసనలు

**మీడియా టుడే మధిర:**



తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని మదిరలోని రిక్రియేషన్ క్లబ్లో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శ్రీమంత వేడుకలు మరియు అన్నప్రాసన కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత,కమిషనర్ శామ్యూల్ పాల్ పాల్గొన్నారు. అనంతరం పిడిఏ ప్రమీల ,సిడిపిఓ కృష్ణ శ్రీ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నపాసన, గర్భిణీలకు శ్రీమంతాల కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా వడి పోసి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎస్సిడిపిఓ షకీరా, ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లు, తల్లిదండ్రులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## చుంచుపల్లిలో పాలన గాలికి

## అధికారులంతా నిద్రలోనా?

**అధికారమూ లేని వారి చేతుల్లో అధికారులు ఆటబొమ్మలు!**

**చిన్న పనికీ "చిన్న సార్" అనుమతి తప్పదా?**

**ప్రజలకు సేవలు శూన్యం సంతకాలకే పరిమితమైన ప్రభుత్వ కార్యాలయాలు!**



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 6 వినోద్ మీడియా టుడే**

చుంచుపల్లి మండలంలో ప్రభుత్వ పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పట్టించుకునే అధికారులు కనిపించడం లేదని కార్యాలయాల చుట్టూ తిరిగినా ప్రజలకు న్యాయం జరగడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కొందరు అధికారుల కంటే అధికారిక హోదా లేని వ్యక్తుల మాటకే ఎక్కువ విలువ ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి చిన్న పనికీ "చిన్న సార్" అనుమతి కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు అంటున్నారు. దీంతో ప్రభుత్వ కార్యాలయాల పనితీరు పూర్తిగా దెబ్బతింటోందని విమర్శిస్తున్నారు. అధికారులు ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఉన్నారా? లేక కేవలం ఫైళ్లపై సంతకాలు చేయడానికే పరిమితమయ్యారా? అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సాధారణ ప్రజలు నిత్యం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా, సమస్యలకు పరిష్కారం దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోతున్నారు. చుంచుపల్లి మండలంలో నెలకొన్న ఈ పరిస్థితులపై జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపి, ప్రజలకు పారదర్శకమైన పాలన అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆగస్టు 11న జరగనున్న బలూచిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు

## ఏ ప్రయత్నానికైనా పాల్పడవద్దని బలూచిస్తాన్ గణతంత్రం పాకిస్తాన్‌ను హెచ్చరించింది



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 07:**

బలూచిస్తాన్ గణతంత్రం ప్రపంచ పటంలో ఒక స్వేచ్ఛాయుత, స్వతంత్ర, మరియు సార్వభౌమ దేశంగా తన ఉనికిని లాంఛనంగా ప్రకటించుకుంది. ప్రపంచవ్యాప్తంగా చెల్లాచెదురుగా ఉన్న అరవై మిలియన్ల బలూచ్ ప్రజలు, ఇప్పుడు ఆగస్టు 11న తమ స్వాతంత్ర్య దినోత్సవాన్ని గౌరవంగా, గర్వంగా జరుపుకోవడానికి పూర్తి స్థాయిలో సన్నాహాల్లో నిమగ్నమై ఉన్నారు. ప్రతి దేశ పౌరులు తమ స్వాతంత్ర్య దినోత్సవాన్ని శాంతియుతంగా, గర్వంగా, మరియు బాహ్య జోక్యం లేకుండా జరుపుకునే హక్కును అంతర్జాతీయ చట్టం నిస్సందేహంగా ప్రసాదిస్తుంది. అయినప్పటికీ, పాకిస్తాన్ ఆక్రమణ దళాలు బలూచ్ ప్రజల స్వేచ్ఛను గౌరవించడానికి నిరాకరించాయి. దానికి బదులుగా, ఆగస్టు 11 వేడుకల సన్నాహాలను అడ్డుకోవడానికి మరియు విధ్వంసం చేయడానికి వారు బలూచిస్తాన్ అంతటా మొత్తం ప్రభుత్వ యంత్రాంగాన్ని సమీకరించారు. పాకిస్తాన్ ఆక్రమణ దళాలు బలూచిస్తాన్ అంతటా అదుపులేని బలప్రయోగం చేస్తున్నాయి. స్వాతంత్ర్య వేడుకలకు అంతరాయం కలిగించాలనే ఉద్దేశ్యంతో, ఒక వ్యవస్థీకృత బెదిరింపుల ప్రచారంలో భాగంగా వారు పెద్ద సంఖ్యలో ప్రజలను బలవంతంగా అపహరిస్తున్నారు. ఒక వారంలోనే, ఆక్రమణదారు పాకిస్తానీ సైన్యం దాదాపు రెండు డజన్ల బలూచ్ మహిళలను మరియు సుమారు 50 మంది బలూచ్ యువకులను అపహరించి, తెలియని ప్రదేశాలకు తరలించింది. స్వాతంత్ర్య వేడుకలు మరియు సంబంధిత కార్యక్రమాల నిర్వాహకులను నిరంతరం వేధిస్తూ, బెదిరిస్తున్నారు. బలూచిస్తాన్ స్వాతంత్ర్య వేడుకలకు పాకిస్తాన్ ఆటంకాలు సృష్టించడం కొనసాగిస్తే, ఆగస్టు 14న జరగాల్సిన దాని సొంత కార్యక్రమాలకు తీవ్ర అంతరాయం కలగవచ్చు. బలూచిస్తాన్‌లోకి తమ జెండాలను తీసుకురావద్దని పాకిస్తాన్‌ను ఇందుమూలంగా గట్టిగా హెచ్చరిస్తున్నాము. బలూచ్ గడ్డపై పాకిస్తానీ జెండాలను అంగీకరించరు, సహించరు. వాటి ఉనికి బలూచ్ ప్రజలను ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టడమే అవుతుంది. అందువల్ల, ఇస్లామాబాద్ తన జెండాలను మరియు ఆక్రమణ దళాలన్నింటినీ బలూచిస్తాన్ నుండి తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆదేశించారు.

## దుబ్బపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**భూపాలపల్లి మీడియా టుడే ఆగస్టు 06:**

జిల్లాలోని గణపురం మండలం ల్బూర్ చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ అభివృద్ధి పనులు,జెన్కో ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, విద్యుత్ పనులు, కన్వేయర్ బెల్ట్ నిర్మాణం తదితర అంశాలపై రెవెన్యూ, పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ అధికా రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టు పనులు ఆలస్యం కాకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. టెండర్ల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులను వేగవంతం చేయాలని సూచించారు. విద్యుత్ పనుల అంచనాలకు సంబంధించి అవసరమైన ప్రతిపాదనలు జెన్కో కు పంపించి సవరించిన అంచనాలను పొందాలని తెలిపారు. ఆర్ అండ్ ఆర్ పరిహారం పంపిణీపై సమీక్షిస్తూ అర్హులైన నిర్వాసితులకు పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే పరిహారం మంజూరై మరణించిన లబ్ధిదారుల విషయంలో చట్టబద్ధ వారసుల ధ్రువపత్రాల ఆధారంగా చెల్లింపులు చేయాలని సూచించారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించిన పెండింగ్ వినతులను త్వరితగతిన పరిష్కరించి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కన్వేయర్ బెల్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి మిగిలిన భూముల సమస్యలు కూడా త్వరగా పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ కేసుల్లో సాదాబైనామా అంశాలపై చట్టపరమైన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, అర్హత నిర్ధారణలో ఎటువంటి లోపాలు చోటుచేసు కోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కన్వేయర్ బెల్ట్, జెన్కోకు సంబంధించిన పెండింగ్ ఫైళ్లను త్వరగా పూర్తి చేసి సమర్పించాలని అధికారులకు ఆదేశించారు.



ప్రాజెక్టుల అమలులో ఎటువంటి జాప్యం లేకుండా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచి ంచారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్. కుమార్ ,పీఆర్ ఈఈ విద్యాసాగర్,ఆర్డిఓ హరికృష్ణ, భూపాలపల్లి,గణపురం మండలాల తహసీల్దార్లు లక్ష్మి రాజయ్య, రాజేశ్వర రావు, ఏఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధాలతో ప్రజలను మభ్యపెట్టడం మానుకో

### భూపాల్‌రెడ్డికి ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి ఘాటు హెచ్చరిక - అభివృద్ధిపై బహిరంగ చర్చకు సవాల్

**నారాయణఖేడ్:** అసత్యాలు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ హామీల అమలు కమిటీ చైర్మన్ డా. సంజీవరెడ్డి ఘాటు సూచన చేశారు. గురువారం నారాయణఖేడ్‌లోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వాస్తవాలను వక్రీకరించి రాజకీయ లబ్ధి పొందాలని చేసే ప్రయత్నాలు ఇక సాగవని అన్నారు.

**మిషన్ భగీరథ పేరుతో ప్రజాధనం వృథా**

కాంగ్రెస్ హయాంలోనే బోరంచ, గూడూరు, శాపూర్ పథకాల ద్వారా నియోజకవర్గానికి తాగునీటి ఏర్పాట్లు జరిగాయని ఎమ్మెల్యే తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పేరుతో పాత పైపులైన్లను తొలగించి కొత్తవి వేసినా, కొద్ది కాలంలోనే లీకేజీలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు. రోడ్లు తవ్వి తిరిగి సక్రమంగా పునరుద్ధరించకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు కలిగాయని విమర్శించారు.

**సింగూరు సమస్యను పట్టించుకోని బీఆర్ఎస్**

2016లోనే డ్యామ్ సేఫ్టీ అధికారులు సింగూరు ప్రాజెక్టుకు మరమ్మతులు అవసరమని నివేదిక ఇచ్చినా అప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరమ్మతులు చేపట్టడంతో పాటు తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ బోర్లు ఏర్పాటు చేసిందని తెలిపారు.

**రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం**

బీఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు విడతల్లో రూ.1 లక్ష రైతు రుణమాఫీ చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేసిందని పేర్కొన్నారు. రైతుభరోసా అమలుతో పాటు వ్యవసాయ పనిముట్లు, రాయితీ విత్తనాల పంపిణీని కూడా పునరుద్ధరించామని చెప్పారు.

**వైద్యుల కోసం ప్రత్యేక ప్రోత్సాహకాలు కోరాం**

మారుమూల ప్రాంతం కావడంతో వైద్య నిపుణులు ఇక్కడ



విధుల్లో చేరేందుకు వెనుకాడుతున్నారని, వారికి ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరడంతో పాటు అసెంబ్లీలోనూ ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు తెలిపారు.

**అభివృద్ధిపై ఎక్కడైనా చర్చకు సిద్ధం**

బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని భారీ అప్పుల్లోకి నెట్టిందని, తమ ప్రభుత్వం అప్పులు చెల్లిస్తూనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. "అభివృద్ధి, సంక్షేమంపై ఎప్పుడైనా, ఎక్కడైనా బహిరంగ చర్చకు సిద్ధం. ప్రజల ముందు వాస్తవాలు చెప్పేందుకు మేము సిద్ధంగా ఉన్నాం" అని భూపాల్‌రెడ్డికి సవాల్ విసిరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, సీడీసీ మాజీ చైర్మన్ నర్సింహారెడ్డి, తాహెర్ అలీ, పండరి రెడ్డి, అశోక్ రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల గేటుకు తాళం వేసి ఆందోళనకు దిగిన అఖిలపక్ష నాయకులు

### మా టీచర్ మాకు కావాలి



**మీడియా టుడే ఎర్రుపాలెం:**

ఖమ్మం జిల్లా ఎరుపాలెం మండలం రేమిడిచర్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు గురువారం గేటుకు తాళం వేసి ఆందోళనకు దిగారు. పాఠశాలలోని ఉపాధ్యాయుల సర్దుబాటు వ్యవహారంలో ఎంఈఓ మురళీమోహన్రావు వ్యవహార శైలికి నిరసిస్తూ పాఠశాల ప్రధాన గేటుకు తాళం వేసి గేట్ వద్ద ప్లాకార్డుతో బైఠాయించి నిరసన తెలిపారు. మండలంలోని పలు పాటశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు వ్యవహారంలో తేడాలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇందులో భాగంగా ఎర్రుపాలెం ఉన్నత పాఠశాలలో సోషల్ ఉపాధ్యా యురాలిగా పనిచేస్తున్న స్రవంతిని జనవరి నెల నుంచి రేమిడిచర్ల ఉన్నత పాఠశాలకు డిప్యూటేషన్ పై కేటాయించారని చెప్పారు. అప్పటినుంచి ఆమె రే రేమిడిచర్ల పాఠశాలలో సోషల్ఉపాధ్యా యురాలుగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు బోధిస్తున్నారని పేర్కొన్నారు. ఇటీ వల చేపట్టిన సర్ప్లస్ ఉపాధ్యాయుల సర్దుబాటులో భాగంగా స్రవంతిని గతంలో ఇచ్చిన డిప్యూటేషన్ పై కొనసాగుతుండగా ఆమెను మీనవోలు పాఠశాలకు టీచర్గా కేటాయించారని ఆరోపించారు. ఆమె స్థానంలో రేమిడిచర్ల పాఠశాలకు భీమవరం చెందిన సోషల్ ఉపాధ్యాయుడిని కేటాయించారు. సంబంధిత కాంప్లెక్స్ కు చెందిన ఉపాధ్యాయుడిని కాకుండా మరో పాఠశాల నుంచి ఉపాధ్యాయుడిని కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో ఎంఈఓ ప్రత్యేక శ్రద్ధ కనబరచకపోవడం వల్లే సమస్య ఉత్పన్నమైనట్లు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. రేమిడిచర్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని సంప్రదించకుండా స్రవంతిని పంపడంలో ఎంఈఓ కీలక పాత్ర వహించారని ఆరోపించారు. ఈ విషయంపై పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఇప్పటికీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల ప్రయోజనాలు ముఖ్యమని ఉపాధ్యాయులు సర్దుబాటు పేరుతో విద్యార్థులకు ఇబ్బందులు కలిగించే నిర్ణయాలు తీసుకోవడం సరికాదని రేమిడిచర్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బోధిస్తున్న స్రవంతి ఉపాధ్యాయురాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉన్నతాధికారుల వెంటనే జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని ఉపాధ్యాయులు సర్దుబాటు వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై ఎంఈఓ ను వివరణ కోసం మీడియా టుడే చరవాణిలోసంప్రదించగా ఆయన స్పందించలేదు. తక్షణమే ఈ సమస్యపై ఉ స్పందించి విద్యార్థులకు సక్రమమైన విద్యను అందించాలని అఖిలపక్ష నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ,స్థానిక సర్పంచి తదితరులు కోరారు

## తెలంగాణ ఉద్యమ పితామహుడు ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

### తెలంగాణ అస్తిత్వ విజయానికి చిహ్నం జయశంకర్



**మీడియట్ టుడే మధిర:**

సంకల్పంతో వేసి ఒక్క అడుగే ఉద్యమ ప్రవాహాన్ని సృష్టిస్తుందని నిరూపించిన గొప్ప నిశ్శబ్ద పోరాటయోధుడు ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ అని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత పేర్కొన్నారు. మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వ విజయానికి మీ నిరంతర పోరాటమే నిదర్శనమని గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కోనధని కుమార్, కౌన్సిలర్లు దోర్నాల శిరీష ,రమణ నాయక్, వనమా సూరి, జూనియర్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పోరాట యోధుడు బొల్లోజు అయోధ్య చిరస్మరణీయం

## ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

### - రామానుజవరం గ్రామంలో అయోధ్య స్తూపం ఆవిష్కరణ



**మణుగూరు,ఆగస్టు6(మీడియా టుడే):** పేదలు, కార్మికులు, రైతులు, గిరిజనులు, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన ఉద్యమ నాయకుడు బొల్లోజు అయోధ్య చిరస్మరణీయుడని, ఆయన మరణించి ఏడాది గడిచినా ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. అయోధ్య ఆశయాలను ఆచరణలో కొనసాగించడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలో గురువారం బొల్లోజు అయోధ్య స్తూపాన్ని ఆవిష్కరించిన అనంతరం బాడిశా సతీష్ అధ్యక్షతన నిర్వహించిన ప్రథమ వర్ధంతి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ, బొల్లోజు అయోధ్య ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి జీవితాంతం పోరాడిన కమ్యూనిస్టు యోధుడని కొనియాడారు. పినపాక నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, కార్మికులు, రైతులు, పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఎక్కడ అన్యాయం జరిగినా అక్కడికి చేరుకుని బాధితులకు అండగా నిలిచి, సమస్య పరిష్కారం అయ్యే వరకు వెనుదిరగని ప్రజానాయకుడిగా ఆయన ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు. నేటి యువత అయోధ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, ప్రజల కోసం త్యాగం, నిబద్ధత, సామాజిక న్యాయం కోసం పోరాట స్ఫూర్తిని అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాల నిర్మాణంలో, పార్టీ బలోపేతంలో అయోధ్య చేసిన సేవలు సీపీఐ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.

**ప్రజల మనిషి అయోధ్య: సాబీర్ పాషా.**

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా మాట్లాడుతూ, మణుగూరు ప్రాంతంలో ఎవరికైనా కష్టం వచ్చినప్పుడు ప్రజలు ముందుగా గుర్తు చేసుకునే నాయకుడు బొల్లోజు అయోధ్య అని అన్నారు. పార్టీ, కులం, మతం అనే భేదం లేకుండా ప్రతి పేద కుటుంబానికి అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారం కోసం నిస్వార్థంగా పోరాడిన ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడిగా ఆయన నిలిచిపోయారని కొనియాడారు. అయోధ్య ప్రజాసేవా తపన, నిరాడంబర జీవనం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల పక్షాన ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్లు, సీపీఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సారెడ్డి పుల్లారెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మున్నా లక్ష్మీకుమారి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, పార్టీ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, అయోధ్య అభిమానులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు.

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు





**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 6:** రాయికల్ పట్టణంలో శ్రీ వెంకటేశ్వర మనుమయ సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మానాల వెంకటి, కొమురోజు వెంకట రాములు, మానాల శ్రీహరి, పిప్పోజీ మహేందర్ బాబు, గట్టిపెల్లి నరేష్ కుమార్, పాలిక రవీందర్, శ్రీ గద్దె రాజు, గొల్లపల్లి వెంకటరమణ, సుతారి కిషన్, చింతల అజయ్ కుమార్, మగ్గిడి మురళి, కొత్తపల్లి లింగమూర్తి, కిషన్, అంజయ్య, గన్నవరం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

**ఇటిక్యాలలో....**

మండలంలోని ఇటిక్యాల ప్రభుత్వ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ నీళ్లు, నియామకాలు, నిధులలో జరిగిన అన్యాయాన్ని దేశానికి తెలియజేస్తూ...స్వ రాష్ట్ర సాధన కోసం తన సర్వస్వము దారపోసిన గొప్ప వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, కాటిపెల్లి గంగారెడ్డి, నాగిరెడ్డి సాయిరెడ్డి, అనుపురం లింబాద్రి గౌడ్, సామల్ల వేణు, కనపర్తి శ్రీనివాస్, తోట రాజేష్, రాంరెడ్డి, తులసి నర్సయ్య, వేల్పుల గాజు, గాజెంగి రాజేశం, ఎద్దండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆషాఢ బోనాల సందడిలో దేవాలయాలు: అమ్మవార్ల ఆశీస్సులు పొందిన భక్తులు,

**ఇస్మాయిల్ ఖాన్ పెట్ ఆగస్టు 6 మీడియా టుడే:** ఆషాఢ మాసం ముగింపు సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గంలోని ఇస్మాయిల్ ఖాన్ పెట్ గ్రామంలో అమ్మవారి దేవాలయాలు బోనాల ఉత్సవాలతో భక్తుల రద్దీతో కళకళలాడుతున్నాయి. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలందరూ బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి నల్లపోచమ్మ అమ్మవారి ఆలయం, ఎల్లమ్మ ఆలయం, ముత్యాలమ్మ ఆలయం, బంగారు మైసమ్మ ఆలయం, పోచమ్మ ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జెడ్పీటిసి మనోహర్గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ గోనెల రఘు, ఆషాఢ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. అమ్మవారి కటాక్షంతో రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అలాగే సంగారెడ్డి నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మనోహర్ గౌడ్, మాజీ సర్పంచ్ రఘు, గ్రామ బిఆర్ఎస్ నాయకులు కృష్ణమూర్తి, జంగిలి శంకర్, శ్రీనివాస్ గౌడ్, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవార్లకు బోనాలు సమర్పించారు.



# నిర్మల్‌లో సేంద్రీయ వ్యవసాయానికి పెద్దపీట

## రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి

### పంట మార్పిడి విధానాలపై రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలి




**నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే) ఆగస్టు 06, 2026** రాష్ట్రంలో సేంద్రీయ వ్యవసాయ సాగును ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, అధికారులతో కలిసి సేంద్రీయ వ్యవసాయం, మార్కెటింగ్, ఉద్యానవన పంటల సాగు, ప్రభుత్వ ప్రోత్సాహం, రైతుల సంక్షేమం తదితర అంశాలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతాలాపనతో సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు సేంద్రీయ సాగుపై దృష్టి పెట్టాలని, సంప్రదాయ పద్ధతులకు స్వస్తి చెప్పి పంట మార్పిడి విధానాలను విధిగా పాటించాలని పిలుపునిచ్చారు. సేంద్రీయ పంటల ఉత్పత్తుల నాణ్యత పరీక్షల నిమిత్తం ప్రభుత్వం ప్రత్యేక విధివిధానాలను రూపొందిస్తోందని వెల్లడించారు. ప్రస్తుతం మార్కెట్‌లో సేంద్రీయ ఉత్పత్తులకు అద్భుతమైన డిమాండ్ ఉందని, రైతులు పండించిన పంటలకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. కమిషన్ సభ్యులు మాట్లాడుతూ.. జిల్లాలోని రైతులకు సరిపడినంత ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని, అవసరానికి మించి రసాయనిక ఎరువులు వాడకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. పోడు భూముల సమస్యలు, మార్కెటింగ్ సదుపాయాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ.. జిల్లాలో పంట మార్పిడి విధానాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని దాదాపు 2 లక్షల మంది రైతులు వరి, మొక్కజొన్న, జొన్న, సోయా, కందులు వంటి పంటలను ఎక్కువగా పండిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఆయిల్ పామ్, పండ్లు, కూరగాయలు, పూల సాగు వంటి ఉద్యానవన రంగం వైపు రైతులను మళ్లిస్తున్నట్లు చెప్పారు. శ్రీరాంసాగర్, కడెం, గడ్డెన్నవాగు, స్వర్ణ ప్రాజెక్టుల కింద జిల్లాలో సాగు విస్తీర్ణం విస్తారంగా ఉందని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం దాదాపు 20 వేల ఎకరాల్లో ఉద్యానవన పంటల సాగు జరుగుతుండగా.. ఇందులో 8,300 ఎకరాల్లో ఆయిల్ పామ్, 5 వేల ఎకరాల్లో పసుపు సాగవుతున్నాయని వివరించారు. ఈ ఏడాది ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని అధిగమించామని తెలిపారు. రెవెన్యూ మ్యాపులు లేని 14 గ్రామాల్లో దాదాపు 30 వేల ఎకరాలకు గాను సర్వే చేపడుతున్నామని, అలాగే మరో 70 గ్రామాల్లో 62 వేల ఎకరాల భూముల సర్వే పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. భూ భారతి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాములు నాయక్, కె.వి.ఎన్. రెడ్డి, భవానీ రెడ్డి, రామ్‌గోపాల్ రెడ్డి, సునీల్ కుమార్, గంగాధర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డి.ఎఫ్.ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా రాయబారి సెర్జియో గోర్‌తో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 06:** భారత్‌లో అమెరికా రాయబారి సెర్జియో గోర్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీసాల అంశంతో పాటు అమెరికా – తెలంగాణ సంబంధాల బలోపేతానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. అమెరికాలో అత్యంత వేగంగా విస్తరిస్తున్న భాషల్లో తెలుగు ఒకటని ముఖ్యమంత్రి గారు ప్రస్తావించారు. తెలంగాణ – అమెరికా సంబంధాల పరిధిని అన్ని రంగాల్లో మరింత విస్తరించేందుకు అవసరమైన సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని రాయబారి సెర్జియో గోర్ హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు ఆప్త మిత్రుడిగా నిలుస్తున్నందుకు రాయబారి సెర్జియో గోర్ కు ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక




**మేడిపల్లి-మీడియా టుడే-ఆగస్టు 6:** మేడిపల్లి మండలం పోరుమల్ల సన్ రైజ్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎడ్వార్డ్ జోయెల్ తెలిపారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో అండర్ -6 స్టాండింగ్ లాంగ్ జంప్ లో ఇందూరి శ్రీనయ, బత్తిని సుహాస్, అండర్ -8 లో బడే డేవిడ్ ఆస్టిన్ పాల్, 60 మీటర్స్ పరుగు పందెంలో దార తణ్మయి, అండర్ -10 స్టాండింగ్ లాంగ్ జంప్ కాలగిరి రిత్విక్ రెడ్డి, 300మీటర్స్ పరుగు పందెంలో యాగాండ్ల మంవిత్ అద్భుత ప్రతిభ కనపరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి తెలిపారు. ఈ నెల 7, 8 తేదీల్లో హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని, రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను అందుకు సహకరించిన పిఈటి దార దిలీప్ ను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

# తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ రక్ష




**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 6:** రాయికల్ పట్టణంలోని ఆసుపత్రిలో, మండలంలోని చింతలూరు, ఆలూరు, మంగ్యనాయక్ తాండ అంగన్వాడి కేంద్రాలలో గురువారం తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృత ప్రాయమని, అదే బిడ్డకు రక్షణ కవచంలా పనిచేస్తుందని అన్నారు. తల్లిపాలలోనే సంపూర్ణ పోషకాలు, రోగనిరోధక శక్తి పెరుగుతుందని, అందుకే బిడ్డ ఆరోగ్యంగా, బలంగా ఎదుగుతాడని పేర్కొన్నారు. తల్లి పాలతో శిశువుకు అంటువ్యాధులు, రక్తహీనత రాదని, సులభంగా జీర్ణమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బానోత్ వనిత రమేష్, నల్లాల స్వామి, తిరుపతి నాయక్, కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.




# అంగన్వాడి కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్ అందజేత



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 6:** రాయికల్ పట్టణంలోని ఓడ్డెర కాలనీ అంగన్వాడి కేంద్రానికి 8వ వార్డు కౌన్సిలర్ లయన్ పల్లికొండ గంగాధర్ గురువారం ఒక సీలింగ్ ఫ్యాన్‌ను విరాళంగా అందజేశారు. చిన్నారులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్, కోశాధికారి సుధవేణి మురళి, సభ్యులు మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, పులి రమేష్, సంకోజి అశోక్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 6:**

రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడునని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ తెలిపారు. ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే కంటి చూపులో లోపాలు ఉన్నవారిని పరీక్ష చేయించి వారిలో మోతె బిందు ఉన్న వారికి ఆపరేషన్ అవసరము ఉన్నచో వెంటనే రేకుర్తికి బస్సులో తీసుకెళ్లి ఉచిత ఆపరేషన్ చేయించుచున్నట్లు తెలిపారు. తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో రావాలని... ఇట్టి అవకాశాన్ని పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ప్రదాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి సుదవేని మురళిగౌడ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.00

# జామ్ కేజీబీవీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## విద్యార్థులతో ముఖాముఖి- పెన్నులు బహూకరించిన కలెక్టర్



**సారంగాపూర్: జామ్ (మీడియా టుడే) ఆగస్టు 06, 2026**

ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు అందరినీ నిరంతరం ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, గురువారం రాత్రి సారంగాపూర్ మండలం జామ్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీని) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేజీబీవీ పరిసరాలను పరిశీలించారు. ప్రతిరోజు పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులందరికీ అన్ని పూటలా మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. పాఠశాలలోని మొత్తం విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సంఖ్య ప్రస్తుత హాజరు, వారికి అందిస్తున్న విద్య కల్పిస్తున్న సౌకర్యాలు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఇప్పటివరకు పూర్తయిన సిలబస్ వివరాలను వారిని అడిగారు. ఇంగ్లీషు సబ్జెక్టులో పూర్తయిన పాఠానికి సంబంధించి విద్యార్థులకు ప

# ప్రొఫెసర్ జయశంకర్‌కు నిర్మల్ పోలీసుల ఘన నివాళి



**నిర్మల్ ఆగస్టు 06 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

: తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బంది రెండు నిమిషాల మౌనం పాటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ చేసిన త్యాగాలు, కృషి చిరస్మరణీయమని ఎస్పీ పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని, ప్రజాసేవలో ఉన్న ప్రతి ఒక్కరూ ఆయన విలువలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్, ఏఓ యూసఫ్ అలీ, సీఐలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, మినిస్టీరియల్ సిబ్బంది మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళులర్పించారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ కి ఘనంగా నివాళు లర్పించిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసి, ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందించిన మహనీయుడు, తెలంగాణ జాతిపితగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో గురువారం గెజిటెడ్ భవన్ లో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకుంటూ అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి మేధోబలాన్ని అందించిన గొప్ప విద్యావేత్త, ఆర్థికవేత్త, దూరదృష్టి గల ఆలోచనాపరుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కొనియాడారు.మోదుగు వేలాద్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం స్వాభిమానాన్ని ప్రపంచానికి చాటి చెప్పడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఎస్ జి పి ఏ జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వెనుక ఉన్న చారిత్రక, సామాజిక, ఆర్థిక కారణాలను శాస్త్రీయంగా విశ్లేషించి, ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని దేశవ్యాప్తంగా వినిపించిన మహనీయుడు జయశంకర్ సార్ అని అన్నారు. ఎస్ జి పి ఏ కార్యదర్శి రవి మాట్లాడుతూ ఆయన జీవితమంతా తెలంగాణ ప్రజల అభ్యున్నతి, సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి కోసం అంకితమైందని గుర్తు చేశారు.ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ప్రభుత్వ అధికారి ప్రజాసేవను అత్యున్నత బాధ్యతగా భావించి నిబద్ధత, పారదర్శకత, నిజాయితీతో విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సమర్థవంతమైన పాలన కోసం ప్రతి అధికారి తన వంతు బాధ్యతను సమర్థంగా నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీజీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కొండపల్లి శేషు ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డా. పి విజయ్ కుమార్, జిల్లా కోశాధికారి సూరంపల్లి రాంబాబు, కార్యవర్గ సభ్యులు దేశబైనా అరుణ్ కుమారి, మోదుగు వెంకటేశ్వర్లు, ఇంటూరి భాస్కర్, ఏడిఏ సతీష్, ఏడిఏ నారాయణరావు, నాలుగో తరగతి ఉద్యోగ సంఘ నాయకులు గఫూర్, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన గెజిటెడ్ అధికారులు, ఉద్యోగులు మరియు సంఘ సభ్యులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.

# జయశంకర్ సేవలు చిరస్మరణీయం

## అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్



**నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే) ఆగస్టు 06, 2026**

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ జయంతి వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ పాల్గొన్నారు. మొదటగా అధికారులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ జయంతి వేడుకలలో భాగంగా ఆయన మాట్లాడుతూ, ఆజన్మాంతం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని ఉద్యోగులు, మేధావులు, కళాకారులకు, తెలంగాణ ప్రజానీకానికి తెలియజెప్పి, స్వరాష్ట్ర ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించారని అన్నారు. ఆనాటి కాలంలో తెలంగాణలోని సబ్బండ వర్గాలను ఏకం చేసి తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ముందుండి నడిపించారని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న తెలంగాణ రాష్ట్రాన్ని అధికారులు సమిష్టి కృషితో అభివృద్ధి చేసినప్పుడు ఆయనకి ఘనమైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు. తెలంగాణ జాతి హితం కోసం ఎన్నో రచనలు చేశారని గుర్తు చేశారు. ఇలాంటి మేధావుల జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. నేటి తరం వారికి ప్రొఫెసర్ జయశంకర్ గొప్పతనాన్ని తెలియజేయాలని తెలిపారు. ఆచార్య జయశంకర్ ఆలోచనలు మనందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ జయంతి వేడుకలలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, వెనకబడిన తరగతుల సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఈడి ఎస్సి కార్పొరేషన్ శంకర్, డిఈఓ భోజన్న, జిల్లా ఖజానా అధికారి సరోజ, ఎల్డిఎం రామ్ గోపాల్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్ - పటాన్‌చెరు నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**

**ఘనంగా పటాన్‌చెరు నియోజకవర్గ 3వ మహాసభలు -అధ్యక్షుడిగా బాదిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కొత్తకొండ సత్యం ఎన్నిక**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 6 :**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్ అన్నారు. కష్టకాలంలో ప్రతి జర్నలిస్టుకు అండగా నిలిచి, సంక్షేమ పథకాలు అందే వరకు సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. గురువారం పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో ఐబీ అతిధి భవనంలో టీడబ్ల్యూజేఎఫ్ 3వ మహాసభల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలకు జిల్లా అధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి సురేందర్, రాష్ట్ర నాయకులు మేకల కృష్ణయ్య, ప్రభు, జాతీయ కార్యవర్గ సభ్యులు సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. జర్నలిస్టుల ఐక్యత, హక్కుల సాధన, సంక్షేమ కార్యక్రమాల అమలులో టీడబ్ల్యూజేఎఫ్ ఎల్లప్పుడూ ముందుంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి పటాన్ చెరు నియోజకవర్గ వివిధ మండల జర్నలిస్టులు హాజరై నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, సంక్షేమ అంశాలపై విస్తృతంగా చర్చించారు. వృత్తి గౌరవాన్ని కాపాడుతూ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల సాధన కోసం సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, సంఘ బలోపేతానికి అంకితభావంతో కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.నూతన కమిటీగౌరవ సలహాదారులుగా వాసుదేవ్, శ్రీనివాస్, అధ్యక్షులుగా బాదిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కొత్తకొండ సత్యం, ఉపాధ్యక్షులుగా రవీందర్ చారి, నరసింహారెడ్డి, సంగమేశ్వర్, సహాయ కార్యదర్శులుగా యాదగిరి, ప్రసాద్, కృష్ణ గౌడ్, రాము, కోశాధికారిగా భానుచందర్, ప్రచార కార్యదర్శులుగా ముద్దంగుల ఎల్లయ్య, ఈసీ కమిటీ సభ్యులుగా గణేష్, రాజు, రాజశేఖర్, విజయ్, రమేష్ ను ఎన్నుకున్నారు.



Photo 3 : సమావేశమైనా జర్నలిస్టులు

# ఆగస్టు 7 నుంచి FFS యాప్ ద్వారానే సబ్సిడీ ఎరువుల విక్రయాలు

## రైతులు అపోహలకు గురికావద్దు - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 6**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ (Framework for Fertilizer Sale - FFS) డిజిటల్ యాప్ ద్వారా 2026 ఆగస్టు 7 నుంచి అన్ని సబ్సిడీ ఎరువుల విక్రయాలు నిర్వహించబడతాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.రైతులకు నాణ్యమైన ఎరువులను సకాలంలో, పారదర్శకంగా అందించడంతో పాటు ఎరువుల పంపిణీ వ్యవస్థను పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ వ్యవస్థను దేశవ్యాప్తంగా అమలు చేస్తోందన్నారు. ఈ విధానం ద్వారా ఎరువుల కొనుగోలు, పంపిణీ, నిల్వలు, సబ్సిడీ, విక్రయాల పర్యవేక్షణ తదితర ప్రక్రియలన్నీ ఒకే వేదికపై నిర్వహించబడతాయని పేర్కొన్నారు.ఇప్పటివరకు తెలంగాణలో అమలులో ఉన్న యూరియా బుకింగ్ యాప్ ద్వారా ప్రధానంగా యూరియా విక్రయాలు మాత్రమే నమోదు చేయబడేవని, ఇకపై యూరియా, డీఏపీ (ణాఫా), ఎంఓపీ (మీశా), ఎన్పీకే (ఛీాఖ) కాంప్లెక్స్ ఎరువులు సహా అన్ని సబ్సిడీ ఎరువుల విక్రయాలు ఖీఖీూ యాప్ ద్వారానే జరుగుతాయని వివరించారు.

**ఖీఖీూ విధానం వల్ల కలిగే ప్రయోజనాలు**

- ఎరువుల పంపిణీలో సంపూర్ణ పారదర్శకత.- రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందుబాటులోకి రావడం.- ఎరువుల నిల్వలు, విక్రయాలు, సబ్సిడీ ప్రక్రియలపై సమగ్ర పర్యవేక్షణ.- అక్రమ నిల్వలు, దుర్వినియోగం, బ్లాక్ మార్కెటింగ్ నియంత్రణ.- ప్రభుత్వ సబ్సిడీ నిజమైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు.- డిజిటల్ రికార్డుల ద్వారా బాధ్యతాయుతమైన పంపిణీ వ్యవస్థ.

**రైతులు ఎరువులు పొందే విధానం**

రైతులు ముందుగా తమ మొబైల్ నంబర్‌తో ఖీఖీూ యాప్‌లో నమోదు చేసుకోవాలి. అనంతరం సాగు చేస్తున్న పంట, విస్తీర్ణం, అవసరమైన ఎరువుల వివరాలు నమోదు చేసి సమీపంలోని ఎరువుల డీలర్‌ను ఎంపిక చేసుకోవాలి.అనంతరం యాప్ ద్వారా ప్రత్యేక ఖ= కోడ్ రూపొందించబడుతుంది. రైతు ఎంపిక చేసిన డీలర్ వద్ద ఆ ఖ= కోడ్‌ను చూపించగా, డీలర్ ఖీఖీూ యాప్ లేదా ూూూ పరికరం ద్వారా స్కాన్ చేసి వివరాలను ధృవీకరిస్తారు. అనంతరం ఎరువులు అందజేయబడతాయి. విక్రయ వివరాలు వెంటనే కేంద్ర ఖీఖీూ సర్వర్‌లో నమోదు కావడంతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎరువుల పంపిణీని సమర్థవంతంగా పర్యవేక్షించగలవు.

**రైతులకు ప్రయోజనాలు**

- ఎరువుల కోసం అనవసర నిరీక్షణ తగ్గుతుంది.- సరైన రైతుకు సరైన ఎరువు అందుతుంది.- ఎరువుల లభ్యతపై స్పష్టమైన సమాచారం అందుబాటులో ఉంటుంది.

- సబ్సిడీ ఎరువుల పంపిణీ మరింత సమర్థవంతంగా జరుగుతుంది.2026 ఆగస్టు 6 సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ప్రస్తుతం అమలులో ఉన్న పాత ఎరువుల విక్రయ యాప్ ద్వారా విక్రయాలు నిర్వహించబడతాయి.2026 ఆగస్టు 7 నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఖీఖీూ యాప్ ద్వారానే అన్ని సబ్సిడీ ఎరువుల విక్రయాలు జరుగుతాయి.

రైతులు ఎలాంటి అపోహలు, సందేహాలకు గురికాకుండా ఖీఖీూ విధానానికి సహకరించి ఎరువులు కొనుగోలు చేయాలని కలెక్టర్ కోరారు. నమోదు, ఖ= కోడ్, కొనుగోలు విధానం లేదా ఇతర వివరాలపై సందేహాలు ఉంటే తమ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి (ూాజూా)ని సంప్రదించాలని సూచించారు.జిల్లాలోని అన్ని ఎరువుల విక్రయ కేంద్రాల్లో ఖీఖీూ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువుల పంపిణీ జరిగేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ప్రస్తుతం మెదక్ జిల్లాలో రైతుల అవసరాలకు అనుగుణంగా 2,846 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. అవసరమైన మేరకే ఎరువులు కొనుగోలు చేసి వినియోగించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాంతం అంకితం చేసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

## భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి డెస్క్ మీడియా టుడే ఆగస్టు 6 :**

తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు.ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని విగ్రహానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఐడీఓసీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన త్యాగాలు, కృషి చిరస్మరణీయమని కొనియాడారు.తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన సిద్ధాంత బలం, దూరదృష్టి, ప్రజల్లో నింపిన చైతన్యం భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.జిల్లా అభివృద్ధి, ప్రజాసంక్షేమంకోసం అంకితభావంతో పనిచేయడమే ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు నిజమైన నివాళి అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి తెలంగాణ సమగ్ర అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.స్వరాష్ట్ర సాధనలో జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు, ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేశారని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని ఉద్యమానికి వెన్నెముకగా నిలిచారని తెలిపారు. జయశంకర్ త్యాగనిరతిని స్మరించుకుంటూ, ఆ మహనీయుని ఆశయాల సాధనకు మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్వో వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్,జిల్లా అధికారులు, కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103